పాదముల బడెను. ఆ భగవత్ప్రీతిపాత్రుడైన అంబరీషు డున్నాడా. అభిమన్యు డేమి చేసెను. యుద్ధమే కద. (11) శశిబిందు డట్టివాడు. (12) గయుడు. ఆయనయూరే గయ అనబడుచున్నది. ఆయన అనేక కార్యములు చేసెను. (12) రంతిదేవుడు నలువది యెనిమిది దినములు ఉపవాసము చేసెను. తనకై ఉంచుకొనియుండిన తోయమును యాచకునికి యిచ్చెను. ఆయన పోయెను. (14) భరతచక్రవర్తి శూరుడు. వీరుడు. ఆవంశములోనివారు దుర్యోధనాదులు. పాండవులు. ఆభరతు డున్నాడా. (15) పృథు చక్రవర్తి వేనమహారాజుభుజములు తరచగా పుట్టెను. భూమి వస్తువులను దాచియుండగా యితడు వాని అడిగెను. భూమి యీయలేదు. చక్రవర్తి బాణము నెత్తి వేయ పోగా భూమి గోరూపముతో పోయెను. ఈయన పోగా నిలిచెను. గోరూపముగా పాలిచ్చెను. ఓషధులు బహురత్నములు పిదికించెను. (16) మహాశూరుడైన పరశు రాముడు ఉన్నాడా. ఇతడు ఇరువదియొక్క పర్యాయములు క్షత్రియులను చంపి రక్తము ఐదు మడుగులుగ జేసి పితృతర్పణము చేసెను. అట్టివా డున్నాడా. ధర్మపుత్రా అభిమన్యుడు కీర్తితో పోయెనని సంతోషింపక దుఃఖింపవచ్చునా అని వేదవ్యాసు డనెను. దీనికి షోడశరాజకీయ ఉపాఖ్యానమని పేరు.

వేదవ్యాసు డిట్టుల పదునారు రాజుల కథలు చెప్పగా ఔను. రాముడును దక్కిన పదునేను రాజులును పోలేదా. తాత చెప్పినది నిజము. జాతస్యహి ధ్రువో మృత్యుః అని యున్నది అని తోచి ధర్మరాజు కొంచెము దుఃఖమును నిలిపెను. ధర్మపుత్రా ఆహ్నికమునకు పోవలయును. దుఃఖింపకుము. అర్జునుడు వచ్చిన రేడ్చును. తాత వచ్చినా డనుము అని చెప్పి కొంచెము దుఃఖమును పరిహరించి సమాధానము చేసి వేదవ్యాసుడు పోయెను.

దుర్యోధనునిప్రక్కవారు కోలాహలముగ నుండిరి. అర్జునుడు యుద్ధమునకు పోయియుండెనుకదా. అతడు అస్తమయమువరకు పోరెను. కృష్ణుడు అర్జునుని బహుదూరము పిలుచుకొనిపోయెను. ఆత్మావై పుత్రనామాసి యని శాస్త్రము. అనగా తానే పుత్రుడుగ పుట్టునని అర్థము. పుత్రుడు ఔరసు డనబడుచున్నాడు. ఊరువులో నుండి పుట్టినవా డని యర్థము. అభిమన్యుడు మృతుడు కాగా అర్జునునికి పుత్రశోకము కలిగె. కృష్ణా యేమో వ్యాకులముగ నున్న దనెను. అర్జునా యిదివరలో నిట్లు లవలేశ మని కృష్ణు డనెను. లేదు. కృష్ణా ఏమో ఆపద వచ్చినటు లున్నది. మాటలాడలేకున్నా నని అర్జును డనెను. కొంతదూరము రాగనే కృష్ణా చేయిపట్టుకొనుము. చేతులు కాళ్ళలో దడ కలుగుచున్నది. కన్నులనుండి ధారధారగ నీరు వచ్చుచున్నది. కడుపులో మండుచున్నది. ఒకవేళ అన్న ధర్మపుత్రుడు పోయియుండునో భీముడు పోయి యుండునా. నకులసహదేవులు పోయియుందురా. చేయి వణకుచున్నది. గాండీవము కిందపడుచున్నది. దీనికి హేతువు ఉండవలెను, ఇంటికి పోవువరకు వ్యాకులము.

ఏమి జరిగియుండవలయును. త్వరితముగ పొమ్మ అనెను. స్వామి అటులే చేసెను. అందరును అభిమన్యుని చుట్టుకొని హా యని యేడ్చుచుండిరి. ఎవరు అన్నకొడుకులు యేడ్చుచున్నారో విచారింప బనిలేదు. అభిమన్యుడే పోయినటు లున్నది అని అర్జును డనెను. అంతలో అవసరమా విచారింపమని కృష్ణు డనగా విచారింపుదము. అభిమన్యుడు పోయియుండినయెడల నే నుండను. నీ చెలియలిని నీవు చూచుకొమ్ము. వాని యెడ బిడ్డ యని ప్రీతికాదు. సుభద్రకొడుకు. నీకును నాకును సంబంధము పోవునే. కూరుడు. నాచేత సదా లాలింపబడువాడు. వాని చూతము. లేకున్న నన్ను యమలోకములో చూడవచ్చునని అర్జును డనెను. అభిమన్యుడు పోయెనని చెప్పిరి. తోడనే అర్జునుడు మూర్ఛనొందెను. లేచి అభిమన్యుని చూచి కౌగిలించుకొని అనేకవిధములుగ అందరికంటెను అధికముగ యేడ్చెను. కృష్ణుడును యేడ్చెను. కృష్ణా నేను పుత్రశోకము చేత నేడ్చుచున్నాను. నీవును యేల యేడ్చెదవని అర్జును డడుగగా అర్జునా నాగీత పోయినదని యేడ్చుచున్నాను. నాయోగ్యత పోయిన దని కృష్ణు డనెను. గీతలో చెప్పినటుల యేడ్చుటకు న్యాయములేదు. ఏడ్చుటకును ఆధారమున్నది. నీవు చూపితివి. 7 అధ్యా॥ 14 శ్లో॥ నీ మాయ. గీతార్థమును దలపగా యేడ్చుటకు న్యాయము లేదు. నీ మాయచేత యేడ్చుచున్నాను అని అర్జును డనెను. భగవంతుడు చెప్పగా అర్జునునికి కొంచెము వివేకము సమాధానము కలిగి పుత్రుని జూచి వీడు పోయెనే యేమి సమాచారము జరిగె ననెను. అచ్చటి సంగతి చెప్పుచు వచ్చిరి. ఒక్కొక సంగతి విని అహాహా కృష్ణా గీతను వేదాంతమును తలచిన దుఃఖపడవలదని తోచుచున్నది. 7 అధ్యా॥ 14 శ్లో॥ అనుసరించి దుఃఖము వచ్చుచున్నది. ఇన్ని కార్యములు నేను చేయలేనే అని వీని చూచి సంగతి విని తలచిన కన్నీరు యెడతెగక రాగా అర్జునుడు క్రింద పడి యేడ్చెను. స్వామి చేయి పట్టుకొని ధర్మపుత్రా సమాధానము చెప్పుము. వేదవ్యాసుడు వచ్చిరంటిరే. ఏమి చెప్పిరి. ఆయనయొద్ద వినినదానిని చెప్పుడు. వా డేడ్చుచున్నాడు. వేడుక చూచుచున్నా రేమి అని ధర్మపుత్రుని చేర్చుకొని గీతలో యిటుల చెప్పితిని అటుల చెప్పితినో అని సమాధానము చేసెను. అభిమన్యుని మించినవారు పోయిరని చెప్పగా అర్జునునికి కొంత సమాధాన మాయెను. ఇకను సమాధానము చెప్పుచుండుడు. వచ్చెదనని స్వామి పోయెను.

స్వామి అర్జునుని యింటికి పోయెను. సుభద్ర సంగతి విని క్రిందపడి యేడ్చుచుండెను. స్వామి పోయి తలుపుం గొట్టగా సుభద్ర తీసి అన్నా యని కట్టుకొనెను. ఉత్తరయు సుభద్ర ద్రౌపది అందరును చేరి యేడ్చుచుండిరి. స్వామి అనేకశాస్త్రార్థములు వేదశాస్త్రములు చెప్పి సమాధానపరచగా కృష్ణా వేదాంతము చెప్పుటకు వచ్చితివా అభిమన్యుని లేపితివా యని సుభద్ర అడిగెను. లేపినయెడల యిచటికి తీసుకొనివచ్చెదనని కృష్ణు డనెను. లేపలేవా యని సుభద్ర అడుగగా లేపనగును. యని స్వామి

అనెను. నీగురుపుత్రుని లేపలేదా. నీకు మనసు లేదని చెప్పుము. శక్తిలే దనకుము. ఆ శక్తి యెక్కడ పోయెను. పోనిమ్మని తలచితివి. పంచజనాసురుని చంపి యమలోకమునకు పోయి గురుపుత్రుని తెచ్చితివే. వీడు సామాన్యునిపుత్రుడా. అర్జునునిబిడ్డ కదా. శూర వీర ధీరుడే. కొడుకు పోయెనని చెప్పుటకు వచ్చితివా అని సుభద్ర అనెను. భగవత్సంకల్ప మని కృష్ణు డనెను. నీవు భగవంతుడవు కదా యని సుభద్ర అడుగగా ఔను. నే నిపుడు భగవంతుడనుగ రాలేదు. మనుష్యలీలగ వచ్చితిని అని సమాధానముచేసి స్వామి పోయి చేరెను.

అర్జునా తాత చెప్పిపోయినటనే వింటివా అని కృష్ణు డడుగగా వింటిని. నీ గీతయే ఫలించలేదు. ఇక అన్న ఉపదేశము ఫలించునా అని అర్జునుడు యేడ్వ నారంభించెను. వాస్తవము. నీ విటుల యేడ్చితివేని నీ సోదరులు నలుగురును పోదురు. వీరు మాత్రము కాదు. నీ కందరు మిత్రులలో అందరు రాజపుత్రులును దుఃఖింతురు. నీవు దుఃఖించుట సరికాదు. ఎంత యేడ్చినను వచ్చునా. 2 అధ్యా॥ 27 శ్లో॥ అటుల ఏడ్చుటచేత నేమైన నొక ప్రయోజన ముండవలయును. అట్టివిషయమున ధైర్యము వహించవలయును అని కృష్ణు డనెను. ఇటుల మాటలాడుచుండిరి. భగవంతుడును ధర్మపుత్రుడును వేదాంతము బోధించి అందరిని కొంత సమాధానపరచిరి.

---

(62) జయద్రథవధము.

భగవంతుడు ధర్మపుత్రుడు వేదాంతము బోధించగా అర్జునునికి కొంత దుఃఖోపశమనమై క్షత్రియవీరుడు గాన శౌర్యము వెలువడెను. అర్జునుడు.—అన్నా మీరందరును పోతిరా. ధర్మరాజు.— గుహాముఖ మొద్దకు పోతిమి. అ.— కూడ పోలేదా. అందరును చూచుచుంటిరా. ధ.— జయద్రథుడు గుహాద్వారములో నుండెను. పోవుటకు సాధ్యపడలేదు. అ.— అదేల. ధ.— వరము. అ.— వాడు అటంకపరచకుండిన పోయియుందురా. ధ.— అవును. అ.— వానివలనకదా నాకు పుత్రశోకము కలిగెను. వరము పొందిననేమి. రేపు వాడు వచ్చిన నెటులని తలపక అటంకపరచెనా. రేపుసాయంత్రములోపల వాని తలను తీసెదను. కృష్ణా అన్నా భీమా నకులా సహదేవా వింటిరా. కృ.— అనేకముగ చంపవచ్చును. అ.— అదేల అటు లనుచున్నావు. వాని చంపుటకు ముందుగ సూర్యాస్తమయ మైనయెడల నేను అగ్నిలో పడెదను. వాడెట్టిదౌష్ట్యము చేసెను. కృష్ణా వింటివా. ఇపుడు నీచెలియలికి పుత్రశోకము కలిగెను. తగుప్రయత్నము చేయకున్న పతిశోకమును కలుగును. (అనిచేతు లెత్తి) ఓసభ్యులారా అందరికిని తెలిసియుండవలెను. రేపటిదినము నాయుధముతో వాని జంపకున్న రేపటిదినమున అగ్నిజ్వాలలో పడెదను అని ప్రతిజ్ఞ చేసెను. పదుమూడవనాటిరాత్రి యీకార్యము జరిగెను. అందరును క్రోధితులై

పరుండిరి. పదునాలుగవదినము వచ్చెను. దుర్యోధనాదులకు సంగతి తెలిసెను. వారందరును జయద్రథుని తమదగ్గర కూర్చుండబెట్టుకొని జయద్రథా నీవేమి వరబలము చేత నిన్నటిదినము వారిని ఆటంకపరచితివని సంతోషించితిమి. ఇప్పుడు అర్జునుడు నీతలను యెత్తబోవుచున్నాడటనే అనిరి. ప్రతిజ్ఞచేయగనే అగునా యని జయద్రథుడనగా అదిసరి. చంపకున్న అగ్నిలో ప్రవేశించెదనని యున్నాడే. కృష్ణుడు చెలియలి నిచ్చి విడిచిపెట్టునా అని వారనిరి. వాడు గడగడ వడకి ద్రోణాచార్యులవద్దకుపోయి వారిపాదములోపడి నిన్న నేను మీరు పోరితిమి. మీమీద యేమియు రాలేదు. నావిషయమై ప్రతిజ్ఞచేసెను. గురు వగుటచేత మిమ్ము విడిచిపెట్టెను. కాబట్టి నన్ను కాపాడవలయును అని వేడుకొనెను. ద్రోణాచార్యులు వాని పిలిచి వీపుతట్టి మంచిది. నిన్న పుత్రుని నేడు వానితండ్రిని అనెను. ఆయనకు యోచనలేదు. భగవంతుడున్నాడు కదా. భగవంతుడు కాపాడుటకు ఉండగా మనము ప్రతిజ్ఞచేయుటకేమి. మనగౌరవమును కాపాడుకొందమని ప్రతిజ్ఞచేసెను. జయద్రథుడు ద్రోణాచార్యులతో చెప్పెను. జయద్రథా యేల యేడ్చెదవు. మిగుల మంచిదాయెను. అర్జునుని చంపుటకుకాదు. వాడే ప్రతిజ్ఞచేసెను. నేను నిన్ను కాపాడెదను. అర్జునుడు తనంతటనే పోవును. పిమ్మట యుద్ధమే అక్కరలేదు. నిన్ను రక్షించుభారము నాది. నీకవచములో భేదము లేక నిన్ను కాపాడెదను. అరింటను నాతో చేరినది అని ద్రోణాచార్యులు అతిధైర్యముగ చెప్పెను. ఆయన యిట్టుల ప్రతిజ్ఞచేసి చెప్పగా సరి. వాడు నన్ను వధించెదనని చెప్పెను. గురువును ద్రోణాచార్యులును ప్రతిజ్ఞచేసియున్నారు అని జయద్రథునికి ధైర్యము కలిగెను.

పదునాల్గవదినము యుద్ధము.

పదునాల్గవనాడు యుద్ధారంభభేరి కొట్టిరి. ఇదివరలో జరిగిన పదుమూడుదినముల యుద్ధములో అర్జునుడు ప్రారంభములో వచ్చుచుండుట లేదు. అనామధేయులను పంపి కొంతప్రొద్దుకాగా కృష్ణుడు రథము నడుపగా వచ్చును. జయద్రథుని చ. ప్ర నటుల ప్రతిజ్ఞచేసిన పిమ్మట యెప్పుడు సూర్యోదయమగునోయని యుండెను. సూర్యోదయముకాగా శత్రులు భేరికొట్టగా కృష్ణాయనెను. అర్జునుడు యిటు లనుననిరు స్వామి గుర్రములనుతోమి ఉలవలుపెట్టి సిద్ధముగ నుండెను. సిద్ధుడనై యున్నా ననెను. కృష్ణా! నేను వాడుకప్రకారము కాను. అపూర్వముగ పోవలయును. జాతస్య హి ధ్రువో మృత్యుః అని యున్నది. కావున నేను పోయెదను. నీ చెలియలు దుఃఖపడును చూచుకొనుము అని అర్జును డనెను. అర్జునా నిన్నటిదినము సంశప్తకులు పరుగెత్తిరే వారి గుర్రములు పరుగెత్తెనే దాని యీగుర్రములు చూచినవి. నేడు నాప్రయత్నము లేకయే యివి పరుగెత్తును అని స్వామి అనెను. రథము గడగడ పోవుచుండెను. తిప్పుట తెలియదు. ఇటులే సంశప్తకులు పోయిరని తెలుపునటు లుండెను. అర్జునుడు

సాత్యకిని పిలిచి సాత్యకీ! నేడు నే నిటుల ప్రతిజ్ఞ చేసితిని. నేడు నేను అన్నను కాపాడుటకు కాదు. నే నుండగా నీవు ఒక ప్రక్క నుందువు. ప్రతిజ్ఞ తప్పినయెడల అగ్ని ప్రవేశము చేయవలసియుండును. కనుక నేను అటు యిటు చూడను. నీవు అన్నను కాపాడుచుండుము అని చెప్పెను. సాత్యకి అటులే చేసెద ననెను. దుర్యోధనాదులు శకటవ్యూహము పన్నిరి. జయద్రథుడు బ్రతుకుట అర్జునుడు శ్రమలేక చచ్చుట అను రెండులాభములు నాడు కలుగునని దుర్యోధనాదులు తలంచిరి. వారు శ్రమపడి యుద్ధము చేయుచుండిరి. అర్జునుడు గాండీవమును చేత పట్టుకొని యుండెను. ధనుసు బాణము వేయనపుడు సరిగా నుండును. వేయునపుడు వంగును. హ్రస్వము దీర్ఘము అగుచుండును. బాణములు పడుచుండుట తెలియుచుండెను గాని ధనుసు హ్రస్వముగను దీర్ఘముగను అగుచుండుట యెవరికిని తెలియలేదు. ధనుసు హ్రస్వముగను దీర్ఘముగను అగుటకు కారణ మేమనగా గాండివము గాండీవము అని ఆధనుసుకు పేరు. గాండివమను ఆపేరులోని మధ్య ఇకారము హ్రస్వముగను దీర్ఘముగను అగును. నే నేల కాకూడదని విల్లు అటు లాయెను. అర్జునుడు అచటచట నుండు సేనలను ధ్వంసము చేయుచు వచ్చునపుడు ద్రోణాచార్యులు ఉండిరి. అర్జునా! యెచటికి వచ్చితి వనిరి. లోపల పోవలయునని అర్జును డనగా శక్తి యుండిన పొమ్మని వా రనిరి. అది యేమి. ఎన్నడును అటు లనలేదని అర్జును డనగా నేను ప్రతిజ్ఞ చేసితినని ద్రోణాచార్యు లనిరి. నిన్నటిదినము నాపుత్రుడు చేసినది మరచితిరా యని అర్జును డనగా స్వామి జ్ఞాపకపరచెను. అర్జునా! సమానముగ నుండువారితోను తక్కువారితోను విరోధము కూడును. హెచ్చువారితో కూడదు ఆయన బ్రాహ్మణుడు. గురువు. సాయంకాలమువరకు విడువను. ఒకవేళ అచ్చట నే అగ్నిప్రవేశము చేయవలసివచ్చును. అహంకరింపకుము. పొమ్మ. నమస్కరింపుము. నేను శిష్యుడను లోపల పోవలయును. నా కేమి నే నేమి. మీకు సమమేకదా. హెచ్చే అనుము. ఇచట తగ్గిపొమ్ము. గౌరవము తగ్గు ననుకొనకుము. బ్రాహ్మణుడు. గురువు అని చెప్పెను. స్వామి యిటుల చెప్పగా అర్జునుడు పోయి నమస్కరించి నేను శిష్యుడను. పుత్రసముడను. లోపల పోవుటకు అనుజ్ఞ యియ్యవలయు ననెను. ఇచట క్షత్రియధర్మము. గురువని కాదు. అసాధులవిషయములో వారు తగ్గునటుల చేసిన భగవంతునికి సంతోషమే. భగవత్కైంకర్యము. విడువ ననిన కృష్ణుడు అర్జునా! వనును అని తలచి ద్రోణాచార్యులు అనుజ్ఞ నిచ్చెను. గురువు ప్రతిపక్షములో నుండి అను శత్రుభావను వారిని తగ్గించరా దనియు, బ్రాహ్మణులగౌరవము తగ్గించరా దనియు స్వామి చెప్పిరి. అర్జునుడు నిరాటంకముగ పోయెను. జయద్రథుని పాతాళ గృహమున దాచియుంచిరి. ఎక్కడ జయద్రథుడు? వానిరథ మెక్కడ? అని అర్జును డనగా అర్జునా ప్రతిజ్ఞ చేసియుండగా వాడు వచ్చునా. ఏమి కృష్ణా! వాని చంపకున్న నెటుల అని నాతో యోచించితివా. కొంతసేపటికే యోచించుచున్నావు

చూతము అని స్వామి అనెను. అనేకులు పోవలయును భూభారము తగ్గవలయునని అటులనెను. దుర్యోధనుని తమ్ములు విందుడు అనువిందుడు అనేక శూరులు యిచట పోయినను యుద్ధముగ నుండెను. అచ్చటచట నిలుపబడియుండిరి. అర్జునుడు అంగ వంగ కళింగ భోజ మగధ చోళ దేశాధిపతులను సంహారము చేయుచు పారిపోవునటుల చేయుచు పోయెను. వంగదేశాధిపతి వచ్చెను. తామసింపరాదు బాణములు వేయుము అని చెప్పి స్వామి కడకంటిపార్వచేత తన తేజస్సును యెక్కించుచుండెను. వాడు క్రింద పడగా రక్తప్రవాహ మాయెను. మాంసమునకై గద్దలు శవమును యీడ్చుచుండెను. కళింగదేశాధిపతి క్రిందపడెను. మరణములో కలుగు వికారములు కలిగెను. భోజుడు సంపద నంతయును అనుభవించి యాయెను. ఆపద యనున దెంత యున్నదో అంతయును వచ్చిన దనెను. మగధదేశాధిపతి స్థూలశరీరుడు. వాడు ద్వారములో అడ్డముగ నిలిచియుండెను. వాడు పోకున్న యితరులు పట్టరు. వాడు పోయినపిమ్మట నే పోవలసియుండుటచేత అర్జునుడు వాని సంహరించగా వాడు యమలోకమునకు పోయెను. చోళుడు మనస్సు అను పెద్దపెట్టెలో ఉత్సాహమను వస్తువును పెట్టియుండగా దుఃఖమను వస్తువును పెట్టి పంపెను.

ఇటుల అనేక కార్యములు అర్జునుడు చేయుచు పోగా మధ్య ఒకవింత జరిగెను. అర్జునా పదుమూడవనాడు గుఱ్ఱములు పోయినది లేదు. నేడు అవి పోవురీతి లేదు. గుఱ్ఱములు యిక నడువలేవు అని కృష్ణమూర్తి అనెను. ఎందుచేత నని అర్జును డడుగగా గుఱ్ఱములకు దాహముగ నున్నది. ఏదైనను సరసును జూపి దాహ మిచ్చిననే నడువగలవు అని స్వామి చెప్పెను. అర్జునుని గుఱ్ఱములను చంపవలయునని శత్రులు వానిమీద బాణములు వేసిరి. రక్తము కారుచుండెను. కృష్ణా రథము నిలుపుము. గుఱ్ఱములను విప్పుమని అర్జును డనెను. ఏమిధైర్యమని సంతోషపడుదమా. స్వామి స్నేహమని ఆనందింతమా. అందరును చూచుచుండగా అటు లనెను. స్వామి సామాన్యుడా! మాధవుడు. అనగా లక్ష్మీపతి. మరియొక అర్థము. మా=లేదు, ధవ=ఈశ్వరుడు. అనగా ఆయన ప్రపంచమునకు యీశ్వరుడు. ఈశ్వరాంతర రహితుడు. అట్టివాడు గుఱ్ఱములను తోలుచు వచ్చెను. ఇటుల తోలుము అటుల తోలుము అని అర్జునుడు చెప్పుచుండగా సరిసరి యనుచుండెను. కృష్ణా రథము నిలుపుము. గుఱ్ఱములను విప్పుమని అర్జును డనెను. రథమును నిలిపిన శత్రులు వచ్చిన నేటులని కృష్ణు డనగా నేను చూచుకొందును. గుఱ్ఱములబాధ తీర్చి సమాధానముచేసి కట్టుము. ఎవడు వచ్చినను చూచుకొనెద నని అర్జును డనెను. అర్జునుడు నిలిచి బాణములు వేయుచుండెను. ఒకడును సమీపమునకు వచ్చుటకు కాకుండెను. స్వామి గుఱ్ఱములను పట్టుకొని బాణములను తీసి తనహస్తముతో స్పృశించెను. వానికి సకలశ్రమ పరిహారమాయెను. అర్జునా బాణములను తీసి వేసితివి. గుఱ్ఱములకు దాహముగ నున్నదని కృష్ణు డనగా అర్జును డొక బాణము

వేసెను. అది ప్రక్కగ భూమిని భేదించుకొని పోయెను. ఒకతటాక మేర్పడెను. కృష్ణా గుఱ్ఱములను దాహము త్రాగనీయుమని అర్జును డనెను. కృష్ణమూర్తి గుఱ్ఱములను దాహము త్రాగించి నాకును శ్రమముగ నున్నది, ఉడుపులను తీసి శ్రమపరిహారము చేసికొనెద ననెను. నేనును అటులే చేసెదనని అర్జును డనెను. ఎండలో శ్రమపరిహార మెటు లగును. బాణములు వచ్చిపడునని కృష్ణమూర్తి అనగా యిదుగో చూడుమని అర్జునుడు బాణములతో నొక గృహమును అందు బాణములతోనే ఆసనములను నేర్పరచి కృష్ణుని కూర్చుండబెట్టి తానును కూర్చుండెను. విశ్వకర్మ భగవదాజ్ఞచేత గృహమును నిర్మించిన నెటు లుండునో అటులే అర్జును డేర్పరచిన గృహ ముండెను. గుఱ్ఱములకును భగవంతునికిని అర్జునునికిని శ్రమపరిహార మాయెను. మనము అల్లాడుచున్నాము. వా రెటుల సుఖపడుచున్నారు. మనము యుద్ధముచేసి రేడ్చితిమి అని ప్రతిపక్షులు తలచిరి. దీనిని దుర్యోధనుడు చూచెను. ఇకమీదు యుద్ధముచేయు నక్కఱలేదు. దుర్యోధనుడు పోయెను అని శబ్దము వినెను. జయద్రథుడు పోయినయెడల అర్జునుడు పోడు. అర్జును డుండిన దుర్యోధనుడు పోవును. కృష్ణా శ్రమపరిహార మాయెనా అని అర్జును డడుగగా ఆయెనని స్వామి చెప్పెను. గుఱ్ఱములను కట్టుమని అర్జునుడు పరుండి యుండెను. స్వామి లేచి గుఱ్ఱములనుకట్టి సిద్ధమై పిలిచిననేకదా అర్జునుడు వచ్చెను. కృష్ణా! ఆయెనా రావచ్చునా యని అర్జును డనగా ఆహా రావచ్చునని స్వామి చెప్పెను. ధర్మసంస్థాపనార్థము అటుల చేసి చూపెను. చబుకు చేతి నుంచుకొని కూర్చుండియుండిన స్వామి లేచి నిలిచెను

మరల రణరంగములోకి పోయిరి. కృష్ణమూర్తి రథమును బహుదూరము తీసికొని పోయెను. అటు లుండగా ధర్మపుత్రుడు సాత్యకిని చూచి సాత్యకీ అర్జునుని రథము గాండీవధనుష్టంకారము వినలేదు శంఖధ్వని వినలేదు. వీరసంగతి తెలియలేదు. పోయి సంగతి తెలిసికొని రమ్మని అనెను. సరి. నన్ను చూచుకొను మనిరి. నేను పోయిన మిమ్ము ద్రోణాచార్యులు పట్టుకొని పోవును. ముగ్గురము కాపాడుచున్నాము. కృష్ణార్జును లుండగా భయ మేమి. వా రుండు చోటనే జయము అని సాత్యకి అనెను. సాత్యకీ! యిపుడా వేదాంతము. పొమ్ము అని ధర్మరా జనెను. సాత్యకి భీమునితో చెప్పి ధర్మరాజును కావలిగ నుంచి పోయెను. భీమా! పొమ్ము. సాత్యకి పోయెను. సమాచారము తెలియులే దని ధర్మ రా జనెను. సీతను కాపాడు నాముడు పోగా అమ్మ లక్ష్మణుని పంపినటు లున్నది. ఆమెకు ఏన దగునని భీము డనెను. ఏమిరా నేన లున్నారు. నీవు పోయి అర్జునుని కృష్ణుని సాత్యకి క్షేమసమాచారమును తెలిసికొని రమ్ము. ఇచటివారిని నేను చూచుకొనెదను పొమ్మని ధర్మరా జనెను, అధిక భయము చేత వారి క్షేమమును తెలిసికొనవలయునన్న యిచ్ఛచేత పంపెను. అర్జునుడు ద్రోణాచార్యులకు నమస్కరించి పోయెను. [illegible] క్షేమమునకై స్వామి [illegible] చెప్పెను.

సాత్యకి ద్రోణాచార్యులకు నమస్కరించలేదు. యుద్ధము చేసెను. భీముడు మీయొక్క రథ మేమి అని గదతో కొట్టెను. రథము పొడిపొడి యాయెను. నాయనా గదను కాళ్లపై వేసుకు మని ద్రోణాచార్యు లనెను. వీరిరువురును లోపల పోయిరి. నేను ప్రతిజ్ఞ చేసితిని. ఏమిలగునో. దైవం చైవాత్ర పంచమం అని యున్నది. అన్ని యత్నములును జరుగుచున్నవి. దైవము ఉండవలయును. దైవము అచ్చట నున్నాడని ద్రోణాచార్యులు తలచెను. అయ్యయ్యో! సారథులలో శ్రేష్ఠుడు కృష్ణుడు. రథులలో శ్రేష్ఠుడు అర్జునుడు. వీరు వచ్చిరని దుర్యోధను డనుకొనెను. యుయుధానుడు లేక సాత్యకి ద్రోణాచార్యులను జయించి లోపల పోయి సేనలను చంపుచుండెను. అర్జునుని హింసింప ప్రయత్నించు సకల సైన్యములను సాత్యకియు భీముడును హింసించుచు పోయిరి. కృష్ణార్జునులు శ్రమపరిహారము చేసికొనిరి. వీడు (సాత్యకి) వచ్చెను. వీడు వచ్చినదేగాక వాడు (భీముడు) గదతో వచ్చెను అని దుర్యోధనుడు చెప్పగా భూరిశ్రవుడును కర్ణుడును చేరి మనము జయించి పోవలయునని వీరిని ఆటంకపరచిరి. అంతట సాత్యకికిని భూరిశ్రవస్సుకును యుద్ధ మాయెను. యుద్ధము బలమై ఇరువురి రథములు సారథులు గుఱ్ఱములు పోయెను. కత్తులెత్తుకొనిరి. భూరిశ్రవుడు సాత్యకిని క్రింద త్రోసి అతనిరొమ్ముపై కూర్చుండి చేత నుండిన కత్తిని వేయపోయెను. నేను నే నని వీరవాదము చేసితివే అదంతయును క్రక్కునటుల చేసెదనని కాలితో అదుముచుండెను. సాత్యకి కృష్ణా కృష్ణా యని ఏడ్చెను. భూరిశ్రవుడు ఎచట కొట్టుచున్నాడో అహృదయమున స్వామి యుండుటచేత అయనకు తెలిసెను. తమ్ముడగు సాత్యకిని శ్రమపరచుచున్నా డని అర్జునా ఎట్టివారైనను ఎట్టి ఆపదలు వచ్చునో అన్నియును చూడవలదా అని స్వామి అనెను. ఏమి కృష్ణా యని అర్జును డడుగగా తిరిగి చూడుమని స్వామి చెప్పెను. అర్జునుడు చూడగా సాత్యకియవస్థ తెలిసెను. ఇచటనుండియే బాణము వేయుమని భగవంతుడు సర్వాంతర్యామి ఆజ్ఞ యీయగా యెచ్చటినుండియైనా నేను బాణమును వేయవచ్చునా. అది తప్పుగా. భగవంతునికి కోపమురాదా అని అర్జును డనెను. నేను చెప్పుచున్నాను కదా యని కృష్ణమూర్తి అనెను. కృష్ణుడే గతి యని అర్జునుడు బాణమును వేయగా అది పోయి సాత్యకిమీద వేయపోవుచుండిన కత్తితో నుండిన భూరిశ్రవునిచేతిని నరికి వేసెను. అతడు విహస్తు డాయెను. ఆ ప్రక్క అందరును విహస్తులైరి. చేయి పోయినవాడుకదా విహస్తుడు. అందరును విహస్తులెటు లగుదురు. కౌరవుల కందరికిని చేతులు పోయెనా అనిన అటుల కాదు. అందరును వ్యాకులులైరి.- వీడు పోగనే దుర్యోధనునికి ఒకచేయి పోయినటు లాయెను; వీడును వ్యాకులు డాయెను. సాత్యకి త్వరితముగ లేచి వానిరొమ్ముపై కూర్చుండి అనేక బాణములను వేసి పాదాది కేశపర్యంతము ఛేదించెను. ఇట్లు యుద్ధము చేయుటకు కాదు మరొక్కటి యాయెను. ప్రాయోపవేశము చేసి దేవుని ప్రార్థించుచుండినది భూరిశ్రవస్సుకు తోచెను. అర్జునుడు కూడదనెను. అది యటుల.

ద్రోణాచార్యుల శిష్యుడట. ఎచటనుండియో భుజము నరకుటయు వాడు నరకకున్న సాత్యకిని చంపడా. వాని నే మనవచ్చును. వాని చేయు మన్నవాడు గొప్పవాడు. వాని అనరాదు. రేపు వానియొద్దకే పోవలయును అని అర్జునుని దూషించి ఆచమనము చేసి దర్భలు పరచుకొని భగవత్సన్నిధానములో ప్రాయోపవేశము చేసి భగవంతునిలో చేరెను. ఒక కుశమును=నీళ్ళను లోపలను, ఒక కుశమును=దర్భను వెలుపలను వేసికొనెను. అనగా ఆచమనముచేసి దర్భలు పరచుకొనెను. భగవంతుని చేరెను.

దుర్యోధనునితమ్ములు గుంపులు గుంపులుగ వచ్చిరి. భీముడు సాక్షాత్ పాండవ బంధువుయొక్క చరణారవిందమును స్మరించి గదను వేయగా దుర్యోధన దుశ్శాసనులుతప్ప తక్కినవా రందరును అనగా తొంబదియెనమండ్రు భీమునిచే కొట్టబడి వీరస్వర్గమునకు పోయిరి. యుద్ధములో శత్రులతో పోరి చంపినను చంపబడినను వీరస్వర్గమునకు పోదురు. కాబట్టియే కృష్ణమూర్తి గీత 2 అధ్యా॥ 31 శ్లో॥ అర్జునా శత్రులచేత చంపబడిన స్వర్గమునకు పోదువు. జయించిన రాజ్యము లభించు ననెను. వీరస్వర్గమునకు పోయినవారిని అప్సరసలు వరింతురు. దుర్యోధనునితమ్ము లందరును పోగా అప్సరసలు వారిమెడలలో మాలలు వేసిరి. భీమునిగద తొంబదియెనమండ్రకుగురు అప్సరసలను తోడికోడండ్రనుగ చేసెను. మరియును దుర్యోధనుని సోదరుల కందరికిని మిగుల సంకటము కలిగించెను. వారికి యిదివరకు కష్టము రాలేదా యనిన రాలేదు. వారు పుట్టుటకు ముందు కష్ట ముండెను. ఎటులనగా కుంతికి బిడ్డ పుట్టగా గాంధారి యోర్వలేక రాతితో గర్భమును కొట్టుకొనెను. మాంసపుసంచి క్రింద పడెను. వ్యాసులు ఆ శకలములను తైలద్రోణిలో నుంచిరి. అవి నూరుగురు పుత్రులుగను ఒక పుత్రికగను అయెను. ఆపుత్రికయే ప్రస్తుతము నేరస్థుడైన జయద్రథునిభార్య. దుర్యోధనుని సోదరుల కందరికిని గాంధారికడుపులో నుండినపుడు కొట్టగా సంకటము వచ్చెను. అట్టిసంకటము యిపుడు వచ్చెను. ఇట్టి సమయములో అశ్వత్థామ చూచెను. నేనును అందరును ఉన్నాము. ఇంద రుండియును చూచుచుంటిమయా యని యుద్ధమునకు రథములో వచ్చెను. ఓయీ గురుపుత్రా మీరు సహపాఠి. దారి విడిచెదరా విడువరా యని భీముడనెను. సామర్థ్య ముండిన చూపుమని అశ్వత్థామ అనెను. సాత్యకీ యని భీముడు కొన్ని సమయములలో బాణములువేయుచు కొన్నిసమయములలో గదతో కొట్టుచు నుండెను. అశ్వత్థామయొక్క రథము పోయెను. వేరొకటి తెచ్చులోపల గుర్రము పోయెను. గుర్రమును తెచ్చులోపల సారథి యుండరాదని వాని చంపెను. అశ్వత్థామ యేదియును ఎలదని బాణమును యెత్తగా దానిని విరిచెను. ఒక్కొక్కరి రథములో ఒక్కొక గుర్తు ఉండును. ఆగుర్తుచూచి అశ్వత్థామకు ఆపద యని అనేకులు సహాయముగ వచ్చిరి. ఆగుర్తువలననేకదా సహాయము చేర్పడెనని- దానిని పోగొట్టెను. ఇటుల కొట్టెను. అశ్వత్థామ పరుగెత్తిపోయెను. అర్జును డొకడు చాలును; కృష్ణు డున్నాడు.

నీవును చేరిన కష్టమని ఏమిరా గురుపుత్రుని సంకటపెట్టితి వని కర్ణుడు వచ్చెను. కట్టి మోటువాడని తలచి అచటినుండి మాటలాడుచున్నావు. చూచుచుని భీముడు బాణములు వేసెను. ఎందుకు కష్టపడవలయును. ఒక గదాప్రహారముతోనే అనేకులను పంపవచ్చునని భీముడు బాణములు వేయకుండునేగాని అతనికి ఆవిద్య తెలియదా. తన ధనుర్విద్యాపాండిత్యమును చూపుటకై బాణములు వేసెను. అశ్వత్థామ మరల వేరు రథమును యేర్పరచుకొని వచ్చెను. అంగరును ద్రోణాచార్యులశిష్యులేను. అశ్వత్థామ విరథుడు కాగా పరమ ఆగ్రహముతో వచ్చెను. అనేకబాణములను ధనుసులో నుంచి వేసెను. వాయుపుత్రుని త్రోసెను. భీముడు భగవద్ధ్యానము చేయుచు అర్జును డుండు చోట చేరెను. సాత్యకీ! రొమ్ము తుడుచుకొనుము. భూరిశ్రవస్సు త్రొక్కెనే. అవాని పాదధూళి ఉన్నది. తుడుచుకొనలేదు. వారు మనకై యెంతశ్రమపడ్డవచ్చిరో యని చూతురు. తెలియును. తెలిసినపుడు తెలియని అని భీము డనెను. ఇటుల పదునాలుగవ నాటి యుద్ధము బహుభయంకరముగ జరుగుచుండెను.

వైరివాడు అగ్నిప్రవేశము చేయవలసినటు లగునే. సాయంత్రము కావచ్చెనే అని స్వామికి చింత. జయద్రథుని చూపకుండుటకై అనేకశూరులు అర్జునునితో పోరుచుండిరి. భీముడును సాత్యకియును సహాయముగ పోయిరి. ద్రోణాచార్యులు గుహాద్వారములో అందరిని ధ్వంసము చేయుచుండిరి. అర్జునుడు తనను సూర్యుని కృష్ణుని చూచుచుండెను. కృ.— ఏమి అర్జునా. అ.— సూర్యాస్తమయము కాబోవుచున్నదే కృ.— వాగు చూపుదురా వెదకుము. అ.— ఎటుల? వెదుకుటకు కాలేదు. అగ్నిప్రవేశము చేసెదను. కృ.—చేయుము. క్షత్రియుడు యుద్ధములో ప్రథమదివసముననే పోరుట అపకీర్తి కలుగును. ఇపుడు అనేకులను చంపితివి. శూర వీర ధీరుడ వని పేరు వచ్చెను. ప్రతిజ్ఞ తప్పకుము. అ.— అగ్నిప్రవేశము చేసెదననిమాత్రము చెప్పియుండిన యోచన లేదు. అంతయేకాక మాతృ పితృహత్య చేసినవారి కేలోకమో, విశ్వాసఘాతుకునికి (అనగా నమ్మి యిచ్చినవారిసొమ్మును మొదలే లేదని చెప్పువానికి) యేలోకమో, నమ్మికద్రోహము చేయు వాని కేలోకమో అచటికి పోదు నంటిని. ఆపాపము చేసిన వాడ నగుదునే. ఆలోకములకు పోవలసివచ్చునే ఆపాపములకంటెను పెద్దది యొకటి చెప్పితిని. వేదములను బాగుగ అధ్యయనము చేసి దానిసంగతులు తెలిసి బ్రహ్మసూత్రములను తెలిసి పరమాత్మను బాగుగ నెరిగిన బ్రాహ్మణుని కాలితో తన్నువాడు పోవు లోకమునకు పోదు నంటిని. భగవద్గీత 17 అధ్యా॥ 14 శ్లో॥ దేవ ద్విజ గురు ప్రాజ్ఞపూజనము అని చెప్పబడెను. అట్టివారిని తన్నిన నెట్టిపాపమో అట్టిపాపమని ప్రతిజ్ఞ చేసితినే. కృ.—అట్లనా అపు డేల నన్నడుగక పోతివి. నాతో చెప్పి చేసితివా. అ.—శరణాగతుడను. కృ.—శరణాగతుని రక్షింతును. అ.— కృష్ణా సర్వధర్మాన్ పరిత్యజ్య మా మేకం శరణం వ్రజ, అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయి

ప్యాఘ్రి మాశుచః అంటివే. నీవు ఒక్క గతి కల్పించిన బ్రతుకుదును. కృ.—ఇకమీదు నాతో చెప్పక ప్రతిజ్ఞ చేయకుము. అ.— లేదు. కృ.— ప్రతిజ్ఞను మీరరాదయ్యెను చక్ర మెత్తి వాని చంపుదును. వాడు కనబడడే. అ.— మరియెటుల కృ.— కొంచెము మాయ చేయవలయును. అ.— నాచేత కాదే. కృ.— నాకు అన్నియును తెలియును. అ.— మోసము చేసి చంపి రందురు. అటుల కాక చేయుమా. కృ.— అటుల చేయను. అ.— ఏమి చేయబోవుచున్నావు. కృ.— ఎంతవరకు ప్రతిజ్ఞ. అ.— సూర్యాస్తమయములోపల. కృ.— వాని చంపునపుడు సూర్యు డుండవలయునా కొంచెము యెండ ఉండవల యునా. అ.— ఔను కృ.— సూర్యు డుండునపుడు వాడు వచ్చునా. వాని చూపుదురా. నీవు అగ్నిప్రవేశము చేయునపుడు వాడు వేడుక చూడవచ్చును. అ.— అందుకే శరణాగతి చేసితినే. కృ.— నేను చక్రమును అడ్డము పెట్టెదను. ప్రతిజ్ఞ తప్పితివని నీవు అగ్ని ప్రవేశము చేయుటకు సిద్ధుడవు కమ్ము. ఇందరు వే మ్రుడగా చంపుదురా యని వేడుక చూచుటకై వాని పిలుచుకొని వచ్చెదరు. వాడు తలయెత్తును. అపుడు యెచటనో చూడక బాణము వేయుము. అ.— అపుడు సూర్యు డుండవలయునే. కృ.— ఇపుడు మరచెదను. అపుడు రప్పించెదను. అ.— సరి. మంచియోచన. అస్తమయము గావింపుము. స్వామి చక్రము నెత్తి అటుల పట్టెను. గాఢాంధకార మాయెను. తోడనే నక్షత్రములు వచ్చెను. (సంపూర్ణగ్రహణములో సూర్యుడు మరుగుపడగనే నక్షత్రములు తెలియును.) అటుల ఒకేచీకటి యాయెను.

స్వామిచక్రము కోటిసూర్యోదయమైనటుల ప్రకాశించవలసియుండగా యెటుల చీకటి కలిగెను. లంకాపట్టణములో యిత్తడిపాత్ర కాపలయు నని ఉన్నదా. భగవద్గీత 15 అధ్యా॥ 12 శ్లోక మట్లు స్వామికి చీకటి కలదా. సూర్యుడు వచ్చుటకు ముందే అరుణుని ముందుకొని సకలలోకముల అంధకారమును పోగొట్టును. అనూరుడు ఒక అంశము. చక్రము కోటిసూర్యప్రకాశము గలది. ఎటుల చీకటి కలుగును అనగా కురుపాండవ యుద్ధములో పదునాల్గవదినము మనవాడు ప్రతిజ్ఞచేసెనే. వాని కాపాడవలయునే. నాకు అన్నియును ఉన్నది పరమభాగ్యశాలిని. చీకటి యొక్కటి లేదు. ఎవరిని యాచింపవచ్చును అని స్వామి చింతించుచుండగా అంబరీషుని పరీక్షించుటకై దూర్వాసుడు వచ్చి స్నానార్థమై నదికి పోయెను. అల్పద్వాదశి యగుటచేత అంబరీషుడు తీర్థపానము చేసెను. భుజించినటులను, భుజించనటులను అగునని అటుల చేసెను. దూర్వాసుడు జ్ఞానదృష్టిచేత తెలిసికొని వచ్చి తీర్థపానము చేసితివా. భుజించినటు లాయెనని భుజింపనటులను అగు ననగా జడ లాగి కొట్టెను. పిశాచము బయలుదేరగా అంబరీషుని తిరువారాధనలోని చక్రము దానిని భ్రమింగి దూర్వాసుని వెంటనంటెను. మూడు లోకములకు పోయినను ప్రయోజనము లేకపోయెను. దూర్వాసుడు స్వామిదగ్గరకు పోయి చక్రము వచ్చుచున్నది కాపాడుమనెను. నేను విడిచితినా. అంబరీషుడు

విడిచినదానిని నేను పొమ్మనిన పోవునా అని స్వామి అనెను. నీవు చెప్పిన పోదా యని దూర్వాసు డడుగగా పదునాలుగు లోకములకు నేను పెద్ద. నాకు పెద్ద నాభక్తు డని స్వామి అనెను. ఈయనకు శక్తి లేదా. నేను అల్లాడవలయునని చెప్పుచున్నాడు అని తలచి నీచక్రము ఒకేచీకటిగ కావలయునని దూర్వాసు డనెను. స్వామి మిక్కిలి సంతోషముచేత సేవించి కొనియాడెను. ఇదేమి దుఃఖించుచున్నారని దూర్వాసు డనగా నాకు అన్నియును గొప్పదే. ఒక సమయములో నొక భక్తుని కాపాడవలయు నని స్వామి చెప్పెను. ఉపయోగపరచుకొనుకాలములో నుపయోగపరచుకొందమని యుండెను. దూర్వాసశాపము యిపుడు ఉపయోగపడవలయు ననగా ఉపయోగపడెను. గాఢాంధకారము క్రమ్ముకొనెను. స్వామి అర్జునా యని గుఱ్ఱములపగ్గములను రథము నకు కట్టి కట్టెలు తెచ్చి అగ్ని యేర్పరుపగా అర్జునుడు నమస్కరించి ప్రదక్షిణముచేసి అగ్నిప్రవేశముచేయ సిద్ధుడైయుండెను. కౌరవులు జయద్రథుని తెచ్చియుండిరి. వాడు తలయెత్తెను. స్వామి చక్రమును కొంచెము ఒత్తించెను. ఇదేమని వాడు చూచుచుం డగా ఆశరీరమునుండి తల పడునటుల బాణము వేయుమని స్వామి చెప్పెను. అర్జునుడు ధనుస్సులో బాణమును సిద్ధముగ నుంచియుండెను. వారికి దేవరహస్యము తెలియదు. వాని పిలుచుకొని వచ్చిరి. స్వామి వేయు మనెను. వాడు యిదే మని చూడగా బాణము పోయి వానితలను త్రుంచెను. అతివేగముగ పోవు డేగపక్షి వృక్షముకొనలో నుండు చిన్నపక్షులను యెత్తుకొని పోవునటుల అర్జునునిబాణము పోయి జయద్రథుని తలను యెత్తెను. తల క్రింద పడపోగా అర్జునా అర్జునా తలను క్రింద పడనీయకుమని స్వామి అనెను. ఏల యని అర్జును డడుగగా కారణము వెనుక చెప్పెద నని కృష్ణ మూర్తి అనెను. ఏదో విశేష మున్నదని తలచి అర్జునుడు తలను పైకెత్తెను. భీష్ముడు ద్రోణుడు అశ్వత్థామ మొదలగు సాత్వికులకుతప్ప తక్కిన అందరికిని దుఃఖము. తలను పైకి పోనీయుమని స్వామి చెప్పుచుండగా అర్జును డటులే చేయుచుండెను. సమంత పంచకమువరకు పోనీయు మని స్వామి చెప్పగా అర్జును డొక చెండునువలె బాణ ముతో దాని నెట్టుకొని పోయెను. అర్జునా అచట వృద్ధక్షత్రు డను నొకడు అర్ఘ్యము నకై చేత జలమును ఉంచుకొని యున్నాడు. అర్ఘ్యము నిచ్చునపుడు వానిచేతిలో దీని పడనిమ్ము అని స్వామి చెప్పగా అటులే చేసెదనని అర్జును డనెను. ఆ తల అచటికి పోయి దిగెను. ఒకరు నెట్టుకొనిపోయినటుల పోయెను. ప్రకాశమును కలిగించు పదా ర్థము అప్రకాశమును కలుగనీయదు. సుదర్శన మను స్వామిచక్రము అప్రకాశుడైన జయద్రథుని ప్రకాశించునటుల చేసెను. ప్రకాశించు సూర్యుని అప్రకాశపరచెను. అది యేమి. ఒకబాణము తల నెత్తుకొని పోయెను. చెప్పినటుల వినుడా యని అంద రును చూచిరి. అది సామాన్యబాణము కాదు. పాశుపతాస్త్రము. తనయొద్ద నుండు వస్తువులలో గొప్పదానిని యిచ్చువాడు మహాదాత యగును. పరమశివుడు [illegible]

నుపయోగపడునట్టిదియును గొప్పకార్యములు చేయునట్టిదియును తనయొద్ద నుండు దానిలో గొప్పదియును అగు పాశుపతాస్త్రమును అర్జునుని కిచ్చియుండెను. పరమ శివుడు మహాదాత యని పాశుపతాస్త్రము వెల్లడిచేయుచున్నది. చిత్రసేనగంధర్వుని కొరకు జరిగిన యుద్ధములో నారాయణాస్త్రమును పాశుపతాస్త్రమును ప్రయోగింప బడి పాశుపతాస్త్రము తగ్గెను. నారదుడు చెప్పగా శివుడు మంత్రించుచుండెను. పోవుచుండిన దీపము భగ్గుభగ్గుమని హెచ్చెను. అట్టి పాశుపతాస్త్రమును వేయగా జయద్రథుని తలనుమాత్రమేగాక దుర్యోధనుని గర్వమును సహా తీసికొనిపోయెను అర్జునుడు కృష్ణుని అజ్ఞప్రకారము అతలను దించి వృద్ధక్షత్రుని చేతిలో వేసి, కృష్ణా! యెందుకై అటుల వేయు మంటివని అడిగెను. వాడు తపము గావించి పుత్రుని గనెను. వీడు మహాశూరుడు. వీర ధీరుడు. వీనియెదుట నిలిచి చంపుటకు కాదు. మరుగున నుండి చంపవలసియుండునని అశరీరవాణి పలికెను. నాపుత్రుని తలను యెవడో మరు గుననుండి యెత్తబోవుచున్నాడటనే. ఎవడు వీనితలను క్రిందపడచేయునో వానితల నూరువ్రక్కలుగ కావలయు ననెను. తపస్సుయొక్క గర్వముచేత జాతస్య హి ధ్రువో మృత్యుః అని తలపక అటు లనెను. నీ తల పోరాదు. దురుద్దేశముతో తపసు గావించిన వానితల పోవలయునని స్వామి చెప్పెను. వృద్ధక్షత్రుడు మంత్రార్థమును అనుసంధించుచు కన్నులు మూసికొనియుండగా అతల చేతిలో పడెను. అయన దాని క్రింద వేసెను. అతనితల నూరువ్రక్కలాయెను. వానిది క్రింద యితనిది పైన పడెను. సుతవత్సలత్వము చేత ముద్దుపెట్టుకొనవలెనని పడె ననునటు లుండెను.

అర్జునా నే డిటుల ప్రతిజ్ఞచేసి, యిన్నికార్యములు చేసి, నిన్ను కాపాడవల యునే అని యోచనగ నుండెనని కృష్ణమూర్తి అనెను. చూడగా లెక్క లేని యేను గులు పోయియుండెను. రక్త మాంస చీము లుండెను. రథము పోవుచుండగా రక్త మాంసములను తినుటకై రాక్షసులు పిశాచములు కుక్కలు వృకములు పోట్లాడుచుం డినవి. స్వామి అర్జునునికి అంతయు చూపుచు పోయెను. అటుల ధర్మరాజుయొద్దకు పోయిరి. బావా సౌభాగ్యము. జయలక్ష్మితోడ వచ్చితినని స్వామి అర్జునునితోడ తాను నమస్కరించెను. ధర్మరాజు ఆనంద మొందెను.

---

(63) ఘటోత్కచపరాక్రమము.

పదునాల్గవదినము రాత్రియుద్ధము.

జయద్రథుడు పోగనే కౌరవులు మరల యుద్ధము చేయ దలచిరి. నేడు కొమ్ము దుఃఖముతో పోము. నిత్యము యిరుపార్శ్వములవారికిని దుఃఖముగ నుండును. నేడు అల్లుడు పోయెను. కావున యుద్ధము జరుగవలయును అని కౌరవులు కోరగా, పాండవు

భులు స్వామిని అడిగిరి. ఆయన ఆజ్ఞగొని యుద్ధము సేయుటకు సమ్మతించిరి. యుద్ధారంభభేరి వేసిరి. మిగుల చీకటిగ నుండెను. ఆచీకటి రాత్రి యను స్త్రీసౌక్కుఠల వెండ్రుకలో యని తోచుచుండెను. మరియు మన్మథు డను అగ్ని అచ్చటచట బయలుదేరగా అయగ్నిపొగవలె తోచుచుండెను. లేక నేరేడుపండో యని తోచుచుండెను. భూశాకిని యని తోచుచుండెను. ఇట్టిరాత్రిలో దీపము లుంచుకొని పగలుగ చేసికొని యుద్ధము చేయ నారంభించిరి. గుఱ్ఱములు గుఱ్ఱములతోను, ఏనుగులు ఏనుగులతోను యిటుల పోర నారంభించిరి. వేయు ఏనుగులను అక్షు రథములను కోటి పదాతులను ద్రోణాచార్యులు పడత్రోసెను. అర్జునా యిది రాత్రియుద్ధము. మధ్యాహ్నకాలములో పనిచేసియున్నాము. కావున మన భీమునిపుత్రుడు ఘటోత్కచుని కొంచెము యుద్ధము చేయుమందము అని కృష్ణమూర్తి అనగా అహా అటులే యని ఘటోత్కచుని పిలువగా వాడు వచ్చెను. దీపములు పెట్టుద మనగా వలదని ఘటోత్కచుడు కోరపండ్లు తెరువగా చంద్రోదయ మైనటుల ప్రకాశము కలిగెను. ఘటోత్కచుడు ఆకాశమార్గములో సంచరించుచు, ద్రోణుడు వచ్చెనా. ఓయి ముసలివాడా! పరుగెత్తిపొమ్ము. ద్రోణా! తాతా! గురో! నాతోడ యుద్ధమునకు వచ్చి దెబ్బతినకుము. ఒకచోటున నిలువుము. దుర్యోధనా! రాజని పేరుపెట్టుకొన్ని కొంత కాలము ఉందుము. పొమ్ము. నిలువకుము. దుశ్శాసనా! నీవే మిగుల అపరాధివి. నిన్ను కొంచెములో విడువను. చిత్రవధ చేసెదను. కృపాచార్యా! నీయెడ కృప తక్కువగ నుండినటుల నీయెడ కృపను చూపను. శకునీ! జూదమాడ పొమ్ము. తొలగుము. నా కెవరు యెదురు. ఆదుర్బుద్ధి పుట్టిన కర్ణు డేడి? దుష్టులలో మొదటివాడు. వా డెక్కడ అనెను. అపుడు కర్ణుడు భయపడెను. సామాన్యరాజులు పరుగెత్తిరి. దుర్యోధనుని సైన్యములో కొకరును లేరు. వారు ముందు భయపడి వడకి కన్నుమూసి క్రిందపడి మూర్ఛనొంది విమానములలో నెక్కి వీరస్వర్గమునకు పోయిరి. ఎవరు వచ్చినను వల దనుచున్నాడు. కర్ణా! నీకు భయము నున్నదా? అల్లుని దాచినటుల దాపుదుమా యనగా, దాచినను వాడు బ్రతికెనా. అటుల చెడ్డపేరు వలదని కర్ణు డనెను. కర్ణుడు శస్త్రాస్త్రములను వేయును. నేను యుద్ధమునకు పోయెద నని అర్జును డనగా వలదు. అర్జునా దేవరహస్యము నీకు తెలియదు. కర్ణుడు శక్తిని ఉంచుకొని యున్నాడు. అర్జునుని కని దాచిపెట్టుకొని యున్నాడు. నీవిపుడు పోయిన నీపైన దాని వేయును. వాడు పోవు వఱకే కర్ణా యనుచున్నాడు. పోనిమ్ము అని కృష్ణు డనెను. ఘటోత్కచుడు పోడా యని అర్జును డనగా వాడు బలముగ కొట్టువాడు. వచ్చినవాడు గొప్పవాడు. వానికి తగ్గినవాని చూపవలయు నని స్వామి అనెను. అర్జునుడు సరి యనెను. కర్ణునికిని ఘటోత్కచునికిని కోలాహలముగ యుద్ధము జరిగెను. ఘటోత్కచుడు దుర్యోధనుని సైన్యములను కాల్చివేసెను. కర్ణా! ఏమి యుండి యేమి. వారు భగవంతుని నమ్మిన

చాడు. భగవంతుడు వారిని కాపాడును. నేను నీతి తప్పనటు లున్నదని దుర్యోధను డనగా, ఓ యని కర్ణు డనెను. శక్తిని ప్రయోగింపు మని దుర్యోధను డనగా, ఎంతో శ్రమపడి యెన్నో యిచ్చి అర్జునుని సంహరించుటకై శక్తిని సంపాదించి పెట్టుకొని యున్నాను. దాని ఘటోత్కచునిమీద వేయు మనుచున్నావే యని కర్ణు డనగా, నేడు గడచిన చూతము వేయు మని దుర్యోధను డనెను. సరి వీడు పోవలయును. శక్తి పోవలయును. అర్జునుడు బ్రతుకవలయును. పిమ్మట నేను పోవలయును అని స్వామి సంకల్పము అని కర్ణుడు ఒక పెట్టె తెచ్చి అర్జునునికని దాచియుంచిన శక్తి నెత్తెను. ఆ శక్తి కోటిసూర్యప్రకాశముగ నుండెను. శక్తి యనునది స్త్రీలింగము. బాణము పుంలింగము. ఘటోత్కచుని చంపుటకు యము డనవలదా. స్త్రీలింగముగ నున్నదే యనిన యమునికి అది చెలియలుగ నుండెను. కర్ణుడు దాని త్రిప్పి విడిచెను. అది పైకి వచ్చుచుండెను. పాండవులు అహాహా యనుచుండిరి. అటులే వచ్చి ఘటోత్కచుని రొమ్ముమీద పడి రొమ్మును భేదించెను. ఘటోత్కచుడు అటులే క్రింద పడెను. రాక్షసుడు. వానిశరీరము పెద్దది. ఇటు అటు పది యోజనములు. అందుచేత వాడు అంత పెద్దరూపమును చూపడు. మరణకాలములో యెవరివరిరూప మెటులో అటుల అగును. కావున వాడు సామాన్యరూపముతో వచ్చియుండినను తన పెద్దరూపముతో చచ్చి పడెను. సంజయుఁ డిటుల చెప్పగనే అహా క్రింద పడెనా. వాడు ఒక డుండిన నెందరికి కష్టమని ధృతరాష్ట్రు డనెను. వా డుండిన నెందరిని చంపునో అంతకంటెను హెచ్చుగ వానిశరీరము పడుటచేత అనేకులు నలిగి చచ్చిరి. వానిశరీరము పడగనే అక్షౌహిణులసంఖ్యగ సైన్యము చంపబడెను. చచ్చియు చంపవలయునా అనిన వాడు పాండవులకొరకు కదా యుద్ధము చేసెను. పోయినను పాండవులకు ప్రియము చేయ వలయు నని అటుల చేసెను. వాడు క్రింద పడగనే యుద్ధము నిలిపిరి. అందరును హా యని యేడ్చిరి. మరియొకరిని చంపుదమని యుండగా శక్తి రాక్షసుని చంపి ఆకాశములో వెలుగుచు పోయి ఇంద్రునియొద్ద చేరెను.

పాండవులు హా యని యేడ్చుచుండగా, ఘటోత్కచా! పోతివా యని స్వామి సంతోషముతో ఆడెను. పాండవులు తన ప్రాణము అయినను యిటుల సంతోషించుచున్నా డేమని పాండవులు చూచిరి. స్వామిచర్యకై వీరెవ్వరికిని మన సులో కొంత సంకటము. ఏమి ఆనందము. నే నేమి పుణ్యము చేసిన [illegible] అర్జునా యని స్వామి గాఢాలింగనము చేసికొనెను. కృష్ణా! ఘటోత్కచుడు [illegible] మన ప్రాణము పోయినటు లాయెను. నీవ్వెవలసియుండగా యింత సంతోష [illegible] యని అర్జును డనగా, నీకు మాటిడ్డ నిచ్చితినా. నీ వేమి తెలియవు. కర్ణుడు [illegible] యొద్ద ఆ శక్తిని సంపాదించిన దినము మొదలు నాకు నిదుర లేదు. చింతచే [illegible] లేకపోయెను. శక్తికి ఒకమార్గము కలుగవలయును. [illegible]

ఆప్పుడు సంతోషపడుదమని యుంటిని అని స్వామి చెప్పెను. వాడు మొదటనే చేసియుండరాదా అని అర్జును డడుగగా అటు లనుగుము. అర్జునునిమీద వేయవలయు నని వానికి తోచకుండునటుల మోహము కలుగునటుల చేసితిని. నేను లోపల సూర్యురశ్మి యొక్క భ్రమను కలిగించితిని. అటుల తోచలేదని స్వామి చెప్పెను నే డేల తోచెనని అర్జును డనగా రాత్రికాలములో నిశాచరులకు బలము అధికము. మీరు మధ్యాహ్నము శ్రమపడియున్నారని వాని రప్పించి దాని ప్రయోగింపవలయునని తోచించితినని స్వామి చెప్పెను. నాడే ఘటోత్కచుని చంపించియుండరాదా యని అర్జును డనగా వారి సైన్యములను చంపుటకు ఘటోత్కచునికి మించినవాడు లేడు. అధికసైన్యము పోవలయును. పిమ్మట వాని ఆహారముగ నీయవలయునని యుంటిని అని స్వామి చెప్పెను. అర్ధరాత్రి ఆయెను. పాండవులు యిక యుద్ధము చాలు ననిరి. వారు చింతించిరి. ఈ రాక్షసుడు పోయెనని దుర్యోధనాదులు కొంత సంతోషింపవచ్చునుకదా. శక్తి పోయె నేను దుఃఖముచేతను అనూయచేతను యుద్ధము నిలుపరా దనిరి. అలసియున్నారు. చాలించి పోదమనరా దనెను. చంద్రికలో యుద్ధము జరిగెను. సూర్యోదయమువరకు ద్వంద్వ సంకుల యుద్ధములు చేయుచుండిరి. సూర్యోదయ మాయెను. యుద్ధము నిలుపుద మనగా నిత్యమును సూర్యోదయము కాగా ఆరంభ మగునటుల కావలయునని దుర్యోధను డనెను.

కర్ణుడు ప్రయోగించిన శక్త్యాయుధముకు బలిగ ఘటోత్కచుడు పోగనే అర్జునుడు మరల పుట్టినటులను యమలోకమునకు పోయి వచ్చినటులను స్వామి తలచెను. పాండవులకు ఘటోత్కచుడు పోయెనని దుఃఖము అర్జునుడు బ్రతికెనని సంతోషము. వారికి కర్ణుడు ఘటోత్కచుని చంపెనని సంతోషము. శక్తి పోయెనని దుఃఖము. ఇటుల వీరు వారు సమదుఃఖసుఖులై యుండిరి

పదునైదవదినము యుద్ధము.

పదునైదవదినము సూర్యోదయమాయెను. ఇపుడు పోరాదు. యుద్ధము ఆరంభము కావలయునని దుర్యోధను డనెను. మునుపటిదినము పగలును రాత్రియు గొప్ప యుద్ధము జరిగియుండెను. కాబట్టి అందరును శ్రాంతులై యుండిరి. వారువారు రథములలోను యేనుగులమీదను గుఱ్ఱములమీదను కూర్చుండి నిద్రించిరి. సంకులయుద్ధము ద్వంద్వయుద్ధము ఆరంభమాయెను. భీముడు [illegible] వచ్చి యేనుగులను కుంభస్థలములను [illegible] కొట్టెను. స్వామి చూచెను. [illegible] చంపుటయేగాని ద్రోణాచార్య

లతో యుద్ధముచేసి జయించు టెక్కడ. భీష్మాచార్యులకువలె వీరికిని ఒక యేర్పాటు చేసిన బాగుగనుండును అని తలచి పాండవులతో చెప్పెను. అందుకై యేమి చేయు మనెదవని వా రనఁగగా అశ్వత్థామ పోయెనని వినినయెడల యిక నాకు యుద్ధ మేల యని ద్రోణుడు శస్త్రము క్రింద పెట్టునని స్వామి చెప్పెను. అశ్వత్థామ పోయినవే కదా అటుల చెప్పరమ్మనని ఒకరనగా యెవరైనను అటుల చెప్పుడన స్వామి అనెను. అటుల చెప్పినయెడల ,ఆయన శస్త్రమును క్రిందపెట్టునా యని వా రడిగిరి. మిమ్ము మొదుటి సైన్యములో నుంచుకొని యెటుల యుద్ధము చేయుదుమని ద్రోణాచార్యుల నడుగగా, దానికి మించిన అప్రియ ముండని మాటను చెప్పినయెడల శస్త్రమును క్రింద పెట్టుదును. ఐతే సమయము సన్నివేశము చెప్పువట్టివానియోగ్యతను ఆలోచింతును. అటు లనినవాడు సత్యమే బలుకువాడుగ నుండవలయును. అది నమ్మతగిన మాటగ నుండ వలయును. అటులయిన శస్త్రమును పెట్టివేయుదునని ఆయన మొదుటనే చెప్పెను. అశ్వత్థామ మృతుడాయె ననుమాటే ఆయనకు అప్రియమైనది. కావున అటుల చెప్పుడని స్వామి అనెను. భీముడు అనేక యేనుగులను కుంభస్థలములో కొట్టెను. భేదించెను. కుంభమని చెవిలో వినినను ఆయనకు కోపముగ నుండెను. ద్రోణాచార్యులు కుంభ యోనియగుటచేత నాలుగుదినములుగ సంకటపెట్టుచున్నాడని యేనుగులకు 'కుంభమని పేరు ఉన్నదని కొట్టెను. ఆయేనుగులలో నొకదానికి అశ్వత్థామయని పేరు. దాని భీముడు చంపెను. ఆసమయములో స్వామి చెప్పగా భీముడు అశ్వత్థామాహతః అని గట్టిగ చెప్పెను. ద్రోణాచార్యులు వినియును నమ్మలేదు. కృ.— ధర్మపుత్రా అశ్వత్థామ పోయెనని చెప్పుము. ధ.— పోయినకదా. కృ.— నీవు చెప్పిరయే తీరవలయును. ధ.—కృష్ణా ఇంతవరకు అబద్ధము చెప్పలేదు. ఇక నీకై చెప్పుదునా. కృ.— నీవొక అబద్ధము చెప్పినయెడ మేము కాపాడబడుదుము. లేకపోయిన పోదుము. ధ.— ఏమి కృష్ణా మిగుల పెద్దపని పెట్టితివే. కృ.— కొన్నిసమయములలో నిజముచెప్పిన సంకటము కలుగునని తెలియదా. ఒక అబద్ధము చెప్పిన యిందరు బ్రతుకుదురు. అబద్ధము చెప్ప రాదనుట నిజమేను. దానికిని సమయములేదా. తనయొక్క యితరులయొక్క ప్రాణ మును కాపాడుటకు చెప్పిన అబద్ధము అబద్ధమేకాదు. సత్యమే యగును. సత్ = అనగా ప్రాణులు. ప్రాణులకు యేది హితమో అది సత్యము. ప్రాణులకు యేది అహితమో అది అనృతము అని స్వామి చెప్పెను.

ఇటుల వీ రిరువురును మాటలాడుచుండగా భీముడు వచ్చి అన్నా యిపుడు మీరు బాగుగ చెప్పవచ్చును. సత్యము చెప్పుడు అనెను. అశ్వత్థామ ఉన్నాడేయని ధర్మ పుత్రు డనగా అశ్వత్థామ అను యేనుగు పోయెను. అనృతముకాదు. భగవదాజ్ఞ. అనేకు లకు హితము. మీరు చెప్పవచ్చునని భీము డనెను. ఇపుడు చెప్పుట కేమి యాక్షేపణ యని స్వామి అనెను. మనము అశ్వత్థామ యను యేనుగు అనుకొందుము. ఆయనకు

అశ్వత్థామ పోయెనని అర్థమగునుకదా! అశ్వత్థామాహతః అనుచున్నారు. అశ్వత్థామాహతః కుంజరః అనెదను అని ధర్మపుత్రుడనెను. అశ్వత్థామాహతః అని ద్రోణాచార్యుల చెవిలో పడునటుల చెప్పవలయును. కుంజరః అని తిన్నగ చెప్పవలయును. ఏలయనిన మీరు చెప్పకున్న ఆయన శస్త్రమును క్రిందపెట్టడు. మీరుచెప్పిన మీరు సత్యవాది యని నమ్మును అని స్వామి చెప్పెను. ధర్మరాజు సమ్మతించి అశ్వత్థామాహతః అనెను. స్వామి భేరివేయించెను. ధర్మరాజు కుంజరః అని తిన్నగ చెప్పెను. ఎటులో అశ్వత్థామాహతః అని వినబడెను ఇక నేను నమ్మవలసినదేను. ధర్మరాజునోట వచ్చెను. అప్రియమైనమాట వినినయెడల శస్త్రమును క్రిందపెట్టుదునని మొదటనే చెప్పితిని కదా అని ద్రోణాచార్యులు శస్త్రమును క్రిందపెట్టిరి.

రథమును యిటుల త్రిప్పుము అటుల త్రిప్పుము అని చెప్పుటకై రథి సారథిదగ్గర కూర్చుండును. వల దనినపుడు రథమధ్యములో కూర్చుండురు. భగవద్గీత 1 అధ్యా॥ 47 శ్లో॥ యుద్ధమేవలదని అర్జునుడు రథిస్థానమును వదలి రథమధ్యములో కూర్చుండెనని చెప్పబడెను. ద్రోణాచార్యులు యుద్ధము చేయుచునే యుండిరి. ఇకను చేయుదమని యుండిరి. ధర్మపుత్రుడు చెప్పినమాట వినగనే శస్త్రమునెత్తి యుద్ధముచేయు నుద్దేశ్యములేదు. కావున నన్ను గూర్చి ఒకరును భయపడనక్కరలేదు. అనిచెప్పి రథము మధ్యములో కూర్చుండి భగవద్ధ్యానము చేయుచుండిరి. ద్రోణాచార్యులు శస్త్రాస్త్రములు విడిచి యోగధారణముచేసి భగవద్గీత 8 అధ్యా॥ 13 శ్లోకమటుల ప్రణవమును ఉచ్చరించుచు గీతాచార్యుని స్మరించుచు ఒకే తేజస్స్వరూపుడై యుండెను. 8 అధ్యా॥ 21 శ్లో॥ చెప్పిన పరమప్రాప్య వస్తువును తలచుచుండెను. ఆత్మ సుషుమ్నానాడిద్వారా బైలుదేరి భ్రూమధ్యమునకువచ్చి సహస్రారచక్రమును భేదించుకొని పోవును. ద్రోణాచార్యులు అటు ఉండగా బ్రహ్మరంధ్రమును భేదించుకొని జ్యోతిస్వరూపుడై ఆత్మ పోయెను. ద్రోణాచార్యులను చంపుటకేకద ధృష్టద్యుమ్నుడు పుట్టినది. కనుకనే భగవద్గీత 1 అధ్యా॥ 3 శ్లోకమున దుర్యోధనుడు ఆచార్యుని చూడుమనెను. ద్రోణాచార్యులయొద్ద శస్త్రములుండునపుడు ధృష్టద్యుమ్నునికి భయముగ నుండెను. ఆయన శస్త్రమును పెట్టి అభయ మీయగా ధృష్టద్యుమ్నుడు రథములో నెక్కి ఖడ్గమును యెత్తుకొని శిరస్సును భేదించి దుర్యోధనునిముందు వేసెను. ఆత్మ పోయెను. శరీరమును నరికెను అనిన ఆత్మ నక్షత్రలోకమునకు పోయెను అని సంజయుడు చెప్పగా యెవరికిని యిట్టి మరణము కలుగలేదే. ఇది నిజమేయని ధృతరాష్ట్రు డడిగెను. నేను సాక్షాత్తుగ చూచితినని సంజయుండు చెప్పెను. నీ వెటుల చూడనగును. ఆత్మ బహుసూక్ష్మమే యని ధృతరాష్ట్రు డనెను. నీకు పరమ సూక్ష్మమైన సంగతులును కరతలామలకముగ తెలియునని వేదవ్యాసుడు అనలేదా. వేదవ్యాసుని అనుగ్రహముచే తెలిసెనని సంజయుడు చెప్పెను. కృష్ణుని వ్యాసుని అనుగ్రహమున తెలిసె ననుకొనవచ్చును. భగవద్గీత 18 అధ్యా॥

75 శ్లోకమున 'వ్యాసప్రసాదాత్' అని యున్నది గాన వ్యాసానుగ్రహమున తెలిసె ననుకొనవలయును.

నాతండ్రి బ్రాహ్మణుడు. ఏమో అనగా దాని జ్ఞాపకము రాకమునుపే పట్టుటయా ధృష్టద్యుమ్నుడు ఖడ్గముతో వచ్చి యెడమచేతితో జుట్టుపట్టి కుడిచేతితో శిరసును నరికెను. గురువైనను యిటుల చేసెనని అశ్వత్థామ ఆగ్రహముతో వచ్చెను. నేను ప్రాణముతో నుండగా యేనుగును చంపి ధర్మరాజు చెప్ప ననగా అతనిచేత అబద్ధము చెప్పించిరి. ఏమో తండ్రి యోగధారణముచేత పోయెను. సంతోషము. అప్పుడు నీవు పోయి శిరశ్ఛేదము చేయునగునా అనెను. కర్ణదుర్యోధనులు బలే బలే అశ్వత్థామా అనుచు ఉత్సాహపరచుచుండిరి. ఇటు లుండగా ధృష్టద్యుమ్నుడు భ్రాంతుడై యున్నాడని సాత్యకి వచ్చెను. దుర్యోధన కర్ణులను లక్ష్యముచేయక వాగు చూచుచుండునప్పుడే ధృష్టద్యుమ్నుని సాత్యకి విడిపించెను. అశ్వత్థామకు మిగుల కోపము వచ్చెను. నారాయణాస్త్రమును ప్రయోగముచేసి పాండవులను వారితో చేరినవారిని నాశ మొనరించుటకు కోరెను. నేను కూరుడను బ్రతికియుండగా నొక యధముడు వచ్చి నాతండ్రి జుట్టులో చేయివేయుటయా. ఖడ్గముతో నరకుటయా, అది నాకడుపులో కోయుచున్నదే. ఆకార్యమును రహస్యములో చేసెనా. పదుగురిముందు చేసెను. ధర్మపుత్రా! మాతండ్రికి మీ రందరును శిష్యులు. నేను గురుపుత్రుడను. భ్రాతృస్నేహము నుంచితిరి. నీవు అబద్ధము చెప్పవచ్చునా. నీవు సత్యవాక్ అని పేరు పెట్టుకొని యిటుల చేయవచ్చునా. మాతండ్రితల నరికినటుల నీతలను నరికెదను. మంచివాడ వగు. నీరక్తమును భూదేవి త్రాగుగాక అనెను. తండ్రికి పుత్రశోకమువలె పితావిషయములో పుత్రునికి నుండవలయునని చూపిరి. నారాయణాస్త్రమును ప్రయోగించెదను. దానిని సహించుటకు యెవరికిని కాదు. పాండవులను పాండవ పక్షపాతులను సంహారము చేసెదను అని చెప్పుచు అశ్వత్థామ దాని ప్రయోగించెను. అస్త్రము బయలుదేరెను. అది నారాయణస్వరూపము. భయంకరముగ వచ్చుచుండగా పాండవులు పాండవపక్షపాతులు పరుగెత్తిరి. కృష్ణా! యేమిరా కూర్చుండియున్నావు. బాల కనకమయచేల అని ధర్మరాజు అనేక వేదాంతార్థములు గల స్తోత్రమును పఠించగా బావా వచ్చుచున్నానని స్వామి అనెను. రారా దేవాధిదేవా రారా మహానుభావా రారా రఘువర పుత్రా! పరాకు చేసే వేళ యిదికాదు అని పిలువగా బావా యిదిగో వచ్చితినని కృష్ణుడు వచ్చెను. నారాయణాస్త్రమట. నారాయణుడుకడా వచ్చి కాపాడవలయును అని ధర్మరా జిటుల ప్రార్థించుచుండెను. నారాయణాస్త్రము కాల్చుచుండెను. ధృష్టద్యుమ్నా అశ్వత్థామ యేమి చెప్పెను. వింటివా. నాకడుపులో కోయుచున్నది, నారాయణాస్త్రమును వేసి అందరిని నాశముచేసెద ననెనే. ఏమి కార్యము చేసితివి, ప్రాణము పోయిన శరీరమును కోసితివే. సూర్యచంద్రు లుండువరకు మనకు అపకీర్తి

యేర్పడెనే అని అర్జును డనెను. ఏర్పడెనా యని ధృష్టద్యుమ్ను డనగా ఆకాశములో చూచుచున్నారే అచటను యిచటను అందరు నిందింతురే యని అర్జును డనెను. అట్టుల పేరు నిలిచియుండునా యని ధృష్టద్యుమ్ను డనగా వాలివధవిషయములో రామునికి అపకీర్తివలె పాండవులకు అపకీర్తి యేర్పడెనే. సామాన్యుడా. బ్రాహ్మణుడు వృద్ధుడు గురువు. శస్త్రిము క్రింద పెట్టెను. మహాముని. మహాజ్ఞాని. అట్టివానిని చంపినారని పేరు వచ్చెనే అని అర్జును డనెను. ధృష్టద్యుమ్నునికి అర్జునునిమీద కోపము వచ్చి అర్జునా అడిగినదానికి బదులు చెప్పుము. మనము భీష్మాచార్యులను ఒకవిధముగ శస్త్రిము క్రింద పెట్టునటుల చేసితిమే. అది మిగుల మేలైన కార్యమేనా. అపుడు నీవు ఉంటివా. ఆయన శస్త్రిము క్రిందపెట్టగా చంపవచ్చునా అనెను. ఇతడు బ్రాహ్మణుడు. నేను చేసినది క్షత్రియధర్మము. ఇతడు ఆచార్యుడు. ఆయన ఆచార్యుడా. ద్రోణాచార్యులయెడ చేసినది తప్పు అని అర్జును డనెను. బ్రాహ్మణుడై పుట్టగనే అయెనా. యోగ్యత యుండవలయును. ఇతడు బ్రాహ్మణుడా బ్రాహ్మణులధర్మములు ఆరు. 1 యజ్ఞము చేయుట. 2 చేయించుట. 3 వేదాధ్యయనము చేయుట. 4 చేయించుట. 5 దానమిచ్చుట. 6 పరిగ్రహించుట. బ్రాహ్మణుడు దానమును దీసికొనవలసినదేనా యనిన దానము గైకొని ఆపాపమును అనుభవించువాడుగ నుండరాదు. అట్టివానికి దాన మీయరాదు. దాన మిచ్చుట నాకర్తవ్య మని యెంచి యుపకారమును గోరక వేదాధ్యయనము చేసిన బ్రాహ్మణునికి యీయవలయును. లేకున్న ఇంద్రజిత్తు ప్రయోగించిన బాణములు హనుమంతునివిషయములో వ్యర్థమైనటులను, కొండమీద కురిసిన వాన వ్యర్థమైనటులను, కృతఘ్నునికి చేసిన ఉపకారమువలెను, వేదాధ్యయనము చేయని బ్రాహ్మణున కిచ్చు దానమువలెను, పిచ్చివానితో చేయు యోచనవలెను, చవిటిభూమిలో నాటిన విత్తనములవలెను వ్యర్థ మగును. కావున పాత్రము సరిగా నుండవలయును. భగవద్గీత 17 అధ్యా॥ 20 శ్లో॥ 'దీయతే', 'పాత్రే' అని యున్నది. పాత్రే అని యున్నది. పాత్రాయ అని చతుర్థీవిభక్తిగ నుండవలయును. పాత్రే అనునది చతుర్థీవిభక్తి కాదు. పాతృశబ్దము. పాతా అనగా కాపాడువాడు. అధికతపస్సు అధికవేదాధ్యయనము లేకున్నవాడు అతని దాతను కాపాడలేడు. అటుల కాపాడగలవానికే దానము చేయవలయును. ఈద్రోణునికి యేధర్మ ముండెను. యజ్ఞము చేసెనా. అధ్వర్యుడైయుండి యజ్ఞము చేయించెనా. ధనుస్సు బాణముతప్ప యాగపాత్రమును స్పృశించలేదు. అధ్యయనము చేసెనా. చేయించెనా. పెద్దవిషయములో దానమును పరిగ్రహించి ఎవరినైనను కాపాడెనా అతడు ఒక దానమును యీయలేదు. పుట్టినదిమొదలు కలహమే తిండి. కావున అతడు బ్రాహ్మణుడు కాడు. అతనియొద్ద బ్రాహ్మణధర్మము లేదు అని ధృష్టద్యుమ్ను డనెను.

అటులైన ఒక్కొక్కడును యీయాఱుధర్మములు చేయుచున్నాడా యని

అర్జును డనగా బ్రాహ్మణులు తమ ధర్మమును విడిచినను విద్యచేదనుగాక ఇతరుల ధర్మమును అనుష్ఠింపవచ్చునా. అటులైనను వైశ్య శూద్ర ధర్మములను చేయరాదా. హింస లేకుండును.

ఓరీ నారాయణాస్త్రము వచ్చుచున్నది. ఇపుడా కలహము. వాడు బ్రాహ్మణుడు కాడు. పాపము లేదు. అని ధృష్టద్యుమ్నుడనెను. ఓరీ యిపుడేనా వివాదము. పలుగురిముందు మనసంగతిని మనమే వెలిపుచ్చుకొనవచ్చునా యని కృష్ణుడనెను. అశ్వత్థామ నారాయణాస్త్రమును ప్రయోగించి మంత్రమును రొక్కించుచుండెను. కొందరు బాణములు వేసిరి. యుద్ధమునకు బయలుదేరిరి. అందరు తమతమ చేతనుండు బాణములను క్రింద పెట్టుడు. ఏనుగులమీదను గుఱ్ఱములమీదను రథములలోను నుండు వారు దిగి అంజలిచేసి నమస్కరింపుడు అని స్వామి చెప్పెను. శత్రులు ప్రయోగించి యుండగా దానికి నమస్కరింపవచ్చునా యని వారడుగగా ఇది నారాయణాస్త్రము. అటులే చేయవలయును. ఓమహారథులారా దిగుడని స్వామి అనెను. నేనును దిగవలయునా యని అర్జును డనగా నీవుబ్బయును దిగవలసినదే యని స్వామి చెప్పెను. స్వామియే ఆయస్త్రమును గౌరవించగా అందరును అటులే చేసిరి. వాహనములనుండి దిగిరి. భీమసేనుడుమాత్రము అటుల చేయలేదు. ఒక అస్త్రము రాగా లేవలయునా యని యుండెను. అందరును అటుల చేసియుండినయెడల అస్త్రము తనశక్తిని అచ్చటచట చూపియుండును. భీము డొకడు మాత్రము అటుల చేయగా అది దానివీర్యములో భీమునిమీద పడెను. అతడొక క్షణములో భస్మమైయుండును. భగవంతుడును అర్జునుడును పరుగెత్తుచు వచ్చిరి. అస్త్రము వీరిని హింసించలేనటుల అంజలిచేసి నమస్కరించుచు వచ్చిరి. కనుక అది హింసించలేదు. భీమా! యేమిరా మోటుతనము అని కృష్ణమూర్తి భీముని రథములోనుండి దించి గదను తీసి క్రింద వేసెను. భీము డెపుడు క్రింద దిగెనో బాణమును క్రింద వేసెనో నారాయణాస్త్ర మతని హింసించలేదు. స్వామి చమత్కారముగ దాని త్రిప్పివేసెను. అస్త్రము మరలి పోయెను. నేను చంపుటకై పంపితినా నమస్కారము బడసి వచ్చుటకై పంపితినా యని అశ్వత్థామకు మిగుల కోపము వచ్చెను. వీ డిటుల చేసెను. నమస్కారము చాలునని అస్త్రము వచ్చెను అని అశ్వత్థామ ఆగ్నేయాస్త్రమును వేసెను. భగవద్గీత 11 అధ్యా॥ 29 శ్లోకమటుల అందరు భస్మమై పోవుటకు ఆరంభమాయెను. పెద్ద దీపములో మిడుతలు వచ్చి పడి భస్మమై పోవునటుల పోవుచుండగా అర్జునా నారాయణాస్త్రము నమస్కరించగా పోయెను. ఇది అటుల పోదు. అల్పులను ప్రార్థించను ప్రార్థించను వారు మరింత గర్వపడుదురు. గొప్పవాడు వేడుకొనిన మన్నించును. (కనుక నే ధ్రువునితల్లి మిగుల గొప్పవాడగు స్వామిని ఆశ్రయింపు మనెను.) కావున యిది పోదు. దీనికి ప్రతి బ్రహ్మాస్త్రమును వేయుము అని స్వామి చెప్పెను. అర్జునుడు బ్రహ్మాస్త్రమును ప్రయోగించి తేజస్సు రొక్కించెను.

అది వచ్చి ఆగ్నేయాస్త్రముయొక్క తేజస్సును తగ్గించెను. బ్రహ్మాస్త్రము తేజస్సులో ఆగ్నేయాస్త్రము తేజస్సు తగ్గెను. అగ్నికిని సూర్యునికిని స్నేహము. అగ్నికి పగటిలో తేజస్సు ఉండదు. సూర్యునిముందు ప్రకాశించదు. సూర్యుడు తాను అస్తమించునప్పుడు ప్రకాశింపుమని అగ్నికి తనతేజస్సు నిచ్చి పోవును. కావున బహుదూరమునుండి చూచినను తెలియును. రాత్రి రెండు తేజస్సులును చేరియుండును. సూర్యుడు రాగనే నీ తేజస్సు గైకొనుమని అగ్ని మరియు యిచ్చును. వారికి పరస్పరము స్నేహము. సూర్యునిచే నియబడ్డిన తేజస్సును గైకొని అగ్ని ప్రకాశించునటుల రఘుమహారాజా తనతండ్రి రాజ్యమును బడసి ప్రకాశించెనని రఘువంశములో చెప్పబడెను. ఆగ్నేయాస్త్రము తేజస్సు తగ్గగా సూర్యునికి తేజస్సు తగ్గెను. అనగా సూర్యాస్తమయము మారెను. నారాయణాస్త్రము అటుల, ఆగ్నేయాస్త్రము యిటుల వ్యర్థ మాయెను. పాండవులను హింసించుటకు వీలుకాదని అశ్వత్థామ ధనుస్సును క్రిందవేసెను. వేదవ్యాసుడు వచ్చెను. నాయోగ్యతయు, నాతండ్రియోగ్యతయు నిటు లాయెనే. ఇందుకు కారణ మేమని అశ్వత్థామ అడుగగా, వారిలో నొకడు నరుడు, మరియొకడు నారాయణుడు. నీకు తెలియదా? ఏల యిటు లాయెనని అడుగకుము. ప్రాణముతో నున్నారే యని వేదవ్యాసు డనెను. నేను యుద్ధము చేయుచుండగా నల్లని వస్త్రములు ధరించి రథము నకు ముందుగ పోవుచుండువా డెవడని అర్జును డడిగెను. నీవు యింద్రకీలకపర్వత ములో పరమశివునిగూర్చి తప మాచరించి, మాయవేషముతో వచ్చిన శివునితో యుద్ధముచేసి అతని అనుగ్రహముచేత పాశుపతాస్త్రమును పొందినపుడు, అర్జునా నాభా ర్యకై అటుల చేసినందునకదా యుద్ధము జరిగెను. దీనికి బాగుగ అనుగ్రహము చేయు డని నాభార్య చెప్పెను. నీతపమునకై పాశుపతాస్త్రమును యిచ్చితిని. నాభార్య ప్రీతికై యుద్ధములో నల్లని వస్త్రములు ధరించి నీరథమునకుముందు పోయెదను. సకల సైన్యములను ధ్వంసము చేసెదను అని చెప్పిన పరమశివు డని వేదవ్యాసుడు చెప్పెను. నాభాగ్యమే భాగ్యమని అర్జునుడు పరమానందభరితు డాయెను. క్రాంతులైన పాండ వులును దుర్యోధనాదులును తమతమ గుడారములకు పోయి చేరిరి.

నాలుగు వేదములను బాగుగ అధ్యయనముచేసి సంపూర్ణముగ అర్థవిచారము చేసి వేదవేద్యుని దెలిసికొనినను, వేదములను ఉపనిషత్తులను వీని అర్థము తెలిసికొనినను యెంతఫలమో అంతఫలము యీ ద్రోణపర్వమును వినినవారికి కలుగునని వ్యాసుడు చెప్పెను. ఆసంగతిని జనమేజయునకు వైశంపాయనాచార్యులు తెలిపిరని శౌనకాదు లకు సూతపౌరాణికుడు చెప్పెను.

ద్రోణపర్వము ముగిసినది.

(65) కర్ణపరాక్రమము.

భీష్మ ద్రోణులు పాండవపక్షపాతు లగుటచేత వారిని సేనాధిపతులుగ చేయుటకు దుర్యోధనునికి యిష్టము లేకుండెను. సేనాధిపతిగ చేయునపుడు అభిషేకము చేయవలసియుండుటచేత దుర్యోధనుడు వారికి సాధారణకుంభములలో జలము తెప్పించి అభిషేకము చేసెను.

పదునాఱవదినము యుద్ధము.

కర్ణుడు సేనాధిపతిగ రాగా దివ్యస్వర్ణకుంభములో తీర్థము తెచ్చి అభిషేకము చేసెను. యుద్ధమునకై చతురంగబలము లుండెను. అభిషేకము చేయుట సమీపములో నుండువారికి తెలియును. దూరమున నుండువారికి తెలియదు. అందుచేత దూరములో నుండువారికి కర్ణుడు కూర్చుండియుండునటులను వాని తలకు మీదుగ పళపళ మెరయునటులను తెలిసెను. అభిషేకమునకై స్వర్ణకుంభము నెత్తుకొని పోవుచుండగా సూర్యుడు వచ్చెనని తోచెను. సూర్యుడేల కర్ణునితలకుమీదుగ నిలువవలయు ననగా పుత్రుని యభిషేకమును చూడవచ్చెనోయని తోచెను. ఇప్పుడు తనమనోరథము తీరెనను కొనెను. కర్ణుడు దివ్యరథములో కూర్చుండి ధనుసు నెత్తుకొని చతురంగబలములతోను వాద్యవిశేషములతోను రణరంగమునకు వచ్చెను. దుర్యోధనునికి కర్ణునిపై నమ్మక ముండుటచేత, భగవద్గీత 1 అధ్యా॥ 13 శ్లోకమాటుల పెద్దవాద్యఘోషము నేర్పరచెను. ఆశబ్దము నాలుగుదిక్కులలోపోయి కులపర్వతముల గుహలలోకి పోయెను. అచట సింహములు పరుండియుండెను. ఈధ్వని వాని లేపెను. కర్ణుడు రథములో కూర్చుండి కాలపృష్ఠమను ధనుసుయొక్క శబ్దమును జగమంతయు వ్యాపించునటుల చేయుచు వచ్చెను. పాండవులు సిద్ధమైయుండిరి. వీరి సేనాపతికి అభిషేకము చేయనక్కరలేదు. మొదటినుండియు ధృష్టద్యుమ్నుడే అపనిలో నున్నాడు. ఒక్కొకని చేతిలోను ఆయుధము లుండెను. ఈసైన్యములును ఆసైన్యములును యుద్ధముసేయ నారంభించినవి. పాండవులసైన్యము దుర్యోధనుసైన్యము అటుల యుద్ధము సేయుటకై చేరను పూర్వ పశ్చిమ సముద్రములు చేరినటు లాయెను. వారు అత్యాగ్రహముతో యుద్ధము చేయుచుండగా మనుష్యసైన్యమని తోచలేదు. దేవాసురయుద్ధములో దేవతలును అసురులును చేరినటు లుండెను. అచట కర్ణుడు నిలిచియుండెను. సైన్యములకు ద్వంద్వ సంకుల యుద్ధములు జరుగుచుండెను. భీష్ముడు పరాక్రమముగలవాడైనను వృద్ధుడు; ద్రోణుడు పరాక్రమముగలవాడైనను బ్రాహ్మణుడు. వారియుద్ధము యిటులుండదని కర్ణుడు యుద్ధముచేయుటకు రాగా దేవతలు పుష్పములు చల్లుచు చూచుచుండిరి. నారదుడును ఆకసములో నుండెను. అంగనను అటులే ఆశ్చర్యచకితులై చూచుచుండిరి. కర్ణుడు సేనాధిపతి. నేడు మన సైన్యములను కాల్చును. వానికి తండ్రిగుణము ఉండక

పోదు. సైన్యములను చూపరాదు. మనమే పోదము అని అర్జునుడు వచ్చెను. కృష్ణా! గొప్పచేయి. గొప్పపనివాడు. నేడు జాగ్రతగ కాపాడవలయును అని ప్రార్థించిరి. భగవానుడు నేడుకార్థమై నే నేమి చేయగలను. చక్రము నెత్తుదునా అనెను. కృష్ణా! భగవద్గీత 11 అధ్యా॥ 33 శ్లో॥ మటుల వీరు పూర్వమే నీచేత చంపబడ్డిరి కదా. తక్కిన వారు నిమిత్తమాత్రమే అనగా స్వామి అటుల కాదనెను. కృష్ణా! నీ వటుల నేడుక చూచుచుండిన మోస మగును. నినువినా యెవ రున్నారని యుద్ధముసేయ నారంభించిరి. భీముడు ఘనకార్యములు చేసెను. కరూశదేశాధిపతి దుర్యోధనుని స్నేహితుడు క్షేమదూర్తి మహారాజు అతడు వచ్చి యుద్ధము చేసెను. కొంచెము కాగా భీము డతని సంహారము చేసెను. విందానువిందులు కేకయదేశాధిపతులు. వారు వచ్చిరి. యుయుధానుడు లేక సాత్యకి పోరి వారిని జయించెను. మహాశూరు డగుటచేత మిగుల శ్రమ పడలేదు. అటుల త్రోయగా పడిరి. మరల యుద్ధము ఆరంభమై యీభీమునికి వీరందరును సరి కారు. నే నే సరి అని అశ్వత్థామ వచ్చి పుంఖానుపుంఖముగ బాణములు వేసి తన కుండు ధనుర్విద్యాపాండిత్యమును చూపెను. అశ్వత్థామ నాగతి యిటులాయెనని చింతించగా నీవంటివారును, లేక నీకంటెను తక్కువైనవారును జయించిన యెడల దుఃఖించవచ్చును. కృష్ణార్జునులు నీకంటెను మహాగొప్పవారు. నరనారాయణులు. కనుక చింతింప బనిలేదు. నీకంటెను గొప్పవారు జయించినను గౌరవమేను. మనతో పోరుటకు జత యని గౌరవము. నిన్ను లక్ష్యము చేసి నీతో యుద్ధము చేసి నీవు పంపిన అస్త్రమునకు నమస్కరించి పంపిరే. అదియే నీకు గౌరవము అని వేదవ్యాసుడు అశ్వత్థామతో చెప్పి పంపెను. పాండవసైన్యము కర్ణుడు యుద్ధమునకు వచ్చునని బాణములు తమమీద పడకుండ జేయునట్టి ఖేట మను ఆయుధముతో వచ్చిరి. కర్ణుడు శరవర్షము గురిపించెను. ఒక్కొక ఖేటములోను బాణములు పడి సహస్రరంధ్రము లాయెను. అ దెటు లుండె ననగా కొందరు భయపడి సిగ్గుపడి పోవుదురు. అట్టి వారిని విడిచి వారిప్రాణవాయువులనుమాత్రము తీసికొని పోవుటకై యముడు తెచ్చిన జల్లెడలుగ నుండెను. అటుల దేవతలకు తోచెను. కర్ణుడు కొట్టు దెబ్బలను పాండవసైన్యములో అందరును చూడగూడలేదని కన్నులు మూసికొనిరి. స్వామికన్నులుసహా మూయబడెనా యనిన కుడికన్ను కొంచెము సంతోషముగ నుండెను. ఎడమకన్ను దుఃఖముగ నుండెను. సూర్యుడు స్వామికి కుడికన్ను. స్వామియొక్క కుడికన్నుతప్ప సకలమైనవారి కన్నులు భయపడి మూయునటుల చేసెను. పదునారవ దినము కర్ణు డిటుల కొట్టుచుండెను దుర్యోధనునికి కోపము వచ్చెను. ఇచట నూర్గురు. అచట రేవురు ఉన్నారని యందురు. చూడగా ఇచట యిరువురు అచ్చట రేవురు ఉన్నారు. వా రిద్దరు యుద్ధము చేసి జయించి చేయబోవున దేమి! ధర్మరాజపట్టాభిషేకము కదా. ఆ ధర్మపుత్రు డుండిన కదా పట్టాభిషేకము. అతని వంత పొందించిన చాలును

అని దుర్యోధనుడు గద నెత్తుకొని ధర్మరాజునొద్దకు పోయెను. ధర్మరాజు వాని చూచెను. వీడు అచటచట యుద్ధము చేయుచుండును. నాయొద్దకు రాడు. నేడు నన్ను చంపవలయునని వచ్చెను. నే నేమి రాజపుత్రుడను కానా. నాకు యుద్ధము తెలియదా. నాచేత శంఖము లేదా అని స్వామిని దలచి ఓరీ గదాయుద్ధము నీకే తెలియు ననుకొంటివా గద యున్నదని క్రొవ్వా. రారా అనెను. ఒక శక్త్యాయుధమును విడిచెను. ధృతరాష్ట్రమహారాజా! భయపడకుము. ధర్మరాజు నీకొడుకును చంపుట కొక శక్తి విడువగా నది ప్రళయకాలాగ్నివలె వచ్చుచుండెను. అర్జునుడు జయించెను. అది యంతయు గొప్ప కాదు. అతిధైర్యముతో ధర్మరాజు వేయగా ఆ శక్త్యాయుధము దుర్యోధనునిరొమ్మును భేదించుకొనిపోయెను. వాడు క్రింద పడి మూర్ఛపోయెను అని సంజయుడు చెప్పగా, ఏమీ ధర్మపుత్రుడు సాధు. అతడు వేయగా వీడు పడెనా. ఇది నిజమా అని ధృతరాష్ట్రు డనెను. ధర్మరాజుకు అంత సామర్థ్యము లేదా. అచటనే జయమని మొదటనే నేను చెప్పలేదా. నేను నాబుద్ధిచేత చెప్పియుండిన తప్పగును. నీతండ్రి వేదవ్యాసుని అనుగ్రహము కదా. భగవద్భాగవతద్రోహి. వారిని మనవారు మనవారు అనెదవా. అచట భగవంతు డున్నాడు. ఆయనకు సామ దానభేద దండోపాయములు తెలియును. అట్టి యోగీశ్వరుడు సమీపములో నుండ వారికే జయము అని సంజయుడు చెప్పెను. పిమ్మట వాని నెవరైనను యెత్తుకొనిపోయిరా. మూర్ఛ తేరెనా యని ధృతరాష్ట్రు డడిగెను. లేచుటకు కొంచెము తామస మగునటు లుండెను. నేడు ఉత్సాహము లేదని పదునారవనాడు యుద్ధము నిలిపిరి.

పదునేడవదినము యుద్ధము.

పదునేడవ దినము సూర్యోదయములో యుద్ధము కాలేదు. దుర్యోధనుడు కర్ణునియొద్దకు పోయి యిటు లనెను. దు.– కర్ణా! నేడు నిన్నటివలె చేయరాదు. క.– నీ కేమి కావలయును. దు.– శత్రువులను ధ్వంసము చేయవలయును. క.– ఒక కార్యము చేయవలయును. అచట సారథి గొప్పవాడు. ఇచట మనకును ఒకడు అట్టి వాడు ఉండవలయును. దు.– ఎవరిని సారథిగ నేర్పరచ మనిన అటుల్ల చేసెదను. క.– నేను చెప్పువాడు కొంచెము గొప్పవాడు. దు.– అటుల కాదు. బెదరించి యెటులైనను తెచ్చి కూర్చుండబెట్టెదను. క.– దుర్యోధనా యీ యెదురు సైన్యములో అశ్వముల హృదయము తెలిసి సారథ్యము చేయువాడు కృష్ణు డొకడే. సర్వాంతర్యామి వాని హృదయము తెలిసి చేయుచున్నాడు. మనలో మద్రదేశాధిపతి శల్యునికి అశ్వహృదయము తెలియును. ఆయన వచ్చి సారథ్యము చేసినయెడల అర్జునుని చంపెదను. వానిని మాత్రమే కాదు. సకలసైన్యములను సంహరింపుదును అని కర్ణు డనెను.

శల్యుడు సామాన్యుడు కాడు. పాండవుల మేనమామ. దుర్యోధనుడు మోసము చేసి అతనిచేత శపథము చేయించెను. నేటిదినము ఉపచారము చేసినవానికి స్వాహా

ణము నిచ్చెద నని శల్యు డనగా నేనే చేసితినని దుర్యోధను డనెను. శల్యుడు సత్యసంధుడు. భగవత్సంకల్పము. ఇచ్చట నుండినను అచ్చట నుండినను పోదును. పాండవుల కేమి. స్వామి యున్నాడని పాండవులను చూచి సంగతి చెప్పెను. స్వామి బాధ లేదని ఉత్తరు విచ్చి పంపెను. అట్టివాని సారథ్యము చేయు మనిన బాగుగ నుండు నా యని దుర్యోధనుడు తలంచెను. వీడు వాడు రావలయు ననుచున్నాడు. వీడు స్నేహితుడు. అర్జునుని సంహరించెద ననుచున్నాడే అని తలచి దుర్యోధనుడు శల్యుని రప్పించి నమస్కరించెను. ఇ దేమని శల్యు డనగా ఆ కృష్ణుడు అర్జునుని నెటుల కాపాడునో అటుల కర్ణుని మీరు కాపాడవలయును. అటుల చేసిననే లేచెదనని దుర్యోధను డనెను. దుర్యోధనా సేవకుని బంపి పిలువనంపిన రానా. నీవు నమస్కరించి అడుగవలయునా. సంగతి యేమని శల్యు డడిగెను. నేడు మీరు రథములో గూర్చుండి సారథ్యము చేయవలయునని దుర్యోధనుడు చెప్పెను. ఏమిరా మోసము చేసి రప్పించితివి. పోనిమ్మని యుండగా తిరుమర్యాద చూపక సారథ్యము చేయు మనెదవా. వా డేమి. వానియోగ్యత యేమి. పుట్టిన దేమి. పెరిగిన దేమి. దుర్యోధనునకు అన్నము పెట్టెను. నీకై సారథ్యము చేయుటయా. నీవు రాజని యీపర్యాయము మన్నించితిని. నీవు చెప్పినదాని నవలసినదేను. వానిలోను మర్యాద లేదా. గురువు తండ్రి చెప్పిన వినవలెనని యున్నది. అటులని వారు లోకవిరుద్ధకార్యము చెప్పిన చేయవచ్చునా. ఆచార్యా! మీయందర్కు నమస్కరిము. మీమాటకు దెబ్బ అనవలయును. తండ్రి చెప్పిన తిరుమవలయును. యజమానుడైనను తన్నవచ్చును. (ఆదిపర్వములో చెప్పియుండినటుల) దుర్యోధనా! నిన్ను కొట్టవచ్చును. ఇది మొదటిసారి యని శల్యు డనెను. సారథ్యము చేయకున్నను కొట్టకుండిన చాలునని దుర్యోధనునికి తోచెను. కర్ణునితో చెప్పగా వాడు శల్యుడు సారథ్యము చేయకున్న యుద్ధము చేయ ననెను. దుర్యోధనుడు మరియు వచ్చి ప్రార్థించెను. మరియు వచ్చెను. అయోగ్యసహవాసము కూడదు అని తలచి దుర్యోధనా యీక్షణమునుండి నీసహవాసము వలదు అని శల్యుడు రాజులమధ్యనుండి లేచెను. వాడు వచ్చిననేగాని కర్ణుడు లేవడు. కర్ణుడు బయలుదేరననే పదునేడవ దినము యుద్ధము జరుగునని దుర్యోధనుడు శల్యునివెంటనే పోయి నమస్కరించి మీరు సారథ్యము చేయవలదు. నాలుగు మాటలు వినుడు. త్రిపురాసుర సంహారకాలములో సారథ్య మెవరు చేసిరి. బ్రహ్మ చేసెను కదా. దుష్టసంహారమునకై బ్రహ్మ రాలేదా. తాము అటుల బ్రహ్మతో సమానమే. బ్రహ్మ సారథ్యము చేయుచుండగా బల్లిదవా డందురా. పెద్దకార్యము. ధర్మసంస్థాపనార్థము అవతరించెనని నేను నమ్మను. మీరు నమ్ముదురు. అట్టివాడు (కృష్ణుడు) సారథ్యము చేయుచున్నాడే. మిగుల క్రమపద్ధతి శివుడు సంహార మొనర్చెను. త్రిమూర్తు లిటుల చేసిరి. మీరు వచ్చిన పని. లేకున్న వాడు బయలుదేరడని దుర్యోధనుడు మిగుల ప్రార్థింపగా శల్యుడు

దుర్యోధనా యేమైనను నీవు రాజవు. త్రోసిపుచ్చి పోరాదు. తప్పేద వనెను." నీవు పోయిననే కర్ణుడు పోవచ్చునని భగవత్ప్రేరణ యాయెను. అతడు సమ్మతించెను. నేను రాజను. సారథ్యము చేయవని చెప్పినది నిజమే. వాడు సామాన్యుడు కాడు. మరియొకడైన చేయుదునా. శివుడు గొప్పవాడగుటచేత బ్రహ్మ సారథ్యము చేసెను. లేకున్న చేయునా నీవు చెప్పినదానిని త్రోసిపుచ్చినయెడల నిన్ను అగౌరవపరచినటుల కదా అని శల్యుడనెను. సరి. అటులైన సమ్మతించితిరా. సారథ్యము చేయుడని దుర్యోధను డనెను. కర్ణుడు శూరుడే. అధికప్రసంగి. పాండవులను తిట్టును. వారు మాబిడ్డలు. వారిని దూషించిన సహింపను. వాడటుల దూషించెనేని వాని సంగతులు యెత్తి చెప్పి వానిని తగ్గించివేయుదును. నాకు యెటులెటుల మాటలాడవలయునని తోచిన అటుల మాటలాడుదును. అడుగరాదు. ఇందుకు సమ్మతమా యని కర్ణుని నడుగుమని శల్యుడనెను దుర్యోధనుడు కర్ణుని నడుగగా గొప్పసారథి యని కర్ణుడు సమ్మతించెను. స్వామిప్రేరణ. ఇటుల చెప్పిన యెవరైనను తలయొగ్గుదురా అని తోచవలదా. అటుల తోచక కానిమ్మనెను. శల్యుడు చేత చబుకు నెత్తుకొని సారథిగ వచ్చెను. దుర్యోధనుడు శల్యునిచేయి పట్టుకొని పిలుచుకొనిపోయి రథములో కూర్చుండబెట్టెను. శల్యుడు కర్ణునిరథమునకు అలంకారముగ నుండెను. శల్యుడు కోపమును కొండయొక్క కొనలో యెక్కియుండెను. దుర్యోధనుడు మంచిమాటలచేత కొంచెము కొంచెముగ దించి సారథిగ నుండుటకు ఒప్పించెను. యుద్ధారంభ మాయెను.

శ.— వేషము వేసిన సరిగా వేయవలయును. నేను రాజని తలచినయెడల కార్యమగునా. అచట కృష్ణుడు, ఇచట నేను. అచట అర్జునుడు. ఇచ్చట నీవు. చూడుము. క.— ఇదిగో నామనోరథము యీడేరెను. నాపరాక్రమమును అర్జునునికి చూపెదను. శల్యా! వచ్చితివా. శ.— (ఆరంభములోనే యిటు లనుచున్నాడని) కర్ణా! మిగులశూరుని యిటు లనరాదు. అచ్చటచట మాటలాడునటుల నాముందు మాటలాడకుము. పాండవులు మిగుల శూరులు. వారికి నేను మామ. దుర్యోధనుడు నన్ను మోసముచేసి తనప్రక్కకు లాగెను. సారథిగ వచ్చితిని. నోరు మూసికొని పని చేయుము (అని శల్యుడనగా కర్ణుడు వినలేదు. విశేషముగ దూషించెను.) శ.— ఏమిరా పాండవులను దూషించెదవా. నీకేమి యోగ్యత యున్నదిరా. ముందు ఉత్తరగోగ్రహణములో కర్ణుడు మొదట పరుగెత్తెనే. ఆ కర్ణుడు నీవేనా వేరొకడా. క.— నేనేకాని అపుడు ఉత్తరుడు సారథ్యము చేసెను. శ.— వాడు గొప్పవాడా వానికి యేమియును తెలియదు. అపుడు కృష్ణుడు సారథిగ నుండెనా. అర్జునుడు యేకాకియై వచ్చి మిమ్ము మర్దించి ప్రస్వాపనాస్త్రము వేసి వస్త్రములు తీసికొనిపోగా అపుడు మీపై వస్త్రము లుండెనా. ఇపుడుకదా మంచిమంచివస్త్రములు. క.— ఒకనాడు పరుగెత్తిన యెల్లపుడును అటులే యగునా. నేడు నేను జయించనా. శ.— ఒకనాడుకాదు. ఏమిరా ఘోషయా

త్రకు పోతిరటనే నీవును పోతివా. క.— పోతిని. శ.— మఱివృక్షముక్రింద పాటకచ్చేరి యటనే. క.— ఔను. శ.— దేవతలు వచ్చి దుర్యోధనుని కట్టి తీసికొని పోయిరటనే. క.— ఔను. శ.— అపు డెచట నుంటివి. క.— దాగియుంటిని. శ.— కడవరకును అచటనే యుంటివా. క.— లేదు. వెదురు పొదలలోనుండి గాలి వచ్చి పాటగ నోచెను. వెదురులో బొంద లుండెను. పాడునటు లున్నదని గంధర్వుడు వచ్చుచున్నాడని పరుగెత్తితిని. శ.— అట్టివాడు యిటుల పలుకవగునా. అపుడు గంధర్వులు కొట్టిరే. దుర్యోధన దుశ్శాసనులు పోనిమ్ము. వారి స్త్రీలను కాపాడవలదా. వారి కేమిగతి. గంధర్వులు యేమి చేయుదురో యని భయపడి ఆభరణములు వలదు. రాజ్యము వలదు. మాంగల్యముండిన చాలు ననియు, ధర్మస్వరూపుడు ఆయనసమీపమునకు పోయి నీతమ్ములభార్యలనిన కాపాడు ననియు తలచి ధర్మపుత్రునిపాదములలో పడగా కరుణించి గంధర్వులను జయించి రండని భీమునితోను అర్జునునితోను చెప్పలేదా. వారు పో మనగా మనలోమనకలహములో వారు నూర్గురు. మనము యేవురు. ఇతరులు వచ్చినపుడు మనము నూటయేవురని తలపవలయునని ధర్మపుత్రుడు చెప్పెను. మొదుట పరుగెత్తిన వాడవు నీవు. అర్జునుడు పోయి గంధర్వులను కొట్టి జయించెను. అతి దట్టి మహాశూరుడు. దుర్యోధనునికై సారథిగ వచ్చితిని. శల్యా! నే నేమి నీవు సారథ్యము చేయుదువని యుద్ధము చేసెదను అని నీవు నాకు ఉత్సాహము కలిగించవలయును. క.—పోనిమ్ము. గడచిన సంగతులను యెత్తకుము. నాకు యేమియును తోచకపోవును. రథము నడుపుము. నాలుగు బాణములు వేసి యేమి చేతునో చూడుము. శ.— ఉత్తరగోగ్రహణములో లేచి వివస్త్రులుగనే యుంటిరా? కప్పుకొంటిరా? క.— కప్పుకొంటిమి. శ.— దేనితో. క.— ధ్వజపటములో. శ.— ఇందరికి అది చాలదే. క.— కౌపీనములు పెట్టుకొంటిమి. శ.— ద్రౌపదీకల్యాణమునకు పోయి అధికప్రసంగము చేయగా నిన్నును నీయజమానుని వారు కొట్టలేదా. ఓరీ మాటలాడకుము. అర్జునుని కొట్టెద ననకుము. అర్జునుడు యిట్టివాడని వర్ణించుటకు నావలన కానేరదు. వాని వర్ణింపవలయు ననిన శౌర్యమును కదా వర్ణింపవలయును. నిన్ను కొట్టియుండలేదు కావున దెబ్బ తినిన పరమశివుని నడిగిన చెప్పును. నాకు తెలియదు. (శల్యు డిటుల తగ్గించుచు వచ్చిన పరాక్రమము హెచ్చునా. తగ్గునా. ఇటుల మాటలాడరాదని చెప్పుటకును లేదు. చెప్పిన రథము దిగి పోవు నను భయము.) కర్ణా యిక నీవు మాటలాడకుము. నేనును మాటలాడను. భగవద్గీత 16 అధ్యా॥ 17 శ్లోకమటుల తన్ను తాను స్తోత్రము చేసికొనుట ఒక దోషము. అది కూడదు. (ఇంత చెప్పినను కర్ణుడు కొంతసేపు ఊరకుండి మరియు అరంభించెను. సమాచారము తెలిసియుండునపుడు తమసంగతిని చెప్పుకొనరాదు. క్రొత్త స్థలమున ఆత్మప్రశంస యని ఊరకుండరాదు. తమసంగతి చెప్పుకొనియే తీరవలయును. కర్ణునిసంగతి యెవరికి తెలియదు. పుట్టినదియును పెరిగినదియును తెలియదా. శల్యా!

అర్జును డెక్కడ నే నెక్కడ. నీధైర్యముచేత యుద్ధము చేసెద ననినయెడల సంతోష ముతో సారథ్యము చేయుదును.)

ఆత్మప్రశంస మిగుల హెచ్చిపోగా శల్యుడు హంసకాకీ ఉపాఖ్యానమును చెప్పెను. ఒకానొక వైశ్యుడు విశేషముగ ధన మార్జించి తానును అనుభవించుచు యితరులకును పెట్టుచుండెను. ఒక కాకి ఆవైశ్యులయింటి యెంగిలి మెతుకులు తిని క్రొవ్వి ఒకహంసముతో పోటి వేసికొని హంసముతోడ సముద్రముమీద ఎగిరి భంగ పడెను. వైశ్యులయింటి యెంగిలి తిని క్రొవ్విన కాకివలె నీవు దుర్యోధనునియెంగిలి తిని క్రొవ్వి మహాగొప్పవారిని తూలనాడుచున్నావు. నీస్థితిని యెరుంగవు. (కర్ణుడు మరల ఆరంభించెను.) శ.— ఓరీ నిన్ను కాకి యంటిని. శునక మందును. కృష్ణుడు సారథి. అర్జునుడు రథి. వారిని అవమదింపకుము. వారియోగ్యతయును నీయోగ్యతయును తెలియదా. వారు నరసింహులు. నీవు వరశ్వానము. మీరిమాటలాడిన చపేట వేయు దును. క.— (మిగుల ఆశ్చర్యపడి) శల్యా! నాకు ఉత్సాహము తగ్గుచున్నది. నీవు ఆశ్చర్యపరచుటే కాదు. నేను పరశురాముని ఆశ్రయించగా నీకు సరియైన క్షత్రియ సంస్కారము కాలేదని విద్య చెప్పలేదు. నేను అతని మోసము చేసి గ్రహించితిని. అయన తెలిసికొని నాయొద్ద గ్రహించిన ధనుర్విద్య సమయములో జ్ఞాపకమునకు రా దనెను. (అన్యాయమార్గములో నుండి ద్రవ్యమును సంపాదించినయెడల మోసముచే పరశురామునియొద్ద గ్రహించిన ధనుర్విద్య కర్ణునకెటుల ఉపయోగపడలేదో అటుల సమయములో ఉపయోగపడదు. న్యాయమార్గములో సంపాదించిన ద్రవ్యము మంచికి ఉపయోగించును.) శల్యా! మరియును ఒకబ్రాహ్మణుడగు తపస్వి యొక పశువు నుంచుకొని వానప్రస్థుడై ఔపాసనాదులు చేసికొనుచుండెను. నేను తెలియక బాణము వేయగా అది అతనిదూడమీద పడెను. ఏమిరా నీకు క్రొవ్వు. నే నెటుల పాలు పిండి ఔపాసనాదులకు ఉపయోగింతును. నీకు శాప మిచ్చెదను. పెద్దశత్రువుతో యుద్ధము చేయుచుండునపుడును నీతల పోవునటు లుండునపుడును నీరథచక్రము అర్ధఅడుగు క్రుంగిపోవును. నీవు దాని లేవనెత్తుటకు లోపల శత్రువు నీతలను తీయును అనెను అని యిటుల కర్ణుడు తన శాపములప్రకారమును చెప్పి చింతించెను.

అర్జునుడు అనేక కార్యములను చేయుచుండునపుడు కర్ణుడు ధర్మపుత్రునిమీదికి పోయెను. ధర్మపుత్రా యెదుటి సైన్యములో కర్ణుడనున్నాడు. అర్జునా యుద్ధము వల దురా యనరాదా. శంఖపూరణము చేవిటివే అని వీరవాదము చేయుచు పాదాది శిర పర్యంతము అతని భేదించెను. ధర్మపుత్రుడు గుడారమునకు పారిపోయెను. బాణములు పడి రక్తప్రవాహము కాగా ధర్మపుత్రుడు బాధపడుచుండెను. కర్ణుడు భార్గవాస్త్ర మును ప్రయోగించెను. దానిస్వభావ మేమనగా ఒకగుండు పడును. అది పగిలి పదివేల గుండ్లు బయలుదేరును అది పాండవసైన్యములో పడెను. అవి పరమతీక్ష్ణములై

ధ్వంసము చేయుచుండెను. అపుడు అర్జునుడు చూచి కృష్ణా అన్నరథము కానకున్నది. అన్న యీవేగమును సహించడే అనెను. అర్జునా! కానమురా యని కృష్ణుం డనెను. కృష్ణా మానుమని అర్జును డనగా యుద్ధకార్యమును చూడుమని కృష్ణుం డనెను. కృష్ణా యుద్ధము అటు లుండనిమ్ము. అన్నను చూడవలయునని యున్నది. రథమును అచటికి త్రిప్పుము. అన్నను చూతునా. నా కేమో వేదన కలుగుచున్నదే. అన్నగుడారమునకు మిక్కిలి త్వరితముగ పొమ్ము అని అర్జును డనెను. స్వామి వాత్సల్యముచేత అహా యని గుఱ్ఱములను ఒకతట్టు తట్టెను. ఏచోట ధర్మరా జుండెనో అచ్చటికి పోయి చూడగా ఆయన కానకుండెను. అచట భీము డుండెను. భీముని నడుగగా అన్న రథము త్రోలుకొని గుడారమునకు పోయెను. కర్ణుడు పాదాది కేశపర్యంతము భేదించెను అని అతడు చెప్పెను. నీవు చూచితివా యని అర్జును డడుగగా చూచితినని భీము డనెను. కాపాడలేదా యని అర్జును డడుగగా పదివేలమంది చేయు కార్యమును నే నొకడను చేయుచుంటిని. పరుగెత్తకుడని చెప్పితిని. నే నేమిచేయుదును అని భీముడు చెప్పెను. నీవు చెప్పునది చూడ బ్రతికియుండడని తోచుచున్నదని అర్జును డనగా నాకును అటులే తోచుచున్నదని భీము డనెను. కృష్ణా రెండు నిమిషములలో పొమ్మని అర్జును డనగా కన్నుమూసి కను తెరచునంతలో పోదునని స్వామి అనెను. పోవునపుడు భీమా మే మిరువురమును వచ్చువరకు నీవు చూచుకొనవలయును అని అర్జునుడు భారమును భీమునితలలో వేసి పోయెను. స్వామి గుడారమువాకిట రథము నిలిపి తాను ముందుగ దిగి రథస్తంభమునకు పగ్గములను కట్టి అర్జునునితోడ పోయెను. కృష్ణా నీ వెచటికి వచ్చెదవని అర్జును డడుగగా నేను బావను చూడవలదా. భీముడు చెప్పినది చూడ యెటులో అని తోచుచున్నదని కృష్ణుం డనెను. గుడారములో ధర్మపుత్రు డున్నాడో లేడో యని అర్జునుడు తొంగిచూచెను. ధర్మపుత్రుడు అతని చూచెను. ఆయనకు మిక్కిలి కోపము వచ్చెను. ఈ వీనికంటెను సామర్థ్యశాలైన కర్ణునికి నన్ను చూపి పోయెనే యని పరుండియే అర్జునా 'ధిక్ గాండీవమ్' నీగాండీవమును భుజమును బాహుబల్మును కాల్పవలయును. నీకుతోడు రెండుబాణసంచులా. నీవు యుద్ధము చేయు అందమునకు కపిధ్వజమా. అగ్ని యిచ్చెనట రథమును. దాని నిప్పులో వేయుము. గాండీవమును కృష్ణునిచేతి కీయుము. వానిని యుద్ధము చేయు మనుము. నీవు సారథివిగ నుండుము. వాడు కర్ణుని చంపును. ఇంద్రుడు వజ్రాయుధముతో వృత్రాసురుని చంపినటుల స్వామి వాని చంపును. వేడుక చూడ వచ్చితివా యనెను. ధర్మపుత్రు డిటుల దూషించగా అన్నా యేమి చెప్పితివి. నాగాండీవమును నిప్పులో వేయవలయునా. ఇటుల చెప్పిన నిన్ను సంహారము చేసెదను అని అర్జునుడు ఖడ్గము దూసెను. భగవాను డపుడు అర్జునా ముడి ముడి ముడి యనెను. యుద్ధారంభమునకు ముందు అర్జునుడు యుద్ధము వలదని రథము దిగి పోపోగా వలదు. దుర్యోధనాదులు

దూషింతురు. నీసామర్థ్యమును నిందింతురు. భయపడి పోవుచున్నాడని నిందించగా వాకా భయమని యుద్ధమునకు లేతువు. అపుడు యుద్ధము స్వధర్మమని చేసెనను కీర్తి నీకు రాదు అని కృష్ణుడు చెప్పెను. అర్జునుడు వినలేదు. దుర్యోధన దుశ్శాసనాదులు దూషింతురని యుద్ధము చెసె నందురని స్వామి చెప్పెను. సహించనా. యుద్ధమునకు లేతునా యని అర్జును డనెను. లేతువని స్వామి చెప్పగా సహింతును. ఏమన్నను సహింతును అని అర్జును డనెను. స్వామి అర్జునునిఅంగవస్త్రములో ముడి వేసెను. అర్జునుడు ధర్మపుత్రుని సంహారించుటకు లేవగా స్వామి ముడి యని జ్ఞాపకపరచెను. అర్జునుడు చూచి దాని విప్పెను. అర్జునా దుర్యోధనుడు దూషించిన సహింతు నంటివే. ధర్మరాజు అన్న. వయోవృద్ధు. జ్ఞానవృద్ధు. పెంచినవాడు. పితృతుల్యుడు. బాధపడ జాలక దూషించగా అన్నా నే చేసినది తప్పు అనక చంప వచ్చితివే. దుర్యోధనాదులు దూషించిన సహింతువా యని కృష్ణు డనెను. అర్జునునిముఖములో కాంతి తగ్గెను.

కొన్ని సందర్భములలో ధర్మము అధర్మముగను అధర్మము ధర్మముగను అగును. ఒక వేటకాడు శస్త్రాస్త్రములతో జంతువులను చంపుచుండెను. ఒక పెద్దజంతువును చంపెను. అనేకులకు హింస తగ్గినందున అది ధర్మమై అతని స్వర్గలోకమునకు కొని పోవుటకు విమానము వచ్చెను. కౌశికుడను బ్రాహ్మణుడు సత్యవాది. అనృతము లాడడు. ఆయూరిలోనుండు జనులు సొమ్ములు తెచ్చి యీయన తపము గావించుచుండు వనమునకు సమీపములో నొక పొదలో దాగియుండిరి. వీరు సత్యవాది కదా. ప్రజలు సొమ్ములతోడ వచ్చి యిచట దాగియున్నారా యని చోరు లడిగిరి. ఈయన వారు దాగిన చోటును చూపెను. దొంగలు వారిని జంపి సొమ్ములు అపహరించిరి. ఈయపథ్యమైన సత్యము చెప్పినందుకై ఈబ్రాహ్మణుడు యమలోకములో కుంభీపాకనరకమునకు పోయెను. భగవద్గీత 4 అధ్యా॥ 17 శ్లోకమటుల ధర్మసూక్ష్మము తెలిసికొనుట కష్టము. అర్జునా! కోపము తీరెనా యని కృష్ణు డనెను. కృష్ణా! యీముడి యెందు వకో యనుకొంటిని. ఈసందర్భములో జ్ఞాపకపరచుటకు వేసితివి. త్రికాలజ్ఞానివి అని అర్జును డనెను. అందుకే ముడి. అందుకే నీతోడ వచ్చితినని స్వామి అనెను. కృష్ణా! ఒకసంకట మున్నదే. అన్నను చంపరాదు. గాండీవమును నన్ను రథమును ధ్వజమును దూషించినవాని సంహారము చేయునటుల ప్రతిజ్ఞ చేసితినే. అన్నను చంపుదునా. ప్రతిజ్ఞ వదలుదునా. ఏమి చేయుదును. అన్న దూషించునని నాకు తెలియునా అని అర్జును డనెను. శత్రులు చెప్పుదురని ప్రతిజ్ఞ చేసెనని అర్జునా ఒకసంగతి చెప్పెదను. అటుల చేయుము. నీవు చంపవలసినదేమ, ఐతే చంపకుము. ఖడ్గమును క్రింద పెట్టుము. లోపల పోయి అన్నను విశేషముగ దూషింపుము అని స్వామి చెప్పెను. అదేల యని అర్జును డనెను. గురువును తండ్రిని బ్రాహ్మణుని, చంపదగినకార్యము చేసినపుడు

వారియోగ్యతకు తగినటుల కడుగురువులను దూషించినయెడల చంపినటులే యగును. అన్నా! బుద్ధి లేదా. వారియోగ్యత యేమి అని విశేషముగ దూషింపుమని స్వామి చెప్పెను. నాప్రతిజ్ఞయును తీరును. అన్నయును బ్రతుకునని అర్జునుడు సంతోషించి కృష్ణుని స్తుతించెను. అర్జునుడు యింతకుముందు అట్టిమాటలు అయనను అనినది లేదు. అటుల దూషించెను. కృష్ణుడు నిలిచియుండెను. కృష్ణా! కర్ణుడు కొట్టెనని సహింతునా. వీడు దూషించుటకు సహింతునా. నీవు వినుటకు సహింతునా. ఇదివరలో దుర్యోధనాదులును యిటుల నిందింపలేదే. నీవు చూచుచున్నావు. బావా యని నమస్కరింపుదువు. ఇపుడు చూచెదవా యని, నాకు పదవి వలదు. మెత్త వలదు యుద్ధము వలదు. రాజ్యము వలదు. వనమునకు పోయెదనని ధర్మరాజు లేచి పోయెను. అయనకు నిజముగ కోపము వచ్చెనని అర్జునుడు కృష్ణా! కృష్ణా! యనెను. స్వామి యెదురుగ పోయి, బావా! నమస్కారము. మన్నింపవలయు ననెను. ధర్మరాజు వడకెను. బావా! నేనే దూషింపు మంటిని. వాడు ప్రతిజ్ఞ చేసెను. వాడు అవివేకముగ ప్రతిజ్ఞ చేయుచుండుట నేను కాపాడుచుండుట యిటుల వాడుకగ నున్నది. బావా! ప్రతిజ్ఞ చేసినది తెలియదేమా. తెలిసియుండిన నిటుల దూషించియుండడు. ముడి వేసియుండి చంపవలదని జ్ఞాపకపరచితిని. ప్రతిజ్ఞ తప్పునని నిందింపు మంటిని. మరణముతో సమ మగునని అటుల చేయు మంటిని. మీరు బ్రతికితిరి. ప్రతిజ్ఞ తీరెను. దూషణయే కద. నమస్కరించుము అని అర్జునా యనెను. అర్జునుడు నమస్కరించెను. ధర్మరాజు నవ్వెను. సమాధాన మాయెను. బావా! మీరు యికను అనవచ్చును. నేను అర్జునుడు ఉండియు మీకు యిటు లాయెనే అని కృష్ణమూర్తి బాణముల ములుకులు తీసి సకలజగదభయప్రదమైన హస్తముతో స్పృశించగా వజ్రశరీర మాయెను. బావా! నిలువుమని స్వామియు అర్జునుడును పోయిరి.

దుశ్శాసనా! మన సోదరు లందరును పోయిరి. కర్ణు డొకడు యుద్ధము చేయుచున్నాడు, నీవే పోవలసియున్నది అని దుర్యోధను డనెను. దుశ్శాసనుడు బయలుదేరి శస్త్రాస్త్రములతోడ వచ్చెను. ధనుర్బాణములతో రాగా కోపముచేత కనుబొమలు పైకి పోయెను. వేగము తాపము కలిగెను. దానితోడ నిప్పు కణములు పుట్టెను. సమీపములో నుండిన భస్మ మగుదుమని కనుబొమలు కొంచెము పైకి పోయినవి. పాండవులు వాని చూచుటకు సహించలేదు. వాడు చేతిలో గదతోడ వచ్చెను. గదను త్రిప్పుచు తానును గిరగిర తిరుగుచుండెను. అది యెప్పుడు నేర్చె ననగా ద్రౌపదియొక్క వస్త్రములను విప్పునపుడు ఆమె తిరుగునపుడు కూడ తిరిగి నేర్చెను. స్వామి అక్షయ మనగా వస్త్రములు పెరిగెను. దుశ్శాసనుని రెండు రక్తకోశములు భీముడు వచ్చుచున్నాడా యని చూచినటు లుండెను. పెద్ద గొంతుతో అరచెను. ఒకసారి దూడగా ఆకాశము గడగడలాడెను. అర్జునుడు వాడా? నీవాడని స్వామి భీమా! అనెను. భీమసేనుడు వచ్చెను. ఇరువురును కట్టుకొనిరి. వారు గదాయుద్ధము చేయుచుండగా ఆకాశములోను

భూమిమీదను నుండువారు చూచుచుండిరి. పాండవసైన్యములో అందరికిని భీము డి
టుల తప్పించుకొని వచ్చునని తోచి స్వామిని ప్రార్థించిరి. కృష్ణా! నీవే గతి. నీవే దిక్కు
రు. చరాచరప్రపంచమునకు గతి నీవేను అని ప్రార్థించిరి. భగవత్కటాక్షవీక్షణముచే
త భీమునికి బలము హెచ్చి సభ్యులారా! చూడుడని గద నెత్తి వేయగా దుశ్శాసనుడు
క్రింద పడెను. అందరును చూచుచుండిరి. వాడు కొంచెము సరిపరచుకొని లేచులోప
ల మరియు మరియు గదతో కొట్టెను. ఓరీ! యేమి చేసితివని రెండు ప్రక్కలలోను
గండములలోను మోదును. ఏమి మాటలాడితివని లేచులోపల రెండు కాళ్ళతో తన్నె
ను. సాధులకు తృప్తి. అసాధులగు అసురులకు దుఃఖము. భీము డిటుల క్రిందివారును
పైవారును అనుకొనునటుల చేసెను. దుశ్శాసనునికి లేచుటకు వలను కాలేదు. భీముడు
వానిరొమ్ముపై గూర్చుండెను. దుశ్శాసనుడు నిండిన సభలో ద్రౌపదిని తెచ్చి ఆ పర
దేశుల నేలనే చూచెదవు. అచట ప్రభువు ఉన్నాడు. వాని చూడు మనెను. రావే
తొడలో గూర్చుండవే యని దుర్యోధనుడు తొడను చూపెను. ఏపురని పెండ్లాడితివే
యని ద్రౌపది చూడగా, ఏలనే చూచెదవు. వారు లేవవచ్చునా. వారు నాసేవకు
లని దుర్యోధను డనెను. దుశ్శాసను డపుడు అవమానపరచినది సిగలో చేయి వేసినది
వస్త్రమును విప్పినది అంతయును భీమునికి జ్ఞాపకమునకు వచ్చెను. ఆరొమ్ములో రక్త
క్రొవ్వు ఉండుటచేతనేగదా ఆటు లంటివి అని రొమ్ములో కొట్టెను. రక్తము రాగా
దాని పీల్చెను. దుశ్శాసనుడు అతికాయుడని పిశాచాదులు వానిమాంసమునకై కాచి
యుండెను. మా కీయక మీరే ముగించెదరా యని పిశాచము లనగా లేదు. నాప్రతిజ్ఞ
కై రక్తపానము చేసితిని. మీకే శవమును యిచ్చెదను అని భీముడు నెత్తురు ఉమ్మివేసి
మరల రక్తమును చేతితో యెత్తికొని పోయి ద్రౌపదవెండ్రుకలకు పూసి యిది జడనా
గము అనెను. ద్రౌపదియొక్క జడ యెఱుపు కాగా దుర్యోధనునిప్రక్క సకలశూరు
ల కన్నులును యెరుపు ఆయెను. భీముడు దుశ్శాసనుని రక్తమును మొదటిసారి పీల్చి
రెండవసారి ముఖమునకు పూసికొని మూడవసారి పాంచాలి తలకు పూసెను. ద్రోణా
చార్యుల అనుగ్రహము. కృష్ణా! నీ యనుగ్రహము అని భీముడు అందరిని చూచెను.
స్వామిని ధ్యానము చేసెను. ఆనందముచే కన్నీరు విడిచెను. ఇటుల దుశ్శాసనవధ మా
యెను పాండవుల కందరికిని మిక్కిలి ఆనంద మాయెను. కుడిచేయి పోయినదని దు
ర్యోధనునికి దుఃఖము కలిగెను. దేవతలు పుష్పవృష్టి చేసిరి.

నాతండ్రి సేనాపతిగ నుండగా దుశ్శాసనుడు చచ్చుటయా యని కర్ణునికొడుకు
కోపముతో వచ్చెను. చిన్నవాడని ఉపేక్షము చేసిన పోను పోను అర్జునుడు ఇక పో
యిన కాదని తోచెను. అర్జునా! నీకొడుకు ఉండిన పొమ్మనవచ్చును. వాడు పోయె
ను. ఇక నీవే పోవలయు ననగా అర్జునుడు కర్ణునికొడుకును చంపెను. వాడు అభిమన్యు
ని మించినవాడు. చిన్నవానితో చిన్నవాడు యుద్ధము చేయవలయును. పెద్ద చేయుత

చ్చునా యని కర్ణునికి కోపము వచ్చి సింహము ప్రతిజ్ఞ చేసి అనేకమృగములను చంపున
ట్లు చంపుట కారంభించెను. నేను ఉండి ప్రయోజన మేమి. దుశ్శాసనుని నామిత్రు
ని బలి యిచ్చితిని పాండవ సేనను ధ్వంసము చేయుమం డెను. ఇటుల కోలాహలముగ
యుద్ధము జరుగుచుండెను. భీముడు దుశ్శాసనుని చిత్రవధ చేసినది కర్ణుడు తలచి మే
మందరమును చూచుచుండుటయా యని నాగాస్త్రము నెత్తెను. మంత్రము జపించగా
అశ్వసేను డను పాము చిన్నదిగ వచ్చి బాణములో దూరుకొనెను. తక్షకుడు కురుక్షే
త్రమునకు పోయియుండెను. వానికొడుకు అశ్వసేను డనువాడు. వాడు ఖాండవవనములో
నుండెను. అర్జునుడు దాని కాల్చగా వానితల్లి వాని మ్రింగి ఆకాశములోకి పోగా కృష్ణ
మూర్తి అర్జునునికి తెలిపెను. అర్జునుడు బాణము వేయగా అది చచ్చెను. వాడు బ్రతిక
ను. వాడు అర్జునునిమీద పగపట్టి సమయము చూచుచుండెను. కర్ణుడు అభిమంత్రణ
ము చేయగా చిన్నదిగ వచ్చి వానిధనుసులో దూరెను. ఇప్పుడు అర్జునుడు తప్పడని
యింద్రాదులకును తోచెను. వారికి మనసులో వ్యాకులము. మిగుల పగపట్టియుండు
అశ్వసేనుడు సమయము చూచి ధనుసులో పూనగా అందరు హాహాకారములు చేసిరి.
అర్జునుడు స్వామి యున్నాడని ధైర్యముగ నిలిచియుండెను. ఆకాశవీథిలో చూచుచుం
డిన ఇంద్రుడు మనవాడు పోయెనని క్రింద పడెను. బ్రహ్మ యింద్రాదులతోడ వేడుక
చూచుచుండెను. ఇంద్రుని తట్టి లేపి ఇంద్రా అంతలోపల భయపడకుము. మంత్రము
గొప్పదే. అస్త్రము గొప్పదే. వ్యాధి వచ్చినతోడనే యేడ్వవచ్చునా. దగ్గర నుండువా
డెవడు. నీ పుత్రుని నాగాస్త్రమునకు ఆహారముగ నిచ్చుటకా అతడు ఉండుట అనె
ను. ఇంద్రునికి కొంత ధైర్య మాయెను. అర్జునుని చంపవలయునని కర్ణుడు బాణమును
ప్రయోగించగా నాకు జయంతుడు అర్జునుడు అను యిద్దరు నందను లనుకొనుచుంటినే
యిపుడు అర్జునుడు పోయిన నందనవనమును చూపి రెండు నందను లనవలసివచ్చెనే అ
ని యింద్రుడు దుఃఖించెను. అర్జునుడు స్వామి యున్నాడని అలక్ష్యముగ యుద్ధము చే
యుచుండగా నాగాస్త్రము మహాప్రళయకాలాగ్నివలె వచ్చుచుండెను. దేవస్త్రీలకు అ
ప్సరసలకు అర్జునుడు పోవునని తోచెను. అందరును మాల వేయుదమని యుండిరి. ము
ఖ్య అర్జునునిచేత తిరస్కరింపబడి త్రోసిపుచ్చబడిన ఊర్వశి అందరిని త్రోసి ముందు
నిలుచుచుండెను. నాగాస్త్రము యిప్పుడు పోయి అర్జునుని రెండు తుండెములుగ చేసె
ననని రెండు నాలుకలు చూపుచు వచ్చుచుండెను. ఇది పెద్ద సంగతి. బహుదినములుగ
కాచియున్నది. మంత్ర మైనయౌషధుల కట్టు కట్టవచ్చును. ఇది తప్పదు. అర్జునుని కంఠము
నకు నూటిగ వచ్చుచున్నది. చక్రము నెత్తవచ్చునా. అని యోచించి కృష్ణమూర్తి రథ
చక్రమును కొంచెము అణచెను. రథము ఐదు అంగుళములు తగ్గెను. నాగాస్త్రము అ
ర్జునుని కిరీటముయొక్క కొనను కొట్టుకొని పోయెను. నాగాస్త్రము అర్జునునికిరీటాగ్రం
గమును మాత్రము తీసికొని పోలేదు. ఇంద్రుని భయమునుసహా తీసికొనిపోయెను. అన

గా. ఇంద్రుడు సంతోషించెను. మరియు యుద్ధము ఆరంభమై కోలాహలముగ జరుగుచుండెను. కర్ణునివశమున నుండిన నాగాస్త్రము పోయెను. మహాశూరుడు దుశ్శాసనుడు పోయెను. వాయవ్యాస్త్రమునకు ఆగ్నేయాస్త్రము యిటుల ఒక అస్త్రమునకు మరియొక అస్త్రమును కర్ణుడు తోచినటుల వేయుచుండెను. పరశురాముని శాపముచేత ఆయన యొద్ద నేర్చిన విద్య ప్రయోజనపడలేదు. శాపము ఉపయోగించెను. రథచక్రము క్రుంగెను. సారథీ! యెత్తుమని కర్ణుడనగా నే సేవల యెత్తుదునని సారథి యనెను. కర్ణుడు దిగి చక్రమును చక్కపరచుచుండగా అర్జునుడు బాణములు వేయుచుండెను. అర్జునా! యీరథచక్రము యెత్తగనే బాణము వేయుము. శక్తి లేకున్నను దుఃఖము కలిగినను భయపడి పరుగెత్తినను యుద్ధమును నిలుపవలయును. అది ధర్మము. అర్జునా! యీసమయములో కొంచెము నిలుపవలయును. శూరుడవు. యుద్ధధర్మమును తెలిసినవాడవు అని కర్ణుడనెను. నిలిపియుండి పిమ్మట యుద్ధము చేయవలయునా యని అర్జునుడనెను. కృష్ణునికి సహించలేదు. పాంచాలిశిఖలో చేయి వేసి సభలోకి తేగా అందరును హా యని యేడ్చిరి. ఈ కర్ణుడు బలే బలే యనెను. వీనివిషయమున నిదానమా. వేయు మనెను. అర్జునుడు బాణములు వేయుచుండెను. ఏమి కృష్ణా! ధర్మమా యని కర్ణుడనగా, పాండవులతో జూదమాడి వారిని అడవికి పంపినది ధర్మమా. అర్జునా వేయుము. ఇదియు సమయము మని కృష్ణుడనెను. భగవానుని ఉత్తరువు కాగా అర్జునుడు అంజలికమను ధనుసులో బాణము నుంచి కృష్ణా యని వేయగా అది పోయి కర్ణుని శిరసును ఛేదించెను. సూర్యుడు ప్రకాశించుచుండి ప్రపంచమును కాల్చుచుండి యెర్రని రూపముతో అస్తాచలములో త్వరితముగ క్రుంకినటు లుండెను. కర్ణునిశిరస్సు క్రిందపడగా తోడనే దేహము క్రిందపడెను. దేవతలు పుష్పవృష్టిచేసి స్వామిని స్తోత్రము చేసిరి. అర్జునుడు తప్పిపోయెనని అసురులును దుర్యోధనుడును యేడ్చిరి. సూర్యునికి కాంతి తగ్గెను. అస్తమానమాయెను. సూర్యుడు కర్ణుని ముఖమును చూచెను. చచ్చిన ముఖమును చూడగా నవ్వినటు లుండెను. అది బంగారమువంటి కాంతి గలిగి యుండెను. మహాశూర వీర ధీరుడైన పుత్రుడు మట్టిలో పడియుండుటను చూచి, కర్ణా! నీకును యిట్టియవస్థ వచ్చెనా యని సూర్యుడు కాంతిహీనుడాయెను. అందరును అదేమి సూర్యుడు అటు లున్నా డనుకొనిరి. ఎట్టివారైనను పుత్రశోకముకదా అనిరి. వారొక్క కళ పోయెను. ఇక పుత్రశోకముతో ముఖము చూపరాదని సూర్యుడు బహుదూరము పోయెను. పుత్రుడు పోయెనని స్నానము చేయుటకై పశ్చిమసముద్రములో దిగెను. సూర్యాస్తసమయ కాలములో కర్ణవధ మాయెను. పాండవులు సకల వాద్యఘోషతో స్వామిని స్తుతించుచు అర్జునుని ప్రశంసించుచు గుడారమునకు పోయిరి. దుర్యోధనాదులు యెటుల పోయియుందురు. ఈకర్ణపర్వములో భీష్మద్రోణ పర్వములకంటెను భూభారహరణము మిగుల ఆయెను. కర్ణుడు ప్రయోగించిన నాగా

స్త్రీతు బారినుండి అర్జునుని స్వామి కాపాడెనే యిదియే కాపాడుట. భీష్ముడు పాండవులను చంప వనినవాడు. ద్రోణుడు లోపల విడిచినవాడు. కౌరవుల వారు ప్రీతిగలవారేను. ఈపర్వము దుఃఖకరమైనదని తలపరాదు. దీనిం జదివినను వినినను సర్వశత్రునిర్జయమై పనుల కార్యసిద్ధి యగును.

కర్ణపర్వము ముగిసినది.

---

(66) శల్యపరాక్రమము.

పదునెనిమిదవదినము యుద్ధము.

పదునెనిమిదవనాడు సూర్యోదయ మాయెను. ఒక సేనాపతి ఉండవలయునని దుర్యోధనుడు శల్యుని సేనాపతిగ నేర్పరచెను. శల్యా! నీవు సేనాపతివి కమ్ము! వేరెవరును లేరు పెద్దపెద్దవారు పోయిరని దుర్యోధను డనగా నే నుండనని శల్యు డనెను. నీవు మనఃపూర్వకముగ పనిచేయవలయునని దుర్యోధను డనెను. నాడు ప్రతిజ్ఞ చేసితిని. నీకై నా ప్రాణము నీయవలయునని శల్యుడు సేనాపతిగ నుండుటకు సమ్మతించెను. దుర్యోధనుడు శల్యునికి అభిషేకము చేసెను. ఈశల్యుడు యుద్ధమునకు పోయినయెడల శత్రులు యితనిచేత సంకటపడుదురు. శత్రులకు హృదయశల్యముగ నుండెను. దుర్యోధనుడు అల్పసంతోషి. శల్యుడు సేనాధిపతిగ నుండుటకు సమ్మతింపగనే యిక మనకు తక్కువ ఏమే మనెను. ఇంద్రునితో సమునని తలచెను. సంకుల ద్వంద్వ యుద్ధములు మిగుల ఘోరముగ జరుగుండెను. ఎందువలన అనగా దుర్యోధనుడు మిగుల ఆగ్రహముగ నుండెను. శల్యుడు అనేకశూరులను ధ్వంసము చేయుచుండెను పాండవుల మామయైనను శత్రువుగా యుద్ధము చేసెను. స్వామి చూచి భీమా! చిన్నసంగతి కాదనగా భీముడు బయలుదేరి వచ్చెను. శల్యుడు గదాయుద్ధములో సమర్థుడు. మామా బాణము వేసి చేయు యుద్ధము ఉండనే యున్నది. అదియుంతయును అర్జునునితో చేయవలయును. గద యున్నదే తెండి యని భీము డనెను. శల్యుడును భీముడును వృషభములు గంభీరముగ గర్జించునటుల సింహనాదములు చేసిరి. గదాయుద్ధము చేయుచుండిరి. శల్యుడు మిగుల వేదాంతి. మిగుల ధార్మికుడు. మిగుల బుద్ధిమంతుడు. మనము రజోతమో గుణములలో పోరాదు. సత్వగుణములో పోవలయును. భీముడు అర్జునుడు అటుల సత్వములో నుండరు. వీరిచేత చంపబడిన సాత్వికమరణము కాదు. ధర్మరాజు అజాతశత్రు. అతనిచేత చంపబడుట శ్రేయము అని తలచి, ధర్మపుత్రా! యుద్ధములో శస్త్రముతో శత్రులచేత చంపబడిన శ్రేష్ఠ మని యున్నది. భాగ్యము. నేను వచ్చితిని. దుర్యోధనునికి ప్రతిజ్ఞ చేసినందున యిపుడు మిమ్ము శత్రులుగ భావించితిని అని అడుగగా ధర్మపుత్రుడు భీమా నీవు మామ్మని సైన్యముల

వీడొక్కని శల్యునితో యుద్ధము చేయుటకు వచ్చెను. శల్యుడు భీమునితో యుద్ధము చేయునపుడు రథము దిగి గదతో యుద్ధము చేయవలసియుండెను. ఇపుడు రథములో నుండెను. ధర్మరాజు ప్రాప్తకాలమైనదని శక్త్యాయుధము నెత్తెను. దానిలో నవరత్నములు అలంకారము చేసియుండెను. ధర్మపుత్రుడు దాని త్రిప్పి శల్యునిమీద విడిచెను. శక్తి పోయి మహావీర శూర ధీరుడైన శల్యుని కవచమును చీల్చి రొమ్మును భేదింపగా వజ్రాయుధముచే భేదింపబడిన పర్వతశిఖరము పడునటుల రథములోనుండి కాళులు చేతులు యీడుచుకొని శల్యుడు క్రింద పడెను. ఇంద్రుని వాహనమగు ఐరావతమువంటి నడక గలవాడు క్రింద పడెను. ఇదివరలో ధర్మపుత్రునికి అజాతశత్రువని పేరుండెను. ఆయన ఆపేరును కాపాడుకొనుచుండెను. మామ యగు శల్యునివిషయములో నేడు కొంచెము మార్చుకొనెను. శల్యుడు సామాన్యుడు కాడు. ఎదుటిసైన్యములను అడ్డించును. వారినిమాత్రమే కాదు. దేవతల తలలను అడ్డింపజేయును. అనగా వారు అడింతురు. శల్యుడు పోగనే అతనితమ్ముడగు మద్రరాజుకు కోపము వచ్చెను. వాడు రాగా ధర్మపుత్రుడు సిద్ధముగనే యుండెను. పెద్దమామను పంపితినే ఆయన ఒంటరిగ పోయెను. నీవును ఆయనతోడ పొమ్మని పంపెను. ఆయన త్వరితముగ పోవునని ఒక బాణమును వేయగా అది శల్యునితమ్ముని శిరశ్ఛేదము చేసెను ఇటుల శల్యమరణము మాయెను. మరల యుద్ధము జరుగవలసి యుండెను. అందరును పోయిరి. దుర్యోధనుడు గౌరవము గలవాడు. కావున శకునిని చూచి మామా వారిమామ పోయెను. మామామ పోవలదా. మీ రున్నారే అనగా శకుని యుద్ధమునకు వచ్చెను. శకుని రాగనే జూద మాడిన వీనితో యుద్ధము చేయునని ధర్మపుత్రుడనెను. అర్జునుడు పోవనెను. భీముడు వీని ముఖము చూడననెను. నకులుడు పోననెను. సహదేవుడు పోయెను. శకుని సహదేవుని ప్రతాపమునకు సహింపజాలక పోయెను. శకునికొడుకు ఉలూకుడు వచ్చెను. వాని సహదేవుడు సంహరించెను. శకుని వచ్చెను. యుద్ధము చేయుచుండెను. సహదేవుడు సూర్యోదయమైనటులుండు ఒక బాణము నెత్తి వేయగా అది శకునితలను భేదించి క్రింద త్రోసెను.

శల్యపర్వము ముగిసినది.

---

(67) దుర్యోధన వధము.

దుర్యోధనునికి ద్రోణాచార్యుల వధను జూచి బ్రాహ్మణులను నమ్మరాదని తోచెను. తనకర్మము అనుకొనవలెను. దుర్యోధనుడు అగునది అగుగాక అని రథములో గూర్చుండి వచ్చెను. ఇక సమాప్తి యని దేవతలందరును వచ్చి అంబరవీథిలో నిలిచిరి. ఇంద్రాదులు బ్రహ్మాదులు వచ్చి చేరిరి. దుర్యోధనుడు మిగుల ఆగ్రహము గలవాడై

అర్జునునితోను భీమునితోను యుద్ధము చేయుచుండెను. ఇటుల గొప్పగ యుద్ధము జరుగుచుండగా వారివారి సామర్థ్యమును సంపూర్ణముగ జూపుచుండిరి. దుర్యోధనునికి యుద్ధముచేయుటకు కాలేదు. అతని గుర్రములను ధ్వంసముచేసిరి. రథమును విరుగగొట్టిరి. వారిదెబ్బలకు దుర్యోధనుడు సహింపలేకపోయెను. ఎచటికైనను పరుగెత్తిపోయిన చాలునని తోచెను. అఖండభూమండలాధిపతికి తనగౌరవము తోచక యెచటనైనను దాగిన బాగుగ నుండునని విపరీతసంకటము కలిగెను. పరుగెత్తవలయునని యత్నించెను. పెద్ద పరుగున పోయి యొక పెద్ద మడుగులో మునిగి పాతాళమువరకు బహుదూరము పోయెను. దుర్యోధనునికి జలస్తంభనవిద్య తెలియును. ఆవిద్యచేత జలముచేత బాధింపబడక యుండెను. యుద్ధములో తమ్ములు కొడుకులు సైన్యములు పోయి మిగుల దుర్దశ వచ్చినదని తెలిసికొనెను. ఇదివరకు భయపడలేదు. భయము వచ్చుచుండును. భీష్మద్రోణులు భయమును పొమ్మందురు. అది మనసులో ప్రవేశించకుండును. ఇపుడు వారు లేరుగాన భయము నిర్భయముగ వానిలోపల ప్రవేశించెను. దుర్యోధనునికి ఆయుష్యహోమము చేయవలయునని తోచెను. దానియందు నమ్మకము లేకపోవుటచేత దాగుటయే హోమమని తోచెను. అర్జునుడు కపిధ్వజుడు. దుర్యోధనుని ధ్వజమునకు సర్పము గుఱుతు. దుర్యోధనుడు సమంతపంచకక్షేత్రమున త్వరితమును మడుగులో దిగి బహుదూరము లోపల పోవుట ఏల యనగా పాతాళలోకములో నొక కార్యముండెను. దుర్యోధనుడు తాను ధరించుచుండిన భూభారమును ఆదిశేషునియొద్ద నిచ్చుటకు పోయినటుల పోయి ఆజలములో కూర్చుండి యుండెను. సాధారణస్థలములో నుండునటులుండెను. దుర్యోధనుడు రథము దిగిపోయి జలములో కూర్చుండగా పాండవులు యుద్ధము నిలిపిరి. కృపాచార్యులు అశ్వత్థామ కృతవర్మ దుర్యోధనుని వెతకుచు వచ్చిరి. అచట వేటగాండ్రు ఉండిరి. వారిలో నొకని నడుగగా వాడు సంగతి చెప్పెను. దుర్యోధనా! మేము ముగ్గురము వచ్చినా మనగా దుర్యోధనుడు నీటినుండి వెలుపల వచ్చెను. మేము ముగ్గురమును ఉన్నామని వారు ధైర్యము చెప్పగా మీరు చెప్పుచున్నారు. వచ్చితి నేని భీముడు చంపును అని చెప్పి దుర్యోధనుడు మరల నీటిలో దిగెను. వీరిమాటలను వేటకాండ్రు విని యీసంగతిని పాండవులతో చెప్పినయెడ వారు బహుమానము నిత్తురని చెప్పుటకు సిద్ధులై యుండిరి. ఇంతలో వారు వెతుక నారంభించిరి. ముఖ్యుడైన దుర్యోధనుని చంపినకేగదా రాజ్యములో కూర్చుండవచ్చునని పాండవులు వాని వెతకుచు పోయిరి. పట్టణములలో మడుగులలో అడవులలో గుహలలో కొండలలో దాగియుండును. ఎచ్చట యుండినను వెతకి కొట్టవలయునని వెతకుచు వచ్చిరి. వేటకాండ్రు సంగతి చెప్పుటకు ఎదురుగ పోయిరి. పాండవులు.— ఎవరురా. వేటకాండ్రు.— ఇక్కడ సంచరించువారము. పాం.— ఎచటికి వచ్చితిరి. వే.— మీ రచటికి వచ్చితిరి. ఎవరికో వెతకుచుండుటను [illegible]. పాం.— [illegible]

పోయెను. వెతకుటకు వచ్చితిమి. వే.– అసంగతి చెప్పుటకే వచ్చితిమి. పాం.– మీకేమి తెలియునా. వే.– తెలియును. పెద్దరాజుగా కనుబడుచున్నాడు. నీట మునిగి బహుళ దూరము పోయియున్నాడు. పిమ్మట ముగ్గురు వచ్చి అడిగిరి. చెప్పితిమి అని యిటుల వేటకాండ్రు చెప్పిరి. వేటకాండ్ర దర్శనము అపశకునమని శాస్త్రము. పాండవుల జాతకమునకు వేటకాడు కనుబడ్డిన జయము. పరమశివుడు వేటకాడుగ వచ్చి పాశుపతాస్త్రము నిచ్చెను. పాండవుల విషయములో మాత్రము యిది జయప్రదము. అటుల మరల వేటకాండ్రదర్శన మాయెను. కృపాచార్యుడు అశ్వత్థామ కృతవర్మ పాండవులను చూచి దుర్యోధనా లోపల పోయి దాగుము అని చెప్పి పరుగెత్తి పోయిరి. అచట ఒక పెద్ద మఱ్ఱిచెట్టు ఉండెను. దానిక్రింద వారు కూర్చుండి యేమి చేయుదుము. ఇక యుద్ధము చేయుటకు కాదు. ఎచటికైనను పరుగెత్తి పోదము. ఎచటికి పోవచ్చును. కానిండు. వారు వచ్చి వీరవాదము చేసిన దుర్యోధనుడు ఆగ్రహముచేత వచ్చునేమో. యుద్ధమై జయము కలుగునేమో చూతమని యుండిరి. పాండవులును అనేకరాజులును వచ్చియుండిరి. ఓరీ యుద్ధములో వెనుకకు పోగూడదని యుండగా పరుగెత్తవచ్చునా. ఏలరా ఆ గాంధారికడుపులో పుట్టితివి అని వీరవాదము చేయగా దుర్యోధనుడు భీమాదుల నిందావార్తలు విని విని సహించియుండి తుదకు సహింపలేక పోయెను. వినుచు యిచటనుండి యేమి రణరంగమునకు పోయి నేనును అచటనే చచ్చెదను అని వెలుపల వచ్చెను. ధృతరాష్ట్రమహారాజా! నీకొడుకు యిటుల నిందావార్తలు వినుచు బ్రతికియుండుటకంటెను చచ్చుట మంచిదని వచ్చెనని సంజయుడు చెప్పెను. దుర్యోధనుడు గదతోడ వచ్చి యిక మాటలేటికుడు. వచ్చితిని. బ్రతికినను బ్రతుకకున్నను యుద్ధము చేయుద మని వచ్చితి ననెను. దుర్యోధనుడు జలస్తంభనము చేసియుండినందున తడి వాని అంటలేదు. ముందు రణరంగములో నెటుల ఉండెనో అటులే రక్తములో నుండెను.

భీముడును దుర్యోధనుడును గదాయుద్ధము చేయుచుండిరి. దుర్యోధన భీము లిరువురును నాశిష్యులు. వారు యుద్ధము చేయుటను చూడజాలనని తీర్థయాత్రకు పోయియుండిన బలరాముడు వచ్చి చేరెను. విచారించగా యుద్ధము ముగియలేదు. దుర్యోధనునితో భీముడు యుద్ధము చేయుచున్నా డనిరి. సరి నేను చెప్పిన సకలసంగతులును వచ్చును. శిష్యులు. వారిని చూడవలయును అని బలరాముడు వచ్చెను.

పదునెనిమిదవదినము సాయంకాలయుద్ధము.

పదునెనిమిదవనాటి సాయంకాలము అయిన వచ్చెను. అందరును మర్యాద చేసి కూర్చుండబెట్టిరి. కృష్ణుడును బలరాముడును అందరును చూచుచుండిరి. ఆకాశములో దేవాదులు చూచుచుండిరి. వీరిలో వీడు జయించును. వాడు జయించును అని తోచలేదు. అందరికిని ఆకాశమున నుండినవారికిని అటుల తోచెను. బలరాముడు

చెప్పినదానికి ఒకటికి పదిగ వ్యాఖ్యానము చేసికొని యుద్ధము చేసిరి. బలరామునికి తెలియలేదు. నేను చెప్పినవిద్య మిగుల సార్థక మాయెనని చూచుచుండెను. అన్నా యింతప్రొద్దు పోరుదురా. మీరు కొంతతడవు శ్రమపరిహారము చేసికొనుడని అర్జునుడు చప్పట్లు వేయుచుండెను. కృష్ణుడు వల దనెను. వలదా. ఎంతప్రొద్దు అన్న పోరు నని అర్జును డనెను. వస్త్రాపహరణకాలములో వీడు ద్రౌపదిని తొడలో వచ్చి కూర్చుండు మనెను. ఓరీ నాప్రియను వచ్చి కూర్చుండు మంటివి. నాకు పరమప్రియ గద. అది వచ్చి కూర్చుండుమని భీముడు ప్రతిజ్ఞ చేసెను. దానిని నెరవేర్చు భారము నాది. నీవు అవివేకముగ ప్రతిజ్ఞ చేసితివే. మోసము చేసి చక్రముతో చూపి నీప్రతిజ్ఞను నెరవేర్చి తినే. వీనిప్రతిజ్ఞ అటుల కాదు. వీడు క్రూరుడు. వాని చంపుము. నీవు ఊరకుండుమని కృష్ణు డనెను. పురాణాంతరములో నిటు లున్నది. దుర్యోధనునికి యింక తప్పదని తోచెను. యుద్ధము జరుగుటకుముందు దుర్యోధనుడు స్వామిని తనకు సహాయముగ పిలిచినపుడు నేను కావలయునా. నాపుత్రులు కావలయునా. నేను యుద్ధము చేయను. నాపుత్రులు ఆయుధపాణులై వత్తురని స్వామి చెప్పెను. భూమికి భార మాయెను. వీరందరును పోవలయునని తోచి స్వామి ప్రేరేపించగా దుర్యోధనుడు వారిని కోరు కొనెను. భగవంతునికి పాండవులు దుర్యోధనాదులు అని భేదము లేదు. యుద్ధము చేయను. వచ్చెద ననెనని దుర్యోధనుడు తలచియుండెను. ఇపుడు యెవరును లేరని కృష్ణునియొద్దకు పోయి కృష్ణా! యెటుల బ్రతుకుదునని అడిగెను. భీముడు నిన్ను చంపును. అర్జునుడు రాగా వద్దంటిని. నీతల్లికి నమస్కరింపుము. ఆమె ఆశీర్వదించి స్పృశించినయెడ నీది వజ్రశరీరమగునని కృష్ణుడు చెప్పెను. ఇదిగో వచ్చితినని దుర్యోధనుడు పోయెను. గాంధారి యుండెను. దుర్యోధనుడు తల్లియొద్దకు పోగా కృష్ణుడును అచటికి పోయి నీతల్లిని పాదాదికేశపర్యంతము తాకు మను మనెను. తల్లియే కదా. వివస్త్రుడనై పోయెదనని దుర్యోధను డనగా అటుల కాదు. మల్లులవలె దట్టికట్టుకొనుము అని చెప్పి స్వామి రెండుమెట్లు దిగి అంతర్ధాన మాయెను. దుర్యోధనుడు తల్లిసమీపమునకు పోయి అమ్మా కటిపటి యుద్ధము. పోయెదను. నమస్కార మనెను. నాయనా దగ్గ రమ్మని గాంధారి అతనిదేహమును తడవెను. తల్లియైనను వస్త్రమును విప్పు మనుచో,

దుర్యోధనుడు మరియు వచ్చెను. యుద్ధములో దుర్యోధనుడు భీముడు అతిక్రూ రగ చుట్టివచ్చునపుడు వీడు భీముడు వీడు దుర్యోధనుడు అని తెలియలేదు. బలరాము నికి ప్రత్యక్షకోపముతోయున స్వామికి, పాండవులకు గంధర్వ చారణులకు దేవతలకు తెలియలేదు. భీముడు దుర్యోధనుని తలలోను భుజములలోను మరియు అనేక స్థలము లోను గదతో విశేషముగ కొట్టెను. గాంధారియొక్క కరస్పర్శచేత వజ్రశరీరమై యుండినందున యేమియు కాలేదు. గద పొట్టపోవుచుండెను. భీమునికి యేమియుపాయము తోచక స్వామిని చూచెను. దుర్యోధనునియొక్క తొడలో గాంధారి కరస్పర్శ

కాలేదు. ఆసంగతి స్వామికి తెలిసియుండుటచేత కనుసైగచేత తొడలను చూపెను. భీమకర్ముడను బిరుదు గల భీముడు దుర్యోధనునితొడను గురుతుపెట్టి గదను వేయగా అది వజ్రాయుధమువలె పోయి పడెను. గద పోయి పడగనే వానిరెండుతొడలును పొడిపొడి యాయెను. భగవత్సంకేతముచేత గదచేత వానితొడ షాడ్డి పొడిగ కాగా దుర్యోధనుడు క్రింద పడెను. వాడు గొప్పగ అరచెను. ధృతరాష్ట్రమహారాజా! నీకొడుకుకు యిట్టి అనర్థము వచ్చినది నీవలన కదా. నీదుర్బుద్ధిచేతనే యని సంజయు డనెను. వాడు పెద్దపర్వతము పెద్దవృక్షము పడ్డినటుల పడెను. వానితో చేరినవారు అసురులు అహాహా యనిరి. పాండవులతో చేరిన దేవతలు సంతోషించి పుష్పవృష్టి చేసిరి. భీముని శిరమునను దుర్యోధనుడు వీరస్వర్గమునకు పోవువా డగుటచేత వానితలలోను పూలు పడెను. ఆహాహా మహాశూరుడు. రాజు. ఏదో పాండవులకు యిచ్చియుండరాదా యని అందరును చింతించిరి. ఓరీ ద్రౌపదిని చూచి సభలో యేమి చెప్పితివి. ఇపుడు ద్రౌపది వచ్చి కూర్చుండెనా గద వచ్చెనని భీము డనెను. మరియు చచ్చినవానికి కిరీటమేమని యెడమకాలితో తన్ని, సహాయ మున్నది గెల్తుమని తలచితివా యని కిరీటము లేని శిరస్సును యెడమకాలితో విశేషముగ తన్నెను. భీమా ప్రాణముండువరకు వీరవాదము వైరము ఇపుడు కూడునా. వాడు గొప్పవాడు. దుర్మార్గుడని చంపుట శిక్షే చేసితిని. తప్పున్నదో లేదో నేను సైగచేయకున్న చంపవగునా క్రింద త్రోసి కృష్ణా! నీయనుగ్రహము మనవలదా. చాలును. రమ్మని కృష్ణు డనెను. దుర్యోధనుడు వైరియైనను అందరు దగ్గర చేరి గొప్పవాడని చూచిరి. దుర్యోధనుడు అందరిని చూచెను. మరణసంకటములో కృష్ణుని చూచి కృష్ణా! యిది అధర్మయుద్ధము. వారికి యిటుల చేయుటకు తెలియదు. నీవు మోసగాడవు. భీష్మాచార్యులను చంపవగునా. శిఖండిని ఆయనకు యెదురుగ నిలిపితివి. అశ్వత్థామను చంపకయే అబద్ధ మాడించి ద్రోణాచార్యులను శస్త్రము క్రిందపెట్టునటుల చేసితివి. భగవద్గీత 4 అధ్యా॥ 8 శ్లో॥ అటుల గాక అధర్మస్థాపనము చేసితివి. చక్రముతో సూర్యుని కప్పిపెట్టి జయద్రథుని చంపించితివి. లేకున్న వాని చంప నీతరమా. నాగాస్త్రము రాగా రథచక్రమును అణచి దాని వ్యర్థము చేసితివి. కర్ణుడు రథమును లేవనెత్తుకొనుచు నిదానింపు మనగా ఇదియె సమయము బాణములు వేయుమంటివి కదా. సత్యకామః సత్యసంకల్పః అని నిన్ను ఉపనిషత్తులు కొనియాడుచుండగా నీవు యిటుల టక్కులు చేయుట ధర్మమా అని దుర్యోధను డనెను. నీవు చెప్పినది నిజమే. అయోగ్యునివిషయములో ధర్మాధర్మములు పనికిరావని శాస్త్రము. నీవు పరమ అయోగ్యుడవు. నీవిషయములో యేమియును చూడనక్కరలేదని కృష్ణు డనెను. నే నేమి చేసితినని దుర్యోధను డడిగెను.

అభిమన్యుడు చిన్నవాడు. వానికి సహాయముగ పోయినవారిని వ్యూహములోకి విడిచి వానితో ఒక్కొకడు యుద్ధము చేసియుండవలెను. అందరు చేరి [illegible]

చంపితిరే. అట్టి మహాపాపులను రేమైనను చేయవచ్చునని నేనే తెగించి యిన్ని కార్యములు చేసితినని స్వామి వానితో చెప్పి వీడు మహాపాపి ఇంకను అల్లాడి చావవలయును. వానితో చేరినవారు రేడ్వవలయును. మీ కేమి పని యని పాండవులను పిలుచుకొని స్వామి గుడారమునకు పోయెను.

స్వామియు అర్జునుడును రథము దిగిరి. ఇంతవరకు కృష్ణమూర్తి యేరథములో గూర్చుండి సారథ్యము చేసెనో అర్జునుడు యుద్ధము చేసెనో ఆ రథము వీరి దిగగానే భగ్గుమని మండిపోయెను. కవి యిటు లనిరి. పాండవులు దుర్యోధనసంహారము చేసి జయసూచకమైన శంఖధ్వని చేయుచు పోవుట సుబ్రహ్మణ్యస్వామి అసురసైన్యమును చంపి ఆరు ముఖములతో శంఖధ్వని చేసి పోయినటు లుండెను. పాండవులును భగవానుడును చేరగా ఆరు ముఖము లాయెను. కృష్ణార్జునులు దిగగనే రథము మండుటను జూచి అది యేమి? కృష్ణా! మనము సురక్షితులమై వచ్చితిమి. రథ మేల మండెనని అర్జును డడిగెను. ఈ యెనుబది పక్క యుద్ధము చేసిన శూరులకు యెన్ని రథము లాయెను. (ఇది భగవద్గీత 1 అధ్యా॥ 15 శ్లోకములో తెలుపబడిన రథమే కద.) నాటిమొదలు వేరు రథము గుర్రములు సారథి మారెనా. వారందరికంటెను నీవు శూరుడవని తలచితివి. భీష్మ ద్రోణ కర్ణులకు యెన్ని రథము లాయెను. భీష్మద్రోణులు వేసిన బాణములచే యీ రథము అపుడే దగ్ధ మాయెను. నే నుండుటచేత అది అపుడు కాలలేదు అని స్వామి చెప్పెను. ధర్మపుత్రుడు కృష్ణుని ఆలింగనము చేసికొని హా యని యేడ్చెను. ఆ మహాపాపి మిమ్ము వనవాసమునకు పంపెను. వాడు చావగా సంతోషపడవలయునా. దుఃఖపడవలయునా యని కృష్ణు డనెను. కృష్ణా! అందుకు కాదు. గాంధారి మహాపతివ్రత. వీడు పోయెనని విని నాపుత్రుని సంహారము చేసిన వీరు పోవలయునని మేము భస్మ మగుదుము. నీవు పోయి సమాధానము చేయవలయును. ముందుగ పొమ్ము. పరుగెత్తుము. పిమ్మట సంతోషింపుదము అని ధర్మపుత్రు డనెను. స్వామి పోయి గాంధారికి నమస్కరించెను. ఎవరని ఆమె యడుగగా కృష్ణుడనని స్వామి చెప్పెను. సంగతి యేమని ఆమె యడుగగా నీ నూర్గురు పుత్రులు పోయిరి. వారికి బదులు పాండవుల నేవురిని పుత్రులుగ నుంచుకొనుము. వారిని పాండవులు చంపిరి. నేనును సహాయముగ నుండి కొన్ని కార్యములు చేసితిని. నీవు మన్నించితి ననిన లేచెదను అని స్వామి చెప్పెను. పాండవులను పుత్రులనుగ భావించితినని గాంధారి చెప్పగా స్వామి లేచెను. కృష్ణా! ముసలితనములో కాపాడుటకు బిడ్డ లుండవలయును. వేదవ్యాసుడు నూర్గురిని యేర్పరచెను. అందరు పోయిరి. ఒక కూతురు. అల్లుడు పోయెను. కన్నులు లేని మాకు నీవును పాండవులును గతి. మమ్ము తలిదండ్రులని తలచి కాపాడవలయునని పాండవులతో చెప్పవలయును అని చెప్పి గాంధారి వస్త్రమును ముఖముపై వేసికొని హా యని యేడ్చెను. నీకు చెప్పవలయునా. క్షత్రియ స్త్రీవి. నీకు తె

గియుదా. పుత్రశోకము పీడించుటకుముందే సమాధానము చేయుటకు వచ్చితిని. మీ కేమి తక్కువ. పుత్రస్థానములో మే మున్నామని కృష్ణమూర్తి చెప్పెను. ఆమెకు పట్టలేదు. వేదవ్యాసుని రప్పించి చెప్పించెను. కృష్ణా' అభయప్రదాన మిచ్చిగి మామ గారిని రప్పించి సమాధానము చేయు మనుచున్నావే. యుద్ధమే లేకుండునటుల చేసి యుండరాదా యని గాంధారి అడిగెను. పాండవులు శూరులు. వారికి భగవద్భక్తి యున్నది. అందరిని చంపుదురు. నీ కుమారునికి చెప్పుము, అని నేను నీ భర్తతో చెప్పితిని. వానికి అన్నియును ఉన్నవి. రెండు లేవు. తనకు బుద్ధి లేదు. ఒకరు చెప్పిన వినడు. నీవు చెప్పి చూడు మనెను. సామ దాన భేద దండోపాయములు చేసి చూచితిని. ఎటు లనగా యుద్ధము వలదని మంచి మాటలు చెప్పితిని. పాండవులకై ఐదు గ్రామము లడిగితిని. భీష్మద్రోణులచేత చెప్పించితిని. కొట్టుదునని భయపెట్టితిని. విశ్వరూపము చూపితిని. నే నేమి భృత్యుడనా. దూతనా. నేనే దూతగ వచ్చితిని. నీ భర్తను నీబిడ్డను సరిపడున దలచి అటుల చేసితిని. అపుడు వా డేమనె ననగా, కర్ణా' వీడు పాండవులతో సంధి కుదుర్చుటకు వచ్చెను. వీడు ఆవులను మేపువాడు. మేము శూరులము. క్షత్రియులము. వీని కేమి యీపని అని చేయి తట్టుచు చూచుచుండెను. వాడు సంధికి ఒప్పునేమో యని దుశ్శాసనుడు వచ్చి, అన్నా! సమ్మతింపకు మనెను ఐదు గ్రామము లిచ్చునని శకుని మరియొక చెవిలో ఊదెను. అహితులు పోయిరి. హితము చెప్పిన నేను ఉన్నాను. వాడు పాపి. పాండవులకును నాకును వానిగుణము సరి పడలేదు. అంతమాత్రమే కాదు. వానిగుణము వానితండ్రికిని పట్టలేదని కృష్ణమూర్తి చెప్పెను. ఔను అతనిపై కోపించుచుండెనని గాంధారి యనెను. అంతే కాదు. విశ్వరూపము చూచుటకై నీభర్తకు కన్ను లిచ్చి అటులే ఉండనిచ్చెద నంటిని. కృష్ణా! వల దనెను. ఏల యని అడిగితిని. పుట్టినదిమొదలు యీ పాపికొడుకును చూడలేదు. ఇక చూడవలసియుండును. తల్లిదోషమువలన కన్నులు పోయినవని ఆమెను దూషించు చుంటిని. వీడు పుట్టగనే ఆమెను స్తుతించుచుంటిని. కృష్ణా! నిన్ను చూచిన కన్నులతో యీపాపిని చూడను. కన్నులు వల దనెను. వానిగుణము నీకు సరిపడెనా. బంధువులకు సరిపడెనా. నన్ను వల దనెను గాన యిక పాండవులను పుత్రులుగ తలప వలయును అని కృష్ణమూర్తి గాంధారికి నమస్కరించి వేడుకొనెను. వేదవ్యాసుడు సమాధానము చెప్పుటకు వచ్చియుండెను. ఇరువురును చేరి ఆమెను సమాధానపరచిరి.

కృష్ణమూర్తి అచటినుండి శీఘ్రముగ వచ్చి బావా వచ్చితి ననెను. సంగతి యేమని ధర్మపుత్రు డనగా మీ రేమి చెప్పితిరో అటులే జరిగినది. మిమ్ము గాంధారి పుత్రులుగ భావించునటుల చేసితినని కృష్ణమూర్తి చెప్పెను.

పదునెనిమిది దినములు యుద్ధము చేసితిమి. ఎవరెవరినో చంపితి మేమి. ముఖ్యుడైనవాని చంపితిమి అని పాండవులు జయభేరి వేయుచు కృష్ణునిగూడ పోయిరి.

దుర్యోధనుడు మట్టిలో పడి అల్లాడుచుండెను. పరమదుష్టుడు. సంకటపడవలదా. వాడు తత్తరించుచుండు స్థితిలో అశ్వత్థామయు, కృపాచార్యులును కృతవర్మయు వచ్చిరి. దుర్యోధనుడు వారిని పిలిచి మీ రంతో సహాయము చేసితిరి. భగవత్సంకల్పము. ప్రయోజనపడలేదు. నేడు నేను పోయెదను. మీ రున్నారు కదా. నే నుండినప్పుడు చేసిన సహాయము గొప్ప కాదు. ఇకమీదు చేయవలయును అనెను. అనుమతి నిచ్చిన యెడ పంచపాండవులను వారితో చేరినవారిని చంపెదనని అశ్వత్థామ అనెను. కృపాచార్యా! అశ్వత్థామ నేడు గొప్పకార్యము చేయుటకు సమ్మతించెను. అభిషేకము చేయుడని దుర్యోధను డనగా కృపాచార్యుడు అతనికి అభిషేకము చేసెను. వారిని చంపినయెడ నాకు సంతోషమే. ఐతే నేను పోతిని. వారు పోయిరి. మా స్త్రీల యెడ అనుగ్రహము చేసి సంతతి కలిగించవలయును అని దుర్యోధనుడు చెప్పెను. అటులే చేసెద నని అశ్వత్థామ సమ్మతించెను. అతడు సింహధ్వని చేయుచు కృపాచార్యులను కృతవర్మను పిలుచుకొని పోయెను.

శల్యపర్వము ముగిసినది.

---

(68) సౌప్తిక ఉపాఖ్యానము.

అశ్వత్థామ కృపాచార్యులు కృతవర్మ ఒక మఱ్ఱిచెట్టుయొద్దకు పోయి దాని క్రింద రాత్రి పరుండిరి. ఇరువురు నిద్రించిరి. అశ్వత్థామకు కార్య మున్నది. కార్యము ముగియవలయునే యని యోచించుచుండెను. ఆ పెద్దచెట్టు శాఖలలో లక్ష కాకులు కూర్చుండి నిద్రించుచుండెను. ఒక గుడ్లగూబ యిన్ని కాకులను చంపెను. అశ్వత్థామ యీదృష్టాంతముచేత నే నొకడను యిందరిని చంపవలయునని తలచి కృపాచార్య కృతవర్మల నుద్బోధించి, వారి నిపుడు చంపవలయును. గుడారమునకు రండి అనెను. పాండవులు సేనలు రాజులు ఉపపాండవులు అందరును యుద్ధము లేదని కవచములు తీసి నిద్రించుచుండిరి. స్వామి సర్వాంతర్యామి. వారు వచ్చెదరని తలచి పాండవులారా నేడు జనసంఘ మగుటచేత గాలి లేకున్నది. మీ రేవురును రండి యని పిలుచుకొనిపోయి సంచరించుచుండెను. వారు గుడారము ద్వారములో నిలిచిరి. అచట పెద్దభూత మొకటి నోరు తెరచుకొని నిలిచియుండెను. గుడారములో నుండువారిని కాపాడుటకై పాండవులు దానిని యేర్పాటు చేసి పోయిరి. ఆ భూతము సూర్యచంద్రుల తేజస్సును తగ్గించునట్టి గొప్పతేజస్సు కలిగియుండెను. అశ్వత్థామ కోపము దగుటచేత శస్త్రాస్త్రములు ప్రయోగించెను. ఆభూతము వాని మ్రింగెను. ఇది భూతము కాదు. పరమశివుడు అని తలచి అశ్వత్థామ ప్రపత్తి చేసెను. అనేక వేద ఉపనిషత్తులను పఠించి స్తుతించి అట్టి పరమశివుని శరణుచొచ్చితిని. నాకు కొంగుబాటు

త్రోవ కావలయును అని ధ్యానము చేయగా భూతము అగుపడక పోయెను. అతడు లోపల పోయి చూడగా స్వర్ణమయ అగ్నిగుండము లగుపడెను. దానిలోనుండి లక్ష భూతములు బయలుదేరెను. విశ్వము భయపడును. అన్నిభూతములు అశ్వత్థామను ఉగ్రించి పైకి రాగా అశ్వత్థామ చూచెను. ఇక కాదని తలచి, పరమశివా! నావలన కాదు. ప్రతిజ్ఞ చేసి చంపకయే పోను. వానిముఖము చూడను. ఈ అగ్నిలో పడెదను. నన్ను నీకు బలిగ నిచ్చెదను అని అగ్నిలో పడపోయెను. అశ్వత్థామాచార్యా! మీ రెవరు. ఎవరి యవతారము. కొంచెము యోచింపుడు. పరమశివావతారము. తెలిసెనా. సమయము వచ్చినపుడు నిప్పులో పడి నన్ను చేరవచ్చును. ఇపుడు లోపల పోవచ్చునని పరమశివు డనెను. అందరిని చంపవలయునే వారు లేచిన నెటులని అశ్వత్థామ అడుగగా నేను నాతేజస్సును యిచ్చితిని అని ఖడ్గ మిచ్చి పొమ్మనిరి. అశ్వత్థామ ధనుస్సుయొక్క కొనతో ఉండువారిలో గొప్పవాడగు ధృష్టద్యుమ్నుని ఛేదించి చంపెను. వాని చెలియలి బిడ్డలను యేవురిని అనగా ద్రౌపదేయులను చంపెను. మరియు గుడారములో నుండువారి నందరిని నాశ మొనర్చెను. భగవత్సంకల్పము చేతను శివుని అనుగ్రహముచేతను అతడు ఒకడు యిన్ని కార్యములు చేసెను. పక్షులు నిండియుండిన తటాకమును మదించిన యేనుగు ప్రవేశించి యెటుల నాశము చేయునో అటుల చేసెను. ఈసంతోషమును దుర్యోధనుడు ప్రాణము విడుచులోపల వానికి చెప్పవలయునని అతడు బయలుదేరెను. కృపాచార్యులును కృతవర్మయు బయటనుండిరి. వారు అతనికి తోడుగ వచ్చిరి. ముగ్గురును పోయిరి. త్వరితమను యేటిగట్టులో వాడు పడియుండెను. వానితో జరిగిన సంగతి నంతయును చెప్పెను. మీకు నామీద యింత ప్రీతియున్నదని దుర్యోధనుడు ఆలింగనము చేసికొనెను. దుర్యోధనుడు స్తుతించుటకై ఆచార్యా మీరే నాకు ప్రాణ మనెను. వానిపంచప్రాణములకు కోపము వచ్చి వెంటనే లేచి పోయెను. అనగా దుర్యోధనుడు ప్రాణము విడిచెను. ధృతరాష్ట్రుడు శూరుడైన తనపుత్రుడు పోవుట విని మూర్ఛనొందెను సంజయుడు సమాధానము చెప్పెను. స్వామి పంచపాండవులతోడ చెట్టుక్రింద ఆరాత్రి నిద్రించెను. శ్రీరామచంద్రప్రభువు జనస్థానమువారికి సంగతి చెప్పుటకై అకంపనుని నొకనివిడిచిపెట్టెను. అటుల అశ్వత్థామ ధృష్టద్యుమ్నునియొక్క సారథిని చంపక నిలిపియుండెను. వాడు పోయిపాండవులతో సంగతి చెప్పెను. ఏమి కృష్ణా! యేమో చెప్పుచున్నాడే. ఏమి యన్యాయమని పాండవు లనగా, అన్యాయమే యని కృష్ణు డనెను. మేమును పరుండియుండిన చంపియుందురుకదా. నీవు పిలిచితివని పాండవు లనగా నేను తెలిసి పిలువలేదు. భగవత్సంకల్పమని కృష్ణు డనెను. కృష్ణా పోయి చూతమా యని పాండవు లనగా పోదమని స్వామి దుఃఖముతో అనెను. వారు పోయి చూడగా శస్త్రాస్త్రములతో అవయవములు ఛేదింపబడి యుండెను. కృష్ణా! పదునెనిమిది దినములు యుద్ధములో నీవు

కాపాడితివి. గొప్పగొప్పవారు పోయిరి. యుద్ధము లేని సంధిలో నిటుల జరుగవచ్చునా యని పాండవు లనిరి. ఔను. అతడు కనుబడిన కదా యని స్వామి అనెను. ధర్మపుత్రుడు ఆచిత్రవధను చూచి సిగ్గు విడిచి తనగౌరవమును పాటింపక నోరుతెరచి హా యని యేడ్చెను. తోడ వచ్చినవా రందరును మూర్ఛనొందిరి. ఓరీ ద్రౌపదిని రమ్మనుము ఈ వధను చూడనిమ్ము అని స్వామి చెప్పి పంపెను. ద్రౌపది వచ్చి చూచి సాయంకాలమువరకు జయశబ్దము విని ఒకరాత్రిలో యిటు లగునా. యుద్ధములో పరాజయ ముండును. ఇక యుద్ధము ఉండదని నమ్మకతో నిరాయుధులై నిద్రించు చుండగా ఆచార్యపుత్రు డిటుల చేసెనా. మీ రేవురును యెటుల సహించెదరు అని ఆమె మూర్ఛనొంది క్రిందపడెను. అమ్మా లెమ్మని కృష్ణు డనగా నేను లేవనని ద్రౌపది అనెను. ఏమి చేసిన లేచెదవని కృష్ణు డనగా ఇటుల అన్యాయముగ నాతమ్ముని నా బిడ్డలను చంపినవాని తెచ్చి నాయెదుట చంపవలయునని ద్రౌపది అనెను. ఏమి భీమా నీసొమ్ము లకుంగలేదు. ఈకార్యమును చేసెదరా యని కృష్ణు డనెను. వారికి ఉ[illegible]చెను. కృష్ణునికొరకు ఊరకుండిరి. స్వామి చెప్పగా వారు సమ్మతించిరి. భీముడు పోయెను. అర్జునుడు సహాయముగ పోయెను. నకులుడు సారథ్యము చేసెను. స్వామియు అశేషులును వారవెంట పోయిరి. భీముడు ధనుసునెత్తి బాణమును సంధించి టంకారము చేసి నకులా పెండ్లిలో నడుచునటుల నడువకుము. త్వరపడుము అనెను. ఆతని పట్టుటకై వెరగగ పోయిరి. అతడు వేదవ్యాసుని ఆశ్రమమునకు పోయి పరమయోగ్యునివలె తపస్సాచరించుచుండెను. భీమునికి వేదవ్యాసు డున్నాడని భయమా. పుంఖానుపుంఖముగ శస్త్రాస్త్రములు ప్రయోగించెను. అశ్వత్థామ ఒక దగుటచేత యిదివరకు చేసిన తపసుతోడ చేర్చి ఒక అస్త్రమును వేయదలచెను. ఈభూమిలో పాండవశేషము లేక పోవలయునని అభిమంత్రించి బ్రహ్మశిరోస్త్రమును వేసెను. అది భగీలని అంటుకొనెను. సామాన్యమైన నిప్పు కాదు. కాలాంతకయమునివలె నుండెను. అర్జునా! వాడు పెద్ద అస్త్రమును వేసెను. భీమునివలన కానేరదు. నీవు ఒక అస్త్రమును వేయుమని కృష్ణు డనగా అర్జునుడును ఒక బ్రహ్మశిరస్సును వేసెను. రెండు బ్రహ్మశిరోస్త్రములును సంధించెను. విడువలేదు. త్రైలోక్యములు నశించును. ఉపసంహారము చేయుడని వేదవ్యాసాదు లనిరి. అర్జునుడు తాను వేసిన అస్త్రమును ఉపసంహారము చేసెను. అశ్వత్థామకు దాని ఉపసంహారము చేయుటకు తెలియలేదు. అయనకు ఆసంగతి తండ్రి చెప్పలేదు. అర్జునా ఉపసంహారము చేయుమని స్వామి అనగా చేసితినని అర్జును డనెను. పోలేదే యని స్వామి అనగా అయనవదని అర్జునుడు చెప్పెను. అశ్వత్థామా తీయు మనగా నాచేతకాదే యనెను. బ్రహ్మచర్యము గలవాడు అయస్త్రమును తీయవలయును. అర్జునా తీయుము. నీవు బ్రహ్మచారివని స్వామి అనెను. కృష్ణా నీచెలియలి నిచ్చితివే యని అర్జును డనగా పరస్త్రీని తలపరాదు. ఉచితకాలములో స్థలములో

అనిషిద్ధమైన భార్యాసుఖము ననుభవించవలయును. నిషిద్ధకాలములో స్థలములో కూడదు. అటుల వర్తించునట్టి బ్రహ్మచారివి నీవు. ఆ స్త్రమును తీయుము. అతడు బ్రహ్మచారి కాడు. ఉపసంహారము చేయుటకు కాలేదని స్వామి అనెను. ఏమీ నేను బ్రహ్మచారిని కానా అని అతడు అనెను. నీ బ్రహ్మచర్యము పోయెను. నీవు బ్రహ్మచారివిగ నుండవనితే నీతండ్రి నీకు బ్రహ్మశిరస్సుయొక్క ఉపసంహారమును చెప్పలేదు అని కృష్ణుడనెను. ఎటుల పోయినని అతడు అనెను. దుర్యోధనాదుల భార్యలు నూర్గురికి సంతతిని అనుగ్రహించెదనని వారితో చెప్పితివే. ఏమిరా యిటు అనవచ్చునా అనవలెనా. కావున నీ బ్రహ్మచర్యము పోయెనని స్వామి అనెను. నారదాదులు చెప్పగా అర్జునుడు ఉపసంహారము చేసెను. అశ్వత్థామ.— మరియొకసారి అస్త్రమును వేసెదను. కృష్ణుడు.— ఎచ్చట. అ.— నీవు ఉండుటచేత వీరిని రేపురిని చంపుటకు కాదు. వీరిసంతతి లేకుండునటుల చేసెదను. కృ.— ఎచట. అ.— అభిమన్యుడు పోయెను. వానిభార్య ఉత్తర గర్భిణియై యున్నది. వాడు పుట్టినయెడల వీరికులము యేర్పడును. అచట గర్భములో వేసెదను. కృ.— అందుకే అడుగుచున్నాను. అ.— ఎందుకు. కృ.— కాపాడుటకు. అ.— కాపాడెదవా. కృ.— నీవు వేసెదవా. వేయుము చూతము. అ.— కాపాడుము చూతము అని అశ్వత్థామ అనగా స్వామి ఒకరూపముతో చక్రముతో ఉత్తరగర్భములో ప్రవేశించెను. అశ్వత్థామ బాణమును వేసెను. స్వామి చక్రమును అడ్డము పెట్టెను. ఆ స్త్రమును స్వామియును (లైట్ హౌస్ వలె) గిరగిర చుట్టుచు వచ్చిరి. బాణమును వేసితినని అశ్వత్థామ అనగా కాపాడితినని స్వామి అనెను. నేను కాపాడెద ననగా నాతో పోటియా యని స్వామికి కోపము వచ్చెను. అశ్వత్థామా నీవు పుట్టినపుడు తోడబుట్టిన శిరోమణిని యెత్తుకొనెదనని భీమా యెత్తుమనెను. భీముడు యెత్తగా అతనితలలో గుంట పడెను. అశ్వత్థామా! శాప మిచ్చుచున్నాను. నాతో పోటియా. నీపుండు అరరాదు. రక్తము చీము కారుచుండును. బహుదూరము దుర్గంధము కలుగును. ఒకడును దగ్గర చేరరాడు. నీవు ఒకడుగనే అల్లాడవలయును అని స్వామి శాప మిచ్చెను. ఎట్టివాడైనను భగవద్భక్తి లేకున్న నశించును. పాండవులు స్వామిని విడువలేదు. కాపాడబడిరి. అశ్వత్థామ సిగ్గుచేత తలయెత్తక పాండవులు చూచుచుండ నవ్వుచుండ తల వంచెను. ద్రౌపదిముందు చంపవలయునని దా ప్రతిజ్ఞ. కావున అతని తెచ్చిరి. యాగపశువును స్నానము చేయించి యాగమునకు తెచ్చి హే పశుపతే అనుమతి నీయవలయును. దీని వపను మీరును దేవతలును భుజింపవలయును అందురు. అశ్వత్థామను అటుల తేగా ద్రౌపది తెచ్చిరి. చూడుము, ఇపుడు చంపబోవుచున్నారని కృష్ణుడనెను. స్వామి పైకి యిటుల చెప్పి మనసును తిప్పెను. నేను మహాపాపము చేసి పుత్రశోకముచేత అల్లాడుచున్నాను. ఆచార్యపత్ని కృపియును పుత్రశోకముచేత అల్లాడును. వలదు. ఏమో దుఃఖముచేత నశించి

వని ద్రౌపది అనెను. ఆమెకొరకే కథ యిటుల చేసిరి. కావున పాండవులు స్వామిని చూచిరి. ఆకుర్రాని మాటప్రకారమా. ఎంతవరకు వినవలయునో అంతవరకు వినవలయును. చంపుమని స్వామి అనెను. కృష్ణా! కాపాడుమని పాంచాలి హా యని యేడ్చెను. పెద్దలకు సొత్తు గ్రహించి దూషించి తరిమినయెడల చంపినటులే యని స్వామి చెప్పగా సరియని అతనిశిరోమణిని తీసికొని తరిమి వేసిరి. పాంచాలి యని మణి నిచ్చిరి. రేపు పట్టాభిషేక మగునని పట్టాభిషేకమునకై ఆమె కీయగా నాకు తగునా యని ధర్మపుత్రుని కిచ్చెను. ఈ దుఃఖములోనా మణిని తీసికొనవలయును అని ధర్మపుత్రుడు తలచెను. పాంచాలి నిర్బంధించగా ధర్మపుత్రుడు అశ జెంది తీసికొనలేదు. గురుపుత్రుడు ధరించినదని గ్రహించెను.

సౌప్తికపర్వము ముగిసెను.

స్త్రీ పర్వము.

ధృతరాష్ట్రుడు దుర్యోధనాదుల మరణమును విని కృష్ణుడు మనవారిని చంపుటకే పుట్టెనా అనెను. ఔను. చెప్పితినే. పరిత్రాణాయ సాధూనాం అని యుండలేదా అని సంజయుడు సమాధానము చేసెను. సరపడలేదు. విదురుడు చెప్పెను. వేదవ్యాసుడు చెప్పెను. వినలేదు. పుత్రశోకము హెచ్చినది. నిప్పువలె యున్న'దనెను. ప్రజ్ఞ యనెడు జలములో అణచుము. పెద్దలవలన వినియున్నావు కదా. నీయొద్ద నుండు వివేకమను జలముతో పుత్రశోకమను అగ్నిని ఆర్పుమని వేదవ్యాసుడు చెప్పెను. సంజయా! వారందరు స్వర్గలోకమునకు పోయిరి. వారిశరీరము లున్నవి. రణరంగములో చూతమని ధృతరాష్ట్రుడు గాంధారిని నూర్గురు పుత్రుల భార్యలను పిలుచుకొని పోయెను. అందరు స్త్రీలును వెంట్రుకలు విప్పి చూచువారికి వినువారికి మనఃక్లేశము కలుగునటుల వ్యాపారములచేత దుఃఖము చూపుచు రణరంగమునకు పోయిరి. మార్గమధ్యములో అశ్వత్థామయును కృపాచార్యులును కృతవర్మయు మాటలాడుచుండిరి. అశ్వత్థామా నీగతి యిటు లాయెనా. ఈ దుర్గంధము యెపుడును పోదటనే. అటుల శపించెనే యని అనగా యేమి చేయవచ్చు ననెను. మీరు చేరి నాకొడుకులను యమపురికి పంపితిరా యని ధృతరాష్ట్రు డనగా మే మెంతో కష్టపడితిమి. స్వర్గమునకు పోయిరి దుఃఖింపకుమని వా రనిరి. కృతవర్మ ద్వారకకును అశ్వత్థామ వ్యాసాశ్రమమునకును కృపాచార్యులు హస్తినాపురమునకును పోయిరి. ధృతరాష్ట్రుడు రణరంగములో పడియున్న ఒక్కొకని చూచి దుఃఖించుచుండెను. స్త్రీలు ఆయాచేతులు కాళ్ళు తలలు వెతకి చేర్చిపెట్టి నాభర్త నాతండ్రి నాసోదరుడు అని దుఃఖించిరి. ధృతరాష్ట్రుడు స్త్రీలతోడ వచ్చి ఒక్కొకరిని తాకి దుఃఖించుటయు స్త్రీలు చేర్చి యేడ్చుటయు ధర్మపుత్రుడు

చూచెను. వ్యాకులకరముగ నుండెను ఒకపుత్రుడు పోయిన సేదుఃఖము. నూర్గురు పోయిరి భస్మ మగుదుమని తలచి ధర్మపుత్రుడు కృష్ణా దగ్గర యుండుమనెను. వేదవ్యాసుడును వచ్చి నిలిచెను. ధృతరాష్ట్రుని కోపదృష్టిచేత కాల్చుకుందు రటంచు కృష్ణమూర్తి యావ్యాసులును ఉండిరి. ధృతరాష్ట్రు) వత్తు ధర్మపుత్రా! దగ్గరకురమ్ము అని సద్భావముతో పిలిచి ఏ పేమి నెరుగుదువు. మంచివాడవు. నీకు యిష్ట ముండదు. వారియిష్టముమీద చేసితివి అని, భీమా! అనెను. ధృతరాష్ట్రునికి భీమునిమీద మిక్కిలి చెడు తలపు ఉన్నదని స్వామికి తెలిసి అతనికి గల పదివేల ఏనుగుల బలమును పెట్టి ఆలింగనము చేసిన యెడల భీముడు పొడిపొడి యగునని, భీమా! రమ్ము. ఆశీర్వదింపబోవుచున్నాడని తలచితివా అని త్రోసి యినుముతో చేసిన భీముని ప్రతిబింబమును యెదుట నుంచెను. ధృతరాష్ట్రుడు ఆ యినుపభీముని భీముడని తలచి యెంత ఆగ్రహ ముండెనో అంతయును పెట్టి కట్టుకొనగా అది పొడిపొడి యాయెను. ఇక ఆశీర్వదింపవలసినదే. ఆగ్రహ మంతయును బొమ్మమీద పోయెను. స్వామి కన్నులు మరపెను. మరియొక ఆపద వచ్చెను. పోయెద నని వేదవ్యాసు డనెను. గాంధారి చేత జలము నుంచుకొని ధర్మపుత్రుని నశింపవలయునని శాప మీయబోవుచుండెను. వేదవ్యాసుడు ఆమెయొద్దకు పోయి, గాంధారీ! ఒకమాదిరిగ నున్నావు. జపము చేయుచున్నావా అనెను. జపమా. పాండవులను ధ్వంసము చేసెదనని గాంధారి అనెను. పరమ పతివ్రతవు. నీ భర్తకు కన్నులు లేవని నీవును కన్నులు మూసితివే. నీకు కోపము రావచ్చునా యని వ్యాసు డనెను. బిడ్డలు లేరే యని గాంధారి అనగా లేరా ఏవు రున్నారే దుర్యోధనాదులను కొడుకులనుకొంటివా. పాండవులును అటులే యున్నారే యని వేదవ్యాసు డనెను. రణరంగములోకి పోయి ఆ హింసను చూడగలయునని గాంధారి కోరగా చూడవలయునా యని వేదవ్యాసు [illegible] మరల యెప్పుడు చూతునని గాంధారి అనెను. వేదవ్యాసుడామెకు దృష్టి [illegible] ంధారి గ్రుడ్డిది కాదే. దృష్టి నిచ్చు టేమగా కన్నులు కట్టుకొని యుండ[illegible] డే తెలియునటుల చేసెను. అస్తిమాంసములు కుక్కలు గ్రద్దలు పిశాచములు అన్నిటిని గాంధారి చూచెను. భగవంతు డిచ్చిన కన్నులచేత భగవంతుడే వీడు వీడని చూపుచు వచ్చెను. వీడే దుర్యోధను డనగా యేడ్చుచు వచ్చిన గాంధారి క్రింద పడెను. వివేకముచేత ఆ దుఃఖమును మరపుచు వచ్చెను. దుర్యోధను డనగా క్రింద పడి లేచి, కృష్ణా మిక్కిలి దుఃఖమురా అనెను. కొడుకులు అల్లుడును పోగా దుఃఖ ముండదా యని కృష్ణు డనెను. కృష్ణా యెటుల నాకొడుకులు పోయి నా కోడండ్రు తలలు విరియపోసికొని యేడ్చుచున్నారో అటుల మీరు పోయి మీవారందరును యేడ్వవలయునని గాంధారి అనెను. స్వామి నమస్కరించెను. ఏమిరా! నమస్కరించెదవని గాంధారి అడిగెను. అవతరించితిని. వచ్చిన కార్యము లాయెను. పోవలయునని తలచితిని. నావారిని యితరులు చంపలేరే. నేనెటుల సంహారము చేయుదు

వని యుంటిని. శాప మిచ్చితిరే. వారు పోయి వావంశస్థులు యేడ్వవలయు ననిరయే వారభిప్రాయమని స్వామి అనెను. అనాథప్రేతములు కావు. అంతయును చేర్చి సంస్కారములు చేయవలవా యని ధర్మపుత్రునితో స్వామి చెప్పెను. ఎవరెవరియొద్ద నెవరెవరికి చేయవలయునో వారియొద్ద చేయించి తర్పణములకై గంగకుపోయిరి. అందరికి తర్పణములిచ్చు ప్రకరణములో కుంతి ధర్మపుత్రునుద్దేశించి, ధర్మపుత్రా కర్ణునికియిమ్ము. నేను పోయి చెప్పియును కృష్ణుడు చెప్పియును వినలేదు. దుర్యోధనునికి మాట యిచ్చితి ననెను. మొదటివాడు. శూరుడు. సత్యసంధుడు గాన రా ననెను అని చెప్పెను. ఇది విని ధర్మపుత్రుడు యెన్నడు తెలిసియుండిన యెటులైనను ప్రార్థించియుందునే. ఇటుల చంపితినే యని దుఃఖించెను. తర్పణాది కార్యములు ముగించి ధర్మపుత్రుడు ధృతరాష్ట్రుని పిలుచుకొని గంగలోనుండి గట్టెక్కెను.

స్త్రీపర్వము ముగిసెను.

శాంతి పర్వము.

కర్ణుడు తన యగ్రజుడని తెలిసి ధర్మపుత్రుడు మిగుల దుఃఖించుచు కుంతి నుద్దేశించి అమ్మా! అప్పుడే చెప్పియుండరాదా. స్త్రీలకు రహస్యము దాగరాదని శాప మిచ్చెద ననెను. కాబట్టియే స్త్రీలతో రహస్యము చెప్పరాదు. స్త్రీలయొద్ద అబద్ధము చెప్పిన దోషము లేదని శాస్త్రము. వివాహకాలములోను ప్రాణాపదలోను అబద్ధము చెప్పిన దోషము లేదు. స్త్రీలకు రహస్యమును దాపునట్టి శక్తి యుండిన ప్రపంచము మునుగునని తలచి ధర్మపుత్రుడు శాప మిచ్చెను. భగవద్గీత 1 అధ్యా॥ 33 శ్లోకమటుల యెవరికొరకు రాజ్యము భోగములు సుఖములు కోరదగియున్నవో అట్టి బంధువులందరు పోయి రాజ్యము అరాజక మగుటచేత మేము యేవురమును పరదేశులమై పోవలయునే యని ధర్మరాజు మరల రాజ్యమునకు రా ననగా దుఃఖము పోవుటకై వ్యాసుడును కృష్ణమూర్తియు అనేక విధములుగ సమాధానములు చెప్పిరి.

ధర్మరాజ రాజ్య పట్టాభిషేకము.

ధర్మపుత్రాదులు మనస్సమాధానము నొంది హస్తినాపురము చేరిరి. పదుమూడు సంవత్సరములుగ వారిని వదిలియుంటిమి. భగవదనుగ్రహముచేత వారు వచ్చుచున్నారని హస్తినావతి పట్టణమును జనులు అలంకరించిరి. ఊరిలో తోరణములు కట్టిరి. అవి భగవదనుగ్రహముచేత వీరికి కలిగిన క్షేమసముద్రముయొక్క అలలుగ నుండెను. సూత మాగధ వంది జనులు స్తోత్రములు చేయుచు బిరుదావళులు చెప్పుచు చరిత్రములను పా

టక ముందుగ పోవుచుండగా పాండవులు హస్తినాపురము ప్రవేశించి రి. అనేకలక్షలుగ జనులు వేదవ్యాసుడును స్వామియు పోవుచుండగా ప్రజలు పుష్పవృష్టి చేసిరి. ధర్మపుత్రుడు దానిని చూచి తమ్ములను స్వామిని చూచుచు పట్టణ సమీపమునకు పోయి పట్టణద్వారము ప్రవేశించిరి. ద్వారదేశములో విశేషముగ అలంకరించిరి. అరటిస్తంభాలు ధ్వజములు కట్టి అలంకరించియుండిరి. ధర్మపుత్రుడెపుడు వచ్చునో యని జనులు నిరీక్షించుచుండగా యిష్ట మిత్ర బంధులతోను తమ్ములతోను జయలక్ష్మితోను సంతోషముతోను రాగా యెట్లు లుండును. పట్టణములో రాజమార్గములు చుట్టి వచ్చెను. నాలుగు రాజవీధులు అలంకరించియుండిరి. రాజగృహము విశేషముగ అలంకరింపబడి శోభించుచుండెను. నాలుగు వీధులలో వచ్చునపుడు యుధిష్ఠిరా! భగవదనుగ్రహము. దుర్యోధనుని రాజ్యచక్రములో మీరు మరల వత్తురని తలప లేదు అని ఆనందబాష్పములతో పుష్పములు చల్లి ప్రజలు ఆశీర్వదించి పాండవులను కాపాడిన స్వామిని స్తుతించిరి. కృష్ణా! యిటుల చేయవలయునని మనసున నుండియును, అర్జునుడు నేను గెలుతుమా యని అడిగినపుడు నాకు తెలియ దంటివే. మేమంద రమును దుఃఖించునపుడు దుఃఖించుచు సంతోషించునపుడు సంతోషింపుచు నుంటివి. మేము నీకు సమీపబంధువులము. నీ సంకల్పము మాకు తెలియు ననుకొంటిమి. నీవు ఊరకుండి కార్యములో మాపువాడవు. నీసంకల్పము నీకొడుకు బ్రహ్మకు తెలిసినా అని ధర్మపుత్రుడు మనసునా తలచుచుండెను. అటుల నాలుగు వీధులు చుట్టి రాజగృహమునకు వచ్చి దిగిరి. సుమంగలులు హారతు లెత్తి అక్షతలు వేసిరి. ఆశీర్వదించిరి. ధర్మపుత్రా! భగవదనుగ్రహము. గురుతేమనగా శత్రులను న్యాయముగ బాహుబలముచే జయించి జయలక్ష్మితో వచ్చితివి. పన్నుమూడు సంవత్సరములు యెటులనో గడిపితివి. నీ ప్రజలను కాపాడవలయును. స్వర్గములో యింద్రునివలె నీవు రాజ్య మేలుచు మమ్ము కాపాడవలయును అని ఆశీర్వదించిరి. అనేకులు బ్రాహ్మణులు వేదమంత్రములు చెప్పి దీవించిరి. ధర్మరాజు ధార్మికుడు గాన బ్రాహ్మణులను చూడగనే నిలిచి అనుగ్రహము చేయుడు. భగవదనుగ్రహము యికనైనను ఉండునటుల అనుగ్రహింపుడని ఒక్కొకరికిని నమస్కరించి రాజగృహములో ప్రవేశించి ఒకచోట కూర్చుండిరి. వేదవ్యాసుడును అచట ఉండెను. ధర్మపుత్రునికి దుఃఖము వచ్చిన ఆయన సమాధానము చేయును. స్వామి చతురోపాయములచేత సమాధానము చెప్పుచుండును. మీరు దీర్ఘాయుష్మంతులై అప్రతిహతరాజ్యలక్ష్మితో నుండుడని వేదవ్యాసు డనెను. ధర్మపుత్రుడు కూర్చుండెను. స్వామి నమ్రతతో నోరు మూసికొని బావా బావా! అనుచుండెను. ఒకరొకరు చూచుకొనుచు నవ్వుచుండు సమయము

ఆ సభలో నొకసన్యాసి యుండెను. యుద్ధము జరుగుటకుముందు నేను సన్యాసి నయ్యెదనని అర్జును డనెను. భగవద్గీత 3 అధ్యా॥ 4 శ్లో. అటుల చేసిన ఉభయత్ర

మూఢ వగుదువు. కేవల సన్యాసము మోక్ష మిచ్చునటు లుండిన అంగడులు మోక్షము నకు పోదురు. వారివారి మనసు కాపాడవలయును. కాషాయము ధరించగనే సరియా? 6 శ్లో॥ మాటలాడక సన్యాసి యని యుండి కన్నులు మూసికొని యొకరికొంప తీయుదమా యని యుండిన సన్యాసి కానేరడు. 7 శ్లో॥ మనసును యింద్రియములను నిగ్రహించి ధ్యానము చేసినయెడల సన్యాసి యని స్వామి చెప్పెను. అటుల నిజమైన సన్యాసి గాక దొంగసన్యాసి యొకడు ఆ సభలో నుండెను వీడు చార్వాకు డను రాక్షసుడు. దుర్యోధనసఖుడు. వాడు లేచి ధర్మపుత్రా! ఇందరు నిన్ను స్తోత్రము చేయుచున్నారే. దక్షిణకై ఊరక అటు లనుచున్నారు. వీరిమనసులో వేరు అభిప్రాయ మున్నది. నీవు మహాపాపివి. జ్ఞాతిఘాతివి. నీవు అటులే నశించిపోవలయునని వారికి అభిప్రాయ మున్నది. నీవు అయోగ్యుడవు. బంధువులని చూడక సొమ్ముకై యిందరిని చంపితివి అని యిందరును నాముఖముగ చెప్పుచున్నారు. ఎందరిని చంపితివిరా. కొంచెమైనను లోచలేదా. ఇందరిని చంపి ఘాతుకుడని పేరు పొంది వచ్చితివే. నీవు వచ్చిన మేలేను. నీతమ్ముడు అర్జునునికి ఉండిన బుద్ధి నీకు లేదురా. కథం భీష్మమహం సంఖ్యే అని భీష్మద్రోణాదుల నెటుల చంపుదు ననెను. స్వామి చంపవచ్చు ననగా అంతకంటె బిచ్చమెత్తి బ్రతుకవచ్చు ననెను. నీకు అంతబుద్ధి లేకపోయెనే. ఇపుడు పట్టాభిషేకము చేసికొనెదవా అనెను. ధర్మపుత్రుడు కన్నులలో ధారధారగా నీరు విడిచి నిజమే కదా. నేను ఘాతుకుడనే కదా. ఇందరికి యిటుల తోచెనే యని యేడ్చెను. వేదవ్యాసుడు బ్రాహ్మణులను చూడగా అందరును లేచి, ధర్మపుత్రా! మాయభిప్రాయమే యిటుల వచ్చితిరని యుండ యీ దుష్టుడు యిటుల అనుచున్నాడే. ఇది మాయభిప్రాయము కాదు. కాదు. కాదు. వీడు చార్వాకుడు. బ్రహ్మరాక్షసుడు. నీకు పట్టాభిషేకము జరుగునపుడు యిటుల చేయునటుల చెప్పి వచ్చెను అనిరి. స్వామి సంకేతము చేయగా బ్రాహ్మణులకు కోపము వచ్చి మాతలమీద యిట్టి నింద వేసెదవా. ఏమిరా? మేము యిటుల అంటిమా? అని హుం అనగా బ్రాహ్మణుల ఆ హుంకారము చేత వాడు భస్మమై క్రింద పడెను. పెద్దవృక్షము పిడుగు పడి కాలిపోయిన టుల పోయెను. కృష్ణా! వీ డెవడని ధర్మపుత్రు డడుగగా బావా! వీడు చార్వాకుడు. రాక్షసుడు. బ్రహ్మనుగూర్చి తప మాచరించెను. బ్రహ్మ వర మిచ్చెను. నాకు దేని చేతను చావు కూడదని వా డనగా దేనిచేతనైనను చావును జాగ్రత్తగా బ్రహ్మ అనెను. వీడు బ్రాహ్మణులను లక్ష్యము చేయలేదు. వారిచే చెయిచేసుకొనిన వీడు చావు కూడ దనెను. దుర్యోధనునికి సంతోషము కలుగుటకై వచ్చెను. బావా! బ్రాహ్మణుల కోపాగ్ని చేత భస్మ మాయెను. ఇదే పెద్ద సుశకునము. దుష్టసంహార మాయెను అని స్వామి చెప్పెను. కృష్ణా! ఈ జన్మ మేల యని నాకు మిగుల దుఃఖ మాయెను. నీవు చెప్పగా సంతోష మాయెను అని ధర్మపుత్రు డనెను. శత్రులను జయించుట. ప్రజ

లను రక్షింపుము. ఈ రాక్షసుని జంపుటకు నావలనను నాతాతవలనను కానేరదు. ఈ బ్రాహ్మణుల ఆశీర్వాదముచేత అయెనని కృష్ణు డనెను.

అందరును కూర్చుండిరి. పట్టము గట్టుటకై ధౌమ్యాచార్యులు నవరత్నఖచిత స్వర్ణ సింహాసనము తెచ్చి ధర్మపుత్రుని తూర్పు ముఖముగ దానిపై కూర్చుండబెట్టెను. తమ పెద్దలు లేరే యని ధర్మపుత్రుడు వ్యసనపడగా బావా! యిపుడు శుభసమయము. శుభముహూర్తము. ఇంద రున్నారు. వీరిముందు భగవంతుని ధ్యానించుచు భగవదను గ్రహ మని యుండుము. ఇపుడు కంట తడి పెట్టకుము. వెర్రివా డందురు. వాడు దుఃఖించుచున్నాడని మరియొకని కూర్చుండు మందురు. ఉత్సాహముతో కూర్చుండు ము అని కృష్ణు డనెను. భగవంతు డిటుల చెప్పి ఉత్సాహపరచగా ధర్మరాజు చక్కగ గూర్చుండెను. మరియొక ఆసనము వేసిరి. కృష్ణా! ద్రౌపది రావలయునే అనిరి. ద్రౌపది సకలాభరణభూషిత యై వచ్చెను. కూర్చుండుమనిరి. ఆమె సంకోచపడగా మిగుల మంచి మాటలు చెప్పి యోచింపవలదు. దంపతులు కూర్చుండవలయును అనిరి. ద్రౌపదిని కూర్చుండబెట్టి ఆ దంపతులముందు అగ్నిని వేల్చి మంత్రములు చెప్పి ధౌమ్యాచార్యులు ఆ తీర్థమును నవరత్న దివ్యశంఖములో నుంచి కృష్ణా! నాకు గౌరవము దేని చేత? తపసుచేత కదా. తపస్సు అన నేమి. నీ పాదధ్యానమే కదా. కావున నేను అభిషేకము చేయదగను. నేను వేదమంత్రములు చెప్పి అభిమంత్రించి యున్నాను. నీ హస్తముతో అభిషేకము చేయు మనెను. స్వామి సంతోషముతో లేచి వీరికి అన్నివిధముల బంధువై కాపాడినది నేడు సఫల మాయెనని శంఖము నెత్తి సుమంగలులు పాడుచుండగా, ఆకాశములో దేవతలు పుష్పవృష్టి గురిపించుచుండగా, హాహా హూహూ గంధర్వులు పాడుచుండగా, అప్సరలు ఆడుచుండగా, ఇచట వాద్యములు ఘోషింపుచుండగా, భూసురులు ఆశీర్వదింపుచుండగా, బావా! ఇక సుఖముగ రాజ్యమేలుమని ఆశీర్వదించి ఆ తీర్థమును అభిషేకము చేసి స్వామి పట్టాభిషేకము చేసెను. అపుడు కుంతిని తలచి స్త్రీలు ఒకని కని సుఖపడుదురు. కుంతియేవురిని కనియు కష్టపడెనే. ఇక మీదు సుఖపడని మ్మనిరి. ధృతరాష్ట్రుడు దుఃఖించుచనని శంఖములో జలము నుంచి ఆయనచేత నిచ్చి అభిషేకము చేయు మనిరి. ఎవ రుండురో మహాశయులని అందరిని అభిషేకము చేయు డనిరి. భగవానుడు తల తుడిచి వేరు వస్త్రము కట్టబెట్టెను. స్వామి యీ కార్యములు చేయవచ్చునా యని ధర్మపుత్రుడు అభిప్రాయపడగా బావా! నేను మీ యింటి కేమి చేయను? ఎంగిలి ఆకులు యెత్తలేదా. సారథిగ నుండలేదా. మీయింటి పనులు అటుల చేయుదునని స్వామి అనెను. ధర్మపుత్రుడు యింతవరకు చూడగా పరదేశిగ నుండెను. భగవానుడు అభిషేకించి తల తుడువగా రాజ్యలక్ష్మి ముఖములో ప్రకాశించెను. స్వామి చేయి పట్టుకొని పాంచాలీ! చీర కట్టుకొని రమ్మ అని, అందరు చూచుచుండగా కులపరంపరగ వచ్చిన నవరత్నఖచిత కిరీటమును ధర్మపుత్రుని శిరమున

నుంచి అదిమెను. శుద్ధి జలములో నుండును కదా. ధర్మపుత్రుని శిరమున నుండిన సుడి అందరు పోసిన నీరుచే అటు లాయెనా యని తోచెను. భగవానుడు నిలిచి పట్టాభిషేకము చేయుగా దేవతలు పుష్పవృష్టి గురిపించిరి. ఇటుల పట్టాభిషేకము కిరీటధారణము అయెను. అతని సింహాసనములో గూర్చుండబెట్టిరి.

స్వామి దగ్గరగ వచ్చి కిరీటమును అదిమి, 'బావా! నాచేత అభిషేకము చేయబడెను. సింహాసనములో గూర్చుండబెట్టి కిరీటము నుంచి అదిమితిని. 'యోగక్షేమం వహామ్యహమ్' అనినవాడను కదా. ఇదివరలో లేని కిరీటము నుంచి రాజ్యము కట్టితిని. అది యోగము. ఆరాజ్యమును అటులే పరిపాలనము చేయుట క్షేమము. అందుకై కిరీటమును అదిమితిని. 'బావా' కిరీటమును ధరించితివా. మరికొన్నిటి నిచ్చెదను. ఎప్పుడెచట నుంచుకొనవలయునో అచ్చటచట వాని నుంచుకొనుము అనెను. స్వామి వచ్చిన రాజులను పిలిచి ధర్మపుత్రునిపాదములలో పడుడని 'బావా' వారిశిరస్సులను పాదములో నుంచుకొను మనెను. చేతిని తెమ్మని తట్టి నేను లక్ష్మీపతిని. లక్ష్మిని నిచ్చితిని. దానము చేయు మనెను. ధర్మములను బుద్ధిలో నుంచుకొనుము. కృపను మనసులో నుంచుకొనుము. అందరిని బిడ్డలనువలె నెంచుకొనుము. నాలుకలో సత్యమును నుంచుకొనుము. భుజములలో అఖండభూమండలము నుంచుకొనుము అనెను. కిరీటమును మరియొకసారి అదిమి వీటి నన్నిటిని సూర్యచంద్రు లుండువరకు ఉంచుకొని రాజ్యము నేలు మనెను. ఒక్కొకరును ప్రత్యేకప్రత్యేకముగ వచ్చి అక్షతలు వేసి వారి వారి యోగ్యతకు తగినటుల ఆశీర్వదించిరి. వేదవ్యాసానుగ్రహముచేత స్వామి యిచ్చిన సామ్రాజ్యమును నుంచుకొని ధర్మరాజు ధర్మమార్గములో నుండి రాజ్యపరిపాలనము చేయుచుండెను.

ఫలశ్రుతి.

ఉ. భ్రాజితవృత్తిమైఁ బరఁగు • భారతసంహిత సంయమీంద్రులా
రా జయనామకంబునను • రాజితభంగి జగత్త్రయంబునం
బూజితకీర్తిమై నెగడు • భూరిజయోన్నతిఁ గంద్రు దీనిచే
రాజు లిలాసురు ల్మతియు • రాతుల గెల్తురు విన్నయంతటన్.

ఉ. భారత మర్థితో వినిన • భక్తిఁ బఠించిన శ్రీయు నాయువున్
భూరియశంబునుం బ్రమద • ముక్తి దృఢవిద్యయుఁ గల్గు వారి కే
కోరిక లైన వేగ మొనఁ • గూడు సుపుత్రుని గాంచు సద్వరున్
గారవ మొప్పఁగాఁ బడయుఁ • గర్భిణియున్ స్వరసం గుమారియున్.

ఉ. శిక్షితచిత్తులార శుభ • సిద్ధులు పొందుడు నేకజన్మతా
పత్తుపథంబున న్వెలుఁగు • భారతసంహిత కెల్లఁ బుండరీ
కాక్షుని వాసుదేవుఁ బ్రక • టార్థముగాఁ గని విన్న మానవుం
డక్షయపుణ్యలోకముల • నందు రమించు నిరామయస్థితిన్.

ఓం తత్ సత్.

శ్రీ కృష్ణార్పణ మస్తు.

బృహజ్జాతకము.

వరాహమిహిరాచార్యకృతము. అయ్యలరాజు వేంకటకృష్ణయ్యగారి విపులమగు ఆంధ్రటీకాతాత్పర్యములు 410 పేజీలు. 2-0-0 . డిటో గ్లేజు. 3-0-0

కాలచక్రము:— శ్రీమాన్ తిరుమల సముద్రాల వేంకటరాఘవాచార్యుల తాత్పర్యసహితము. చక్కనిముద్రణము 1-0-0 డిటో గ్లేజు 1-8-0

ఉడుదశాప్రదీపిక:— తెనుగు తాత్పర్యసహితము. శ్రీమాన్, తిరుమల సముద్రాల వేంకటరాఘవాచార్యవిరచితము.. చక్కనిముద్రణము 0-6-0

కేరళ పంచపక్షీ ప్రశ్నశాస్త్రము:—ఇందు పంచపక్షీ శాపవిమోచన మంత్రములుకూడగలవు. ఓ. వై. శ్రీ దొరసామయ్యవిరచితము. చక్కనికూర్పు 0-8-0

తిలకఫలవిజ్ఞానము అను పుట్టుమచ్చలఫలము:— మావిడివజ్ఝల వేంకటకృష్ణశర్మగారి చక్కనిపద్యతాత్పర్యముగలది. యింపైనముద్రణము 0-3-0

జ్ఞానప్రదీపిక అను మలయాళప్రశ్నలు: .శ్రీమాన్ తిరుమల సముద్రాల వేంకటరాఘవాచార్యుల తాత్పర్య ఉదాహరణచక్రములు సహితము.(అచ్చగుచున్నది.)

రసయోగరత్నాకరము.

సంపాదకులు: బ్రహ్మశ్రీ నందిభట్ల రామశేషయ్యగారు. గ్లేజు 2-0-0

☞ ఈ గ్రంథము అనేకులు రచించియున్నారు గ్రంథకర్త పేరుచూచి తీయుడు.

వైద్యవిధానము:—ఓ. వై. శ్రీ దొరసామయ్యగారి విరచితము. 0-8-0

శతశ్లోకి:—రాజవైద్య వేంకటసుబ్బరాయశర్మగ్రంధిగారి ఆంధ్రతాత్పర్యసహితము. ప్రతివైద్యుడు పఠింపవలసిన చక్కనికూర్పు 0-4-0

పర్బత్ పాశరత్నావళి:—ఓ. వై. శ్రీ దొరస్వామయ్యగారి విరచితము 96 విధములగు పర్బతులు నిషిస్త్రాద్రావకములు చేయుపద్ధతులుగలవు. 0-6-0

సర్పశాస్త్రము:—కొచ్చర్లకోట కామేశ్వరరావు, జొన్నలగడ్డ వేంకటరాధాకృష్ణయ్యగార్ల విరచితము ఇందు అనేక మంత్రములుగలవు. 0-8-0

నాడీనిదానము:— మావిడివజ్ఝల వేంకటకృష్ణశర్మగారి సులభమగు తాత్పర్యముగలది. ప్రతివైద్యునికి ముఖ్యావశ్యము చక్కనికూర్పు 0-4-0

సహదేవపశుచికిత్స:—మావిడివజ్ఝల వేంకటకృష్ణశర్మగారి తాత్పర్యముగలది. పశుసంతతి గలవారందరకు చాలాముఖ్యము 0-4-0 గ్లేజు 0-6-0

అనుపానమంజరి: తాత్పర్యము 0-8-0 నాడీజ్ఞానము: తాత్పర్యము 0-4-0

సుశ్రుతశారీరస్థానము.

తాత్పర్యము, అనేకపటములసహితము క్రౌనుసైజున చక్కనిముద్రణము 2-8-0

ఆంగ్లేయ ఔషధయోగములు:—ఇందు 200 సుప్రసిద్ధయోగములు గలవు. చక్కని గ్లేజుకాగితముల ముద్రణము 1-0-0

సకలమంత్రోపాసనాక్రమ పురశ్చరణదీపికా:—

చక్కని పాకెట్టుసైజున ముద్రితము 0-4-0 డిటో గ్లేజు 0-6-0

ఆబ్దిక మంత్రములు.

కనుపర్తి మార్కండేయశర్మగారి సస్వరాంధ్ర టీకాతాత్పర్యములుగలది.. 1-4-0

రంగదాసు భజన కీర్తనలు.

గ్రంధి రంగదాసు గుప్తగారి 108 భక్తిమార్గముగు కీర్తనలుగలవు 0-4-0

కల్కిపురాణము:— (తెనుగువచనము) 0-12-0 డిటో గ్లేజు 1-4-0

ముప్పదియిద్దఱు మంత్రులచరిత్రము:—కనుపర్తి మార్కండేయశర్మ 0-12-0

తెనాలిరామలింగని వినోద కథలు:—ఇందు కడుపుబ్బనవ్వించు హాస్యరసముగు 43 కథలుగలది. మానవిల్లి వజ్ఝల వేంకటకృష్ణశర్మగారి విరచితము. 0-4-0

మరకతవల్లి:—మ. మంగయ్యగారిచే ఆంధ్రీకృతము. స్త్రీలకు నీతి బోధకముగు నవల ప్రతివారును తప్పక చదువవలసినది చక్కని గ్లేజుకాగితములు 0-10-0

సుశీలమైనావతి:— (పతివ్రతాశిరోమణియొక్క కథ) ఒద్దిరాజు రాఘవరంగారావు విరచితము. ఇందు పాతివ్రత్యము, సత్యము, శౌచము మొదలగు ఎన్నో విషయములుగలవి. 0-8-0

అనురాగ విపాకము:—చట్రాతి లక్ష్మీనరసమాంబ విరచితము 1-10-0

శమంతసేన 0-4-0 రుద్రమదేవి 1-0-0

వలపులమడుగు:—యస్. జి. ఆచారిగారి విరచితము. 0-4-0

విషాదవాసంతిక:— ,, 0-8-0

"దొరికితివిరా! దొంగ":— ,, 0-8-0

నేనేదొంగను:—జొన్నలగడ్డ వేంకటరాధాకృష్ణయ్య విరచితము 0-8-0

అన్నకు పెండ్లాము 0-1-0 కవిచౌడప్పశతకము 0-2-0

నిజమైన కాశీరామేశ్వర మజిలీకథలు:—మానవిల్లి వజ్ఝల వేంకటకృష్ణశర్మగారివిరచితము ఇందు 27 మజిలీల చక్కని కథలు 1-8-0 గ్లేజు 2-0-0

కోడండ్రకుతూహలం, అత్తలఅంగలార్పు:—జె. స్వామినాథయ్య 0-4-0

మంత్ర తంత్రములు:— మంత్రి రత్నాకరములు, మళయాళ మంత్రములు, సమ్మోహన శాస్త్రము, సకలమంత్రోపాసనక్రమము వగైరా.

వేదాంతములు:— సీతారామాంజనేయ సంవాదము, శుష్క వేదాంత తమోభాస్కరము, బ్రహ్మవిద్య, కైవల్యనవనీతము, భగవద్గీత, ముముక్షుజనకల్పము, భంహాసేన్ దాసు తత్వములు, వేమనపద్యములు, శివగీత, సుజ్ఞానరత్నావళి వగైరా.

ఉపనిషత్తులు:— కొలది రకములు.

సంస్కృతకావ్యములు, నాటకములు:— నీతిశాస్త్రములు, భర్తృహరి సుభాషితము, రఘువంశము ఇంకా ఇతరములు.

వ్యాకరణము, అలంకారము:— శబ్దమంజరి వగైరా.

నిఘంటువులు, అమరము:- ఆంధ్రనామ సంగ్రహము, ఆంధ్రపదపారిజాతము, గురుబాలప్రభోధిక వగైరా.

ఆంధ్రగ్రంధములు:— అపూర్వ సంఘసంస్కరణము, భారతము, భాగవతము, రామాయణము, గుప్తభావప్రదీపిక, చాటుపద్య మణిమంజరి, శృంగారశంతాబరణము, శృంగార రసాలవాలము, శృంగార సావిత్రి వ॥.

శతకములు:— కవిచౌడప్ప శతకము, కన్యకాంబతారావళి, కాళగుణాదర్శనము అను శ్రీ తిరుపతి వెంకటేశ్వర శతకము, పెద్దచ్చు శతకములు, టీకా తాత్పర్య శతకములు వగైరా.

కథలు, వచనములు:— నిజమైన కాశీమజలీ కథలు, కాశీ రామేశ్వర యాత్రాదర్పణము, తెనాలిరామలింగని వింత కథలు, నలుగురు పకీర్ల కథలు, మదనకామరాజు కథలు మొదలగు చాలారకములు గలవు.

నవలలు:— అనురాగవిపాకము, సుశీలామైనావతి, రాజమండ్రి, బెజవాడ, చెన్నపట్నము వగైరాలు ఎన్నోవందల నవలలు గలవు.

జీవిత చరిత్రములు: — ఆసియాఖండ విజ్ఞాన రహస్యములు, దేశనాయకుల చరిత్రలు వగైరా.

ఆనందమయములు:— పడకటింటి రహస్యాలు, సతీపతి కుతూహల రహస్యములు వగైరా.

చిరునామా:— ఉప్పల లక్ష్మీకాంతమ్మ, బుక్ సెల్లర్ అండు పబ్లిషర్.
జయశంకర్ అండు కంపెని; 13/79, బొడ్డు రామయ్యగారి సందు;
బుర్జుపేట, విశాఖపట్నము.

డ్రామాలు:- బలిజేపల్లి, పానుగంటి, రామనారాయణ, చక్రపథానులు, కోలాచల, చిలకమర్తి, ద్రోణంరాజు, చెన్నపట్నం, కాకినాడ, బెజవాడ, రాజమండ్రి వగైరా ప్రాంతముల ఎన్నోవందల డ్రామాలుకలవు.

కీర్తనలు:- అద్యాత్మరామాయణము, కబీరుదాసు, భగవన్నామ, రామదాసు, హరిభజన, హరినామ వగైరా కీర్తనలు.

హరికథలు:- అనసూయ, చంద్రహాస, సావిత్రి, పెద్దదాసు, రుక్మాంగద వగైరాలు.

నాటకములు:- ధర్మాంగద, మైరావణ, సంతవేలూరు, ప్రహ్లాదలు, వీరభద్ర. రామ నాటకములు వగైరాలు.

పదములు:- కుశలాయకం, గంగావివాహము, వైకుంఠమహాత్మ్యం, శారదరామాయణము మొదలగునవి.

జంగంకథలు:- కాంభోజ, కామమ్మ, బొబ్బిలి, బాలనాగమ్మ, కుమ్మరి గుండయ్య వగైరా.

యక్షగానములు:- కపటవేశ్యా నాటకము, రుక్మాంగధ, గరుడాచలము వగైరా.

పాటలు:- ఊర్మిళాదేవి. తులసిగోవిందము. పడవపాట, మేలుకొలుపులు. విచిత్ర విడికథ సవాలు. లడ్డూ. పకోడి సంవాదం చెన్నపట్నం. బెజవాడ, రాజమండ్రి. మొదలగునవి.

ద్విపదలు:- బాలభాగవతము. నలచరిత్ర. వగైరాలు.

సంగీతములు:- గాయనగాయనీయ పారిజాతము. సంగీతసర్వార్ధ సారసంగ్రహము. గానవిధ్యావినోదిని. గట్టుపల్లివారివి మొదలగునవి.

వైద్య గ్రంథములు:- బాహటము. చింతామణి. ప్రసిద్ధఆంగ్లేయఔషధయోగములు. వైద్యనిఘంటువులు. శుశ్రుతశారీరస్తానం చెన్నపట్నం, రాజమండ్రి, బెజవాడ తదితర ప్రాంతముల వైద్య గ్రంధములు చాలకలవు.

జోశ్యతీష గ్రంథములు:- కాలచక్రం. బృహజ్జాతకం. చెన్నపట్నం. బెజవాడ. రాజమండ్రి. కాకినాడ తదితర ప్రాంతముల వగైరా ఎన్నోకలవు.

అట్టలు, పాకశాస్త్రములు, ఫారుసులు. వర్తక మర్మములు మొదలగునవి.

చిరునామా:— ఉప్పల లక్ష్మీకాంతమ్మ. బుక్ సెల్లర్ అండు పబ్లిషర్.
జయశంకర్ అండు కంపెని; 13/79. బొడ్డురామయ్యగారి సందు;
బుర్జుపేట. విశాఖపట్నము.

బృహజ్జాతకము 2-0-0 గ్లేజు 3-0-0
కాలచక్రము 1-0-0 గ్లేజు 1-8-0
జ్ఞానప్రదీపిక అను మళయాళ ప్రశ్నలు వెల 5-0-0
తిలకఫల విజ్ఞానమును పుట్టుమచ్చల ఫలము 0-3-0
కేరళపంచపక్షిప్రశ్న శాస్త్రము 0-8-0
రసయోగ రత్నాకరము 2-0-0
సుశ్రుత శారీరస్థానము 2-8-0
సర్పశాస్త్రము 0-8-0
షర్బత్ పాక రత్నావళి 0-6-0
సహదేవ పశుచికిత్స 0-6-0
వైద్య శతశ్లోకి 0-4-0, 0-6-0
అనుపాన మంజరి 0-8-0
నాడీనిదానము తాత్పర్యం 0-4-0
నాడీజ్ఞానము 0-4-0
బ్రహ్మవిద్య 0-2-0
శుష్క వేదాంత తమోభాస్కరము 3-0-0
సీతారామాంజనేయ సంవాదము
సంగ శేషాచలశాస్త్రిగారి ఆంధ్రటీకా తాత్పర్య విశేషార్థ సమన్వితము వెల 3-8-0 గ్లేజు 6-0-0
కైవల్యనవనీతము 5-8-0
ధ్యానామృతం 0-6-0
సమ్మోహనశాస్త్రము అందు అదృష్ట తాజము 1-8-0
అభ్యాసన చక్రము 0-4-0

వేదాంత భక్తికీర్తనలు 0-1-0
యాజుషప్రయోగ చింతామణి 2-0-
ప్రేతచూడామణి 2-0-
సకల మంత్రోపాసనక్రమము 0-6-
దేవీస్తోత్రకదంబము 0-8-
శివస్తోత్రామృతం 0-4-
కవిచౌడప్ప శతకం 0-2-
కల్కిపురాణము 0-12-0, 1-4-
తెనాలిరామలింగని కథలు 0-4-
రంగదాసు భజన కీర్తనలు 0-4-
సుశీల మైనావతి 0-8-
మరకతవల్లి 0-10-
శమంతసేన 0-4-
దొరికితివిరా దొంగ 0-6
నేనే దొంగను 0-8
విషాద వాసంతిక 0-6
వలపుల మడుగు 0-4
శకుంతల జనన నాటకం 0-8
వైకుంఠ మహాత్మ్యం 0-8-
ఉషాకళ్యాణం బాణాసురయుద్ధం 0-12-
కపటవేశ్యా నాటకం 0-10-
మైరావణ నాటకం 0-8-
ధర్మాంగద నాటకం (పాలుట్ల) 0-6-
ఉషా నాటకం (తిరునగరు) 0-4-
వీరభద్ర నాటకం త్వరకవి 0-10-
పడకటింటి రహస్యాలు 1-0-

ఇంకా అనేక రకములు గలవు.

కాలమానపరిస్థితుల ననుసరించి ధరలు మారుచుండును.

చిరునామా:— ఉప్పల లక్ష్మీకాంతమ్మ, బుక్ సెల్లర్ అండు పబ్లిషర్.
జయశంకర్ అండు కంపెని; 13/79, బొడ్డు రామయ్యగారి సందు;
బుర్జుపేట, విశాఖపట్నము.